శృంగారకావ్యగ్రంథమండలి ప్రబంధపరంపర — ౨.

సత్యభామా సాంత్వనము.

లింగనమఖి శ్రీకామేశ్వర కవికృతము.

PUBLISHED BY
K. G. MURTHY.
FOR SRUNGARA KAVYA GRANDHA MANDALI.
1000 COPIES.

సర్వస్వామ్యములును
మచిలీపట్టణము,
శృంగారకావ్యగ్రంథమండలివారివి.

మెంబరులకుమాత్రము రు. 0—12—0.

ఇతరు లెంతవెల యిచ్చినను విక్రయింపము.

తొలికూర్పు ౧౯౩౮.

ముద్రితము

రామా ఆర్టు ప్రెస్,

మచిలీపట్టణము.

*

తంజావూరు వీర రాఘూతుల పాలనలో, ఆంధ్రవాణి ఏలా వింత విలాసములతో చవులూరించి, కావ్య రసికులకు హాయి నలవరచిందో - రాధికాసాంత్వనముతో - విశదమై ఉంటుంది.

సత్యభామాసాంత్వనము, మధురనాయకుల కీర్తిని చిరస్థాయిగా నిలిపే సప్తసంతానములలోనిది. కృతిపతి, తిరుమలనాయకుని మనుమడు అళఘురి, తిరుమలేంద్రుడు, క్షేత్రయ్యను సముఖానికి రప్పించుకొని బహు కాలము నిలుపుకొన్న సరసనాయకుడు. (కృతిపతిని మెప్పించడానికీ, క్షేత్రయమీది ఆదరణచేతా, శ్రీ కామేశ్వరకవి, పదభావములను అక్కడక్కడ సంతరించి వినియోగించుకున్నాడు) తాతను బోలిన మనుమడే అళఘురికూడాను, అన్నివిధములచేతా అని, శ్రీ కామేశ్వర కవి స్పష్టంగా చెపుతున్నాడుకదా, గ్రంథారంభంలో. అళఘురి అన్న చొక్కనాథుడు కూడా శృంగార అనుభవాల విషయంలో ఏరెవరికీ తీసిపోని వాడు అనిపించుకున్నాడు రాజ్యానికి వచ్చిన తరువాత. ఈతని మీద, పోకైన చాటువులు శరభోజీ భాండారంలో ఉన్నవి.

శ్రీ కామేశ్వర కవిది విశేషించి ప్రౌఢమైన కవిత్వం. దానికి వన్నెగా, అచ్చతెలుగులూ, దేశ్యాలూ, సంస్కృతానికి తూకం తరిగి పోకుండా ఉండేటట్టు తలమున్కలుగా గ్రంథమంతటా విరజల్లేశాడు. అందుచేత వ్రాతప్రతులనిండా, విలేఖరుల దోషాన స్ఖాలిత్యాలు అనేకం పాదుకు పోయినవి.

ముద్రణమునకు సాధుప్రతిని సిద్ధముచేయడానికి, పరిశోధనావసరాల్లో విశేషంగా శ్రమపడవలసి వచ్చినది. తెలుగునాటను లభ్యమౌతూన్నవానిలో, ఏప్రతినీ చూడకుండా విడువలేదు. శ్రీ కామేశ్వర కవి ఉత్తమరచనను, సహృదయులకు, అందించ గలిగినందున, మాకృషి ఫలించినది.

వ్యవస్థాపకుడు.

భూమిక.

దక్షిణాంధ్రవాఙ్మయమున నెన్నికఁ గన్న రసవత్ప్రబంధములలో సత్యభామాసాంత్వన మొకటి. ఈ కృతి మధురాపురరాజ్యమున వెలసిన వానిలోఁ బ్రాచీనము- ప్రశస్తము. విజయనగరసామ్రాజ్యవిచ్ఛిన్నానంతరము తంజావూరు, మధుర, పుదుకోట, సేలము, కార్వేటినగరము మున్నగు రాజ్యములాంధ్రసాహిత్యసంపద కాస్పదము లైనవి. అందు మధురను క్రీ. శ. 1670 ప్రాంతములఁ బరిపాలన మొనర్చిన ముద్దళఘురి కంకితముగా నీ కృతిని రచియించినకవి.

—: లింగనమఖి శ్రీకామేశ్వరకవి :—

ఈతనిపేరు శ్రీకామేశ్వరకవి యని తెలియు చున్నను నీ వఱకు ముద్రించినవా రెల్ల రీతనిపేరు కామేశ్వరకవి యని ముద్రించినారు. కీర్తిశేషులు వీరేశలింగముపంతులవారి కవులచరిత్రము నం దేమి, ప్రాచ్యలిఖిత పుస్తకాగారవివరణము లం దేమి, శృంగారగ్రంథమాలాముద్రణము నం దేమి గ్రంథకర్త కామేశ్వరకవి యనియే యున్నది. ఈతఁడు తన గద్యమున 'శ్రీకరకవితాకరసుజనవిధేయ శ్రీకామేశ్వరనామధేయప్రణీతం బైన' అనియే వ్రాసికొని యున్నాడు. నేను బరిశోధించి చూచిన తాళపత్రగ్రంథముల నిట్లే యున్నది. ఇంతియకాక శ్రీకామేశ్వరకవి తన్నుఁ గూర్చి చెప్పుకొనుసందర్భమున,

"కం. కాకులవలె నిం టింటను
కాకవు లున్నారు హంసకై వడి భువిలో
శ్రీకామ! నీకె తగురా
యేకడ నుడి పాలు నీరు నేర్పఱుపంగన్."

"కం. ఏభాష నైనఁ గృతిపతి
శోభనములఁ జెందు నీదు సూక్తులవలనన్
నీభాగ్య మసదృశము గా
రీభవకరుణానివేశ! శ్రీకామేశా!"

ఇందుఁ దొలిపద్యమునఁ బ్రాసముకొఱకును రెండవపద్యమున యతికొఱకును 'శ్రీ' చేర్చినాఁ డనియందు రేని యీ క్రింది పద్యమును దిలకింపుఁడు.

"చ. అనుపుగ రుక్మిణీపరిణయంబును మున్ హావణించి యా మర్త్య లె
ననఁ దనియించినావు మము నప్రతిమంబుగ నస్య శా వ్యమిం
పున రచియించుమీ యిఁకను ఏఁడిమి మీరఁగ సత్యభామనా
త్వన మనఁ గప్పురంపుచలువన్ గెలువన్ దిరుకామ సామీ!"

ఇచట శ్రీకామేశ శబ్దమునకు తిరుకామ యని వాడినాఁడు. శ్రీ శబ్దమునకు ద్రావిడమున 'తిరు' అనునది వచ్చును. తిరుమల, తిరువేంగడ, తిరుమంజన, తిర్వళిక మొదలగు పదములు లిట్టివే. శ్రీవైష్ణవ సంప్రదాయమున 'తిరు' శబ్ద మారి యాగమ శబ్దములతో నెక్కుడుగా నుపయోగింపఁబడుచుండును. ఇంతియేగాక శ్రీకామేశ్వరకవి కృతమగు సత్యభామాసాంత్వన మను వచనకావ్యము తంజావూరు పుస్తకశాలలోఁ గలదు. అందిట్లున్నది.

"చ. వివిధకలాకలాపఖని వెంగళలింగమహీంద్రమానిత స
త్కవి తిరుకామ శేఖరున కిమ్ము..."

అని స్పష్టముగాఁ జెప్పికొని యున్నాఁడు. కావున సీతని పేరు శ్రీకామేశ్వరకవి యగుట నిశ్చయము.

శ్రీకామేశ్వరకవి తొలుత శ్రీకాళహస్తిని నివసించి యుండి వెనుక మధురాపురమున రాజసన్మానములఁ గాంచియున్నట్లు కానవచ్చెడు వాఁడు. గద్య యందలి 'శ్రీకాళహస్తీశ్వర చరణారవిందమకరందాస్వాదమానాంతరంగ, జ్ఞానప్రసూనాంబికాకృపావలంబవిజృంభమాణ సారస్వత సుధాతరంగ' అనువాక్యమును 'దక్షిణసింహాసనాధ్యక్ష తిరుమలనాయు

కాంతకరుణాకటాక్షలక్షితస్వచ్ఛముక్తాగుళుచ్ఛసితచ్ఛత్రచామరకళాచికాకస కాంచనపీఠికాదిరాజోపచార' అను వాక్యము నీ విషయము విశదము సేయుచున్నది. కామాక్షమ్మ, నాగన యీతని తలిదండ్రులు. ఈతనివంశమున బహుయజ్ఞముల నాచరించిన లింగనమఖి ప్రసిద్ధుఁ డగుటచే నీతని యింటి పేరు లింగనమఖివారైనది. ఈతఁడు సంస్కృతాంధ్రములందు సమాన పండితుఁడై, సరసకవితాసంపన్నుఁ డగుటయే గాక సంగీతమునఁ బ్రసిద్ధిఁ గాంచినవాఁడు. గద్యయందలి 'వల్లకీవాదనధురీణ' యను విశేషణ మీతనివీణావాదనముఁ దెలుపు చున్నది. మఱి యీతఁడు గేయకృతులు పెక్కులు రచియించి నట్లు 'వర్ణగీతాదిగాంధర్వసర్వగానవిద్యాప్రవీణ' యనునది స్పష్టపఱచు చున్నది. ఈతని ప్రబంధములలో ముఖ్యము సత్యభామాసాంత్వనముఁ దక్క. తక్కినవి కానవచ్చుట లేదు. ఈతఁడు తొలుత రుక్మిణీపరిణయము రచియించిన ట్లీతఁ డుదాహరించిన పద్యము వలననే గాక

"తే. గీ. తనదు సత్కావ్యనాయకత్వమును బడిన
మగను ముద్దళగిరిశౌరి మహితయశుని
సవతిరుక్మిణీపరిణయము గాను చేసి
దా నిపుడు సత్యభామాసాంత్వనముఁ గోరె."

అను పద్యమువలనఁ దెలియుచున్నది. ఇదియు [illegible] కంకితముగా వెలసినది. ఈతనికృతి చే వేరొక 'శేషశాయిమాహాత్మ్య' మను వచనకావ్యము గలదు. ఇది యముద్రితము. తంజావూరు గ్రంథాలయ వివరణములఁ గల దీనివిషయముఁ గొంత తెలుపుచున్నాను. ఇది సత్యభామాసాంత్వనకృతిపతి ముద్దళగిరి సమకాలికుఁడగు పాక్క నాథనాయనివారికిఁ గృతి.

"శా. శ్రీరామామణి వింతగా నగుమునం జెన్నొందు [illegible] లెవ్వని
తే రంగంబును కట్టుముట్టునసదా దివ్యత్వ ప్రవాహారతిన్
రాయాస్యం దగఁ గామధేనువు వలెన్ రక్షించి లోకంబులో
శ్రీరంగేశుఁడు పాక్క నాథ... తోడను సేవక ప్రోత్సవృతన."

అను పద్యముతోఁ బ్రారంభించి గ్రంథ మంతయు వచనకా బుగా రచియించినాఁడు. గ్రంథముకడపట—

“చ. వివిధకలాకలాపఖని • వెంగనలింగమఖీంద్రునాగ స
త్కవి తిరుకామకోవిదశి•ఖామణి ధీరులు పాకవైరిలో
కవికచకల్పకస్తబక•గంధధురంధరసూక్తియుక్తి నౌ
నవు నని మెచ్చనావులమ•హాత్మ్య మొనర్చెను తేఁటమాటలన్

అనుపద్యము గలదు.

ఇందు తేఁటమాటలతో గోమాహాత్మ్యము ధర్మరాజునకు భీష్ముఁ చెప్పుట వర్ణింపఁబడినది. ఆశ్వాసాద్యంతవిభాగములేదు. ఇందలి వచన నకు నీ క్రిందిపఙ్క్తుల నుదాహరించెదను.

“సత్యలోకమున నివి యజ్ఞసంగతి నివసించు హోమము నెల్లను వీనిపాలచే చమురు నుపయోగించు కొమ్ములు నెమ్ములు చర్మము న్నున్నవితోఁక రోమములు పేడ పంచితమును నన్నింటికి నుపకరించు గాలిని, చలిని, ఎండను వీనికి బడలిక లేదు. కావున నా యా స యమ్ములు తమకు నుచితమ్ము లైనవను లివి సేయు. కావున నాపు బ్రాహ్మణుండును నేకతత్త్వ మ్మగుటం జేసి పరమపదంబు జెందు నందు గోబ్రాహ్మణులు సమానవస్తువు లని పెద్దలు పలుకరింతురు. ఆవు లమృతం బని యమకవిభుండు పలుకరించె.”

వచనరచన యధునాతనకాలమునఁ దక్క యంతకుఁ బూర్వము దనువా రీగ్రంథమును జూడఁ దగుదురు. ఇది ముద్రణభాగ్య మంది యాంధ్రవచన కావ్యవికాసముఁ గూర్చి కొంత తెలిసికొన నవకాశమ గల్గును. ఈ మధురాపురమున క్రీ. శ. 1720 సంవత్సరప్రాంతమున వెలసి సముఖము వేంకటకృష్ణప్పనాయకుని వచనజైమినిభారతము దీనికి తరువాతిదియే.

శ్రీకామేశ్వరకవి ముద్దళఘురితాత యగు తిరుమలనాయకుని కాల మున నున్నవాఁడగుటచేతను, తిరుమలనాయకుఁడు క్రీ. శ. 1623 మొదలు

1659 వఱకు మధురను బరిపాలించినవాఁ డగుటచేతను, క్రీ. శ. 1670 సంవత్సరప్రాంతమున ముద్దళఘురి సత్యభామాసాంత్వనముఁ గృతి నందుటచే నీతఁడు క్రీ. శ. 1670 ప్రాంతమువఱకు జీవించె నని చెప్ప నొప్పును. కవిని గూర్చి యింతకన్న మన కేమియుఁ దెలియ రా లేదు.

సత్యభామాసాంత్వనము నాలు గాశ్వాసముల శృంగారప్రబంధము. ఆంధ్రవాఙ్మయమున సాంత్వన మనుపేరుగల కావ్యములలో నిదియే తొలుతగాఁ గన్పట్టు చున్నది. దీనివెనుక సముఖము వేంకటకృష్ణప్ప నాయఁడు రాధికాసాంత్వనమును దాని ననుసరించి ముద్దుపళని రాధికా సాంత్వనమును వెలసినవి. ఇందు మొదటిది మధురాపురాంధ్రకృతి— రెండవది తంజాపురాంధ్రకృతి — ఈ గ్రంథమునకు మూలము భాగవత హరివంశముల యందుఁ బ్రస్తుత మైన నరకాసురవధఘట్టము— నరకాసుర వధానంతరము సత్యభామమానము నామె శ్రీకృష్ణుఁడు సాంత్వనము సేయుట నిందు ముఖ్య మగువిషయ మగుట కవి యీ గ్రంథమునకు సత్యభామాసాంత్వన మనుపే రిడినాఁడు. శ్రీకృష్ణదేవరాయలవా రాముక్తమాల్యదయందు ' సత్యావధూప్రీణనము అను సంస్కృతకావ్యము రచియించి నట్లు ' 'భావధ్వని వ్యంగ్యశ్లేషవధి గాఁగఁ జెప్పితివి సత్యావధూప్రీణనంబు'నను పద్యపాదము తెలుపు చున్నది. బహుశః సంస్కృత సత్యావధూప్రీణనము దీనికి మూలమేమో తెలియ రాదు.

ఇందుఁ దొలియాశ్వాస మంతయు నవతారిక యనియే చెప్ప నగును. శిష్టాచారప్రకార మిష్టదేవతానంతరము ముప్పదినాలుగు పుటలలో మధురనాయకుల వంశక్రమ మెంతయు విపులముగ వర్ణిత మైనది. ఇది చరిత్రకారుల కెంతయు నుపయుక్తము. ఆ వెనుక కథాప్రారంభమున ద్వారకాపురవర్ణనమును శ్రీకృష్ణుఁడు ద్వారక నేలు ననిమాత్రమే తెలుపఁ బడినది. రెండవ యాశ్వాసమున నింద్రాగమనము నింద్రుఁడు నరకాసురుని వృత్తాంతముఁ జెప్పి శ్రీకృష్ణునిచే నరకాసురుని వధింతు నని ప్రతిజ్ఞ సేయించుటయు, వసంతోత్సవవర్ణనము, శ్రీకృష్ణసత్యభామల విహారమును, యుద్ధయాత్రకు సత్యభామ బయలుదేరెద నన శ్రీకృష్ణుఁడు

నివారించుటయు, నరకాసురపుర మ్మగు ప్రాగ్జ్యోతిషసమీపమున దండు విడియుటయు, ద్వారకలో సత్యభామావిరహమునుం జెప్పం బడినవి.

మూండవయాశ్వాసమున దళము విడుదల యందు శ్రీకృష్ణుని విరహావస్థయు, కలహంసుని హాస్యప్రసంగమును సత్యభామవద్ద నుండి చిలుకరాయభారమును కృష్ణుండు విరహమును సహింపం జాలక ప్రద్యుమ్న కుమారుని సత్యభామను దోడితెచ్చుటకుం బంపి యామెను రప్పించుటయు వర్ణితము.

నాలుగవయాశ్వాసమున నరకాసురునిబంటు పూర్వజన్మవృత్తాంతమును జిలుక చెప్పుటయు, వానివలన నరకాసురునియుదంతము కృష్ణుం డెఱుంగుటయు, వర్షశరదృతువర్ణనములును, యుద్ధప్రారంభమును సత్యభామ యుద్ధకౌశలమును, నరకాసురసంహారమును, అదితి కుండలదానంబును, భగదత్తపట్టాభిషేకమును నరకుని చెఱయందున్న పదాఱువేల చేడియల శ్రీకృష్ణుండు పెండ్లి యాడుటయు, సత్యభామప్రణయకోపమును శ్రీకృష్ణుం డామెసాంత్వనము సేయుటయు, ఫలశ్రుతితో ముగింపును గలవు.

ఇందు శృంగారరసము ప్రధాన మైనను నెడ నెడ వీర, రౌద్ర, హాస్యరసములు పోషింపం బడినవి. శృంగారలీలాప్రపంచనాటకసూత్రధారి శ్రీకృష్ణుండు నాయకుండు. శృంగారరససీమ సత్యభామ నాయికగా నున్న యీరసవత్కృతి యందుం దద్రసస్థాయి యగు రతివర్ణన మత్యుత్కటముగాం గావింపం బడినది. విరహావస్థయుం బూరుషాయితక్రియలు నతిమాత్రముంగా వర్ణితము లైనవి. వీరరౌద్రరసములును నద్భుతరసమును, సత్యభామయుద్ధవిహారఘట్టముననను, హాస్యము కలహంసుని వచోధోరణి యందునుం బొందుపడినవి. శ్రీకామేశ్వరకవి బహుధాసమర్థుండగుట నీకావ్యము రసనిష్యంద మై, రసికజనహృదయంగమ మై యలరునట్లు రచియించి కీర్తిం గాంచినాండు.

ఆ యారసవర్ణనలకు నీ క్రిందిపద్యము లుదాహృతములు. శృంగారవీరరసమునకు:—

సీ. కంకణక్రేంక్రియల్ ♦ కటుచాపటంక్రియల్
చిఱునవ్వుమెఱయింపు ♦ జేవురింపు
కలవాగ్విరావముల్ ♦ కహకహారావముల్
గొల్లన నగుముద్దు ♦ గొరకసద్దు
సరససల్లాపంబు ♦ సంగ్రామకోపంబు
వింతసొగసుధాక ♦ వెగటుకేక
సొంపుమీఱినవైపు ♦ చుఱచుఱ మనుచూపు
ఝలుపులు తగునంగు ♦ పొగరుపొంగు

తే. గీ. సరసశృంగారవీరర♦సంబు లమరు
కొమరు తగి యుండ మెయిఁ జెఱు♦చెమట నిండఁ
జోరు గావించె రిపుసేన ♦ బోరనంగఁ
గల్లవగగొల్లదేవేరి ♦ కడఁక మీఱి.

రౌద్రశృంగారమునకు:—

సీ. సంవర్తకేలియై ♦ చంద్రికాపాళియై
కనుగెంపు నగుపెంపు ♦ గ్రక్కతిల్లఁ
బటుకాలధాటియై ♦ పంచాస్త్రహేతియై
చాపంబు రూపంబు ♦ సంఘటిల్ల
నశనిదుర్ధరఘోషమై ♦ యతిసుధావర్షమై
విడిసద్దు నుడిముద్దు ♦ విస్తరిల్ల
నుల్లాసనాభియై ♦ యురుమోహశోభియై
శరవృష్టి కచవృష్టి ♦ పరిఢవిల్ల

తే. గీ. దితిజదితిజాంతకులకు ను♦ద్వేగరాగ
సంగతులు పొంగ నంగనా♦జనమతల్లి
కినిసి యనిఁ జేసె ధీచమ♦త్కృతి వినిద్ర
రౌద్రశృంగారరసము లౌ♦రా యనంగ.

శృంగా రాద్భుతమునకు :—

సీ. వెన్నెలమూఁకయో ♦ విడియెండకాఁకయో
యన నయ్యెఁ జంద్రాస్య♦మినుకుచూపు
మరుకీర్తి లెక్కయో ♦ నెఱితోఁకచుక్కయో
యన నయ్యెఁ దెరవము♦త్యపుఁదురాయి
పూఁదేనెసోనయో ♦ పొడిరాతివానయో
యన నయ్యెఁ మగువగా♦యకపుమాట
జంత్రవిశేషమో ♦ శతధారఘోషమో
యన నయ్యెఁ జెలివింటి♦గొనముసద్దు

తే. గీ. మొనయుశౌరికి వైరికి ♦ మోదఖేద
ములను శృంగారరసము న♦ద్భుతరసంబుఁ
దోఁచ నారాచముల నేసి ♦ దురముఁ జేసెఁ
గుతుకకోపంబుల నెసంగి ♦ కోమలాంగి.

శ్రీకామేశ్వరకవి యుభయభాషల యందు వైదుష్యముగలవా డయ్యును దన కవిత యందు జాతీయముల నుపయోగించి తెలుఁగుకవి యనుపేరును సార్థకముఁ గావించికొనినాఁడు. కవితఁ గూర్చి

సీ. సరసత భువనంబు ♦ చల్లనై విలసిల్ల
సారస్వతస్ఫూర్తి ♦ సంఘటిల్ల
వనమయూరాధిక♦వాజ్నైపుణి పొసంగ
రయనటద్ధారాతి♦శయ మెసంగఁ
బటుతరోదితకదం♦బంబులు ననలొత్త
వెలుఁగుపడఁగనైన♦మెఱుఁగు హత్త
సౌహృదకవిరాజ♦సంఘంబు హర్షింపఁ
గూలంకషాభోగ♦లీల మించ

తే. గీ. నమృతవర్షము గురిసిన ♦ యట్లు ఘనత
వెలయఁ గాఁ గీర్తి కందళం♦బులు చెలంగఁ

ప్రకృతి యంతయుఁ దనియంగ ♦ వికృతి లేని
సుకృతి నొనరించు వాఁడౌర ♦ సుకృతి జగతి.

అని గ్రంథమునఁ జెప్పినాఁడు. అట్లే కవిత సాగించినాఁడు.

గ్రంథమునఁ దెలుఁగుపలుకుబడులను, నన్యభాషాపదములను, వాడుక మాటలనుఁ గూర్చి శ్రీకామేశ్వరకవి తనభాషానైపుణ్యమును వెల్లడించి నాఁడు, దీర్ఘసమాసభూయిష్ఠము లగుపద్యము లున్నను నవి కవికిఁ గల గీర్వాణభాషాపాండిత్యమును విశదీకరించు చున్నవి. ఇందుఁ బెద్దన గారి 'సహసానఖంపచ' యిత్యాదిపద్యములకుఁ బ్రతిబింబము లనఁ దగినపద్యములు రెండు గలవు. వీనిఁ గవి సంస్కృతభాషాపాండిత్యము గలవాఁ డగుట సాధ్యమై సంతప్రౌఢముగా రచియించినాఁడు. ఇట్టి పద్యమ్ములఁ బోయి తారాశశాంకమున వేంకటపతి తెల్లబోయినాఁడు. వర్ణనములఁ గూడ నీ కవి గతానుగతికముగఁ గాకఁ గ్రొత్తదారులఁ ద్రొక్కినాఁడు.

ద్వితీయాశ్వాసమున శయ్యాగృహవర్ణనము :—

సీ. పటికపుఁగీల్బొమ్మ ♦ చిటికెదయొద్దికఁ జల్కు
గుటికలపల్లకీ ♦ గొనుచు నినుచు
సురటిరెక్కలగాలి ♦ జోఁకులనేమొన
గొడిగెడు సకినల ♦ గుంపు నింపు
సద్దుసద్దన నార ♦ జంపు మంపులనింపు
జగజంపుజంత్రంపు ♦ జతలకూకి
కవలకుత్తుకహొత్తు ♦ కవకవకవకివ
రవలతో మురుచివ్వ ♦ బవిరి దీర్చు

తే. గీ. నవులపుంజెందుచందువా ♦ తోవలపొంగు
తుమ్మెదమెలుంగుశ్రుతి గ్రమ్ము ♦ కమ్మపైఁడి
ఢక్కఘుమకారముల మేలి ♦ గ్రుక్క లీను
హరువు మురువైన శయ్యాగృ ♦ హమ్ములోన.

తృతీయాశ్వాసమున గుడారువర్ణనము :—

సీ. జాతిపచ్చలజోతి ♦ లాతిగాఁ జూచుమ
జ్ఞాతిపసరువన్నె ♦ రీతి సరిగె
కుట్టునాతిపతిమె ♦ గుజ్జురాతివిళాతి
సకళాతిబిళ్లఖాం ♦ దికసరాతి
యేకరంగిహోరంగు ♦ టెంగిలీకపురంగు
లెనయుపగ్గెపునిగ్గు ♦ లోనర లగ్గు
నుగ్గడితపునిల్వు ♦ మగ్గపురుతకల్వు
పతిమలపట్టుచా ♦ పలను బెట్టు

తే. గీ. చుట్టుఁ గనుపట్టు రతనాల ♦ కుట్టుపనుల
టేకుకంబాలు పగడంపు ♦ మేకు లుదిరి
కలశముల పక్కిడోరడాలు ♦ కలికిత్రావి
మీఱె హవామ్మైన కుతిసీగు ♦ డారులోన.

చతుర్థాశ్వాసమున జాబిల్లివర్ణనము :—

సీ. కలుషలసంగాతి ♦ చెలువులమజ్జాతి
యివముపుట్టువిళాతి ♦ యింపుజోతి
తొలిజోగిముడిపూవు ♦ బలుజక్కవలగావు
నెలరేవలపుప్రోవు ♦ నింగితావు
ఒజ్జనెచ్చెలిమేలు ♦ మొరపువెన్నెలచాలు
కడలిరాయులచూలు ♦ కళలప్రోలు
మరునివజ్రపుతాళి ♦ మలయురిక్కలబాళి
యెడయుఁజోడువిరాళి ♦ యిరులజాలి

తే. గీ. చురుకుడాల్జంట తపసిరా ♦ చూపుపంట
సోగయపురేవ కనుచాటు ♦ చోటియావ
తామరలబంది కటిమేను ♦ రామఱంది
తేటఁ బాటిల్లె జాబిల్లి ♦ తేజరిల్లి.

ము న్నగునవి జాతీయపదములతో నెంతయు జానుమీఱు చున్నవి. శ్రీకామేశ్వరకవి రసాభినివిష్టుఁ డగుటచే వ్యావహారికపదముల నెన్నింటినో బాహాటముగా నుపయోగించినాఁడు. ఈ వ్యావహారికపదప్రయోగము నా యా పట్టుల కవిత కెంత యేనిమెఱుంగుఁ గూర్చినది. రసస్ఫోరకమైనది. అత్యంతమృదులమును నాపాతమధురము నగు శ్రీకామేశ్వరకవి కవితారసమును నాంధ్రులు తనివి దీరఁగ్రోలుదురు గాత!

నిడుదవోలు వేంకటరావు,

శ్రీరస్తు.

సత్యభామాసాంత్వనము.

ప్రథమాశ్వాసము.

శ్రీమహీకన్యయాత్మకర
చిన్మయముద్రికఁ జూచెదేమి నా
నీ మొనగుబ్బ తే సలము
నీ టిది మానఁగలే నటంచుఁ దా
నా మెయిఁ దెచ్చి కల్మి విన
తా కొనంగుదు నంటఁ దెల్పు శ్రీ
రాముఁడు ముద్దులక్ష్మీరథ
రారమణుం గరుణించుఁగావుతన్.

మ. తనపాదేశ్వరునంకపీఠమున నుద్యల్లీలఁ గొల్వుండి భ
క్తనికాయమ్మున కేనుదారయశముల్ గల్గింతు నన్నట్లు దా
హనుమంతుం దయఁ గూర్చి మౌక్తికమణీహారంబు వాలించు నా
జనకక్ష్మాపతికన్య ముద్దరఘురిక్ష్మాపాలునిం బ్రోవుతన్.

మ. ఎలమిం దాఁ జనుదోయిఁ జేరుకొనఁగా ♦ నీమద్దళజ్ఝాటకై
వలినీపూర మటంచు హారములఁ బో♦వం ద్రోయు రుద్రాక్షగు
చ్ఛలు కేలం గబళించి యీర్ష్య చన సం♦భావించి సంతుష్టుఁడై
చెలిగట్టల్లుఁ డొసంగు ముద్దళఘురి♦త్నోజాని కైశ్వర్యముల్.

మ. తొగరాకందు కపోలమందు రతిఁ దో♦త్తోఁ జేర నీశానుగో
రు గదా యంచును దత్కపోలమున గో♦రు ల్వ్రీడుకు న్వీడుగా
ద్విగుణం బౌతమి గోరుగ ల్పొదవు కీ♦వి న్మించు శ్రీగౌరి పా
ల్పుగ ముద్దళ్ఘురిభూపచంద్రునికి గె♦ల్పు ల్గూర్చి మన్నించుతన్.

చ. తనదుహిరణ్యగర్భత స♦దా జగతి న్మెఱయించుకై వడి న్
దనరుసువర్ణలీల వద♦నంబున డంబులు గుల్కఁ బల్కమం
తనమున వాణి రాణి గను♦దక్కఁ బెనంగువిభుండు నిండుసొం
పున మన ముద్దళ్ఘురివి♦భుం గరుణించి చిరాయు[1]వీయువుతన్.

చ. పలుదొలుపల్కపాళిఁ దగు♦బంగరుమేడను నాల్గువాకిళుల్
నిలిపినయట్లు లుండువిభు♦నిద్దపుమోములఁ బచ్చవిల్తు కీ
ర్తులబలె నాల్గురూపులను ♦ [2]బ్రోడయి కొల్వొనరించువాణి ము
ద్దళఘురిశౌరి కీవుత ద♦యన్ రసగుంభితవాగ్విజృంభణాల్.

చ. ఒసపరి ముద్దుగుమ్మ తొడ♦నుండగఁ దత్పురుషాయితంబున న్
ముసురుకొను న్మెఱుంగుచను♦ముత్యపు సోనలమాడ్కిఁ జూడ్కి కిం
పెసఁగెడియందపున్చెమట♦బృందము చల్లుచు నుల్లసిల్లుమా
నిసిమదహాత్తి నీఁకదొర ♦ నిండుదయం గృతికర్తఁ బ్రోవుతన్.

సీ. ముక్తలక్ష్మికుచం♦బు గ్రహించురీతి నే
బాలుఁడర్కునిఁ బట్టి ♦ ప్రాక్షిఁ గాంచెఁ
దన కలంఘ్యం బేది ♦ యను భాతి నేమహా
బలశాలి పచరించి ♦ వనధి దాఁటె
విభునిప్రతాపంబు ♦ వెలయించుదారి నే
వీరుఁ డగ్గికి లంక ♦ విందుఁ జేసె

పాఠాంతరము. 1. వీవుతన్. పా. 2. ప్రోవయి.

ప్రథమాశ్వాసము.

[1]సువిదరాగము చేతి • కొనఁగిన[2]మాట్కి నే
ఘనుఁ డేలికకు మణి • కాన్క చేసె

తే. గీ. నతని ధృతిమంతు మతిమంతు • నధికశాంతు
సమరదుర్దాంతవృత్తాంతు • సారశౌర్య
వంతు ముద్దళ్ఖరిక్షుమా•కాంతుఁ బోఁడ్రివ
నెంతు నుతియింతు హనుమంతు • నెలమిఁ గాంతు.

చ. పొలుపుగఁ బుట్టతేనెలు గు•బుల్కొనుపల్కుల రామకీర్తనల్
సలిపినసత్కవి న్మధుర•సామధురోక్తుల ధర్మపుత్రుని
ర్మలచరితంబు పాణిబద•రస్థితిగా నొనరించుసత్కవిం
దలఁచెద గౌరిపీడియపు • తావులకీవులఁ బల్కుసత్కవిన్.

మ. మును గర్వంబున నాంధ్రభారతమహాం•భోరాశి నన్యు ల్కవుల్
మునుఁగం బామస ముద్ధరించువగ నిం•పుల్ నింపుసందర్భముల్
దనరంగా నొక రెండుతేపల ప్రబం•ధశ్రేణి నిర్మించు న
న్నన నెఱ్ఱార్యునిఁ దిక్కనాధ్వరిని హృ•ద్యస్ఫూర్తిఁ గీర్తించెదన్.

శా. సంఖ్యాతీతవిధావధీరితసుధా•సాధారణస్వాదుతా
సంఖ్యాపాదిచమత్క్రియోర్మిళవచ•స్సందర్భణాహ్లాదికిన్
సంఖ్యావత్త్వము చెల్లుఁగాక దొర గా•సం బియ్యఁ దద్వేదనా
సంఖ్యాపూరకు లైనవారలకుఁ ద•త్సామర్థ్యముల్ చెల్లునే?

చ. తెనుఁ గని సంస్కృతం బని మ•ది న్వివరింపక నీచవాక్యపుం
దునియల నోటికుండలను • దొంతి యిడున్వగ డబ్బికబ్బముల్
పెనఁచి నరాధముల్ భ్రమయఁ•బేర్కొని ముష్కరులై నదుష్కవు
ఘను లగుసత్కవీశ్వరుల • కైవడి రాజులపూజ కర్హులే?

మహాస్రగ్ధర

సదసచ్ఛబ్దావబోధుల్ • సరసవిరచనా • సాధుమేధాసనాథుల్
విదళద్దుర్యుక్తియూథుల్ • వివిధకృతిమహా • పీఠకానిర్ష్ఠగోధల్

పా. 1. సువిదురత్నము. 2. ఖాతి.

సదయుల్ సాధుల్ విబోధుల్ ◆ సభలను సుకవుల్ ◆ సత్కృతుల్ సేయుచోఁ గ
త్పదవిద్యత్కోటికూట ◆ స్ఫుటిత కటుపద్యంబు ◆ హృద్యంబునౌనే ?

సీ. ప్రౌఢులతోఁ బాము ◆ పగిదిని పగ చాటి
తెలియకుండను తేలు ◆ వలెను మీటి
వెస ముక్కు దూసిన ◆ పసరంబువలెఁ దుళ్లి
బంతికిఁబియను బెట్టు ◆ పడుచు మళ్లి
కాకికైవడి నింపు ◆ గానికూఁతలు వెట్టి
మేఁకవలెను గన్ను ◆ మొక్కఁబెట్టి
మాట దోఁచక కొంగ ◆ మాడ్కి ధ్యానము చేసి
యడవిమెకముదారి ◆ నాకురాసి

తే. గీ. తికమకలు చెంది మది వకా ◆ వకలు పొంది
వికలతను మూఁగయల్లిక ◆ వెగటు గాఁగ
త్రాఁగతనమునఁ గపి నంచు ◆ రాయిడించు
కుకవినుడిగుంపులు మనుఁగాఁత ◆ గోటిమేంపులు.

కం. హృదయంబె పలక బలపము
చదు రగుమదియక్షుకు దీర్చ ◆ సామాజికుఁ డా
కొదమనెలతాల్పు నైనక
విదితం బగు సుకవికవిత ◆ విద్వత్సభలన్.

చ. సకలము చల్లనౌ చెఱఁగి ◆ జక్కవపిట్టలు స్రుక్కుకైవడిం
గుకవు లసూయచేఁ గుమిలి ◆ ఘూర్ణిలిరేని ప్రసన్ను లౌదు రా
సుకవులు మామకీనమృదు ◆ సూక్తికిఁ జెందొవవిందునింపుపొం
దిక నగుపండువెన్నెలల ◆ తేటకుఁ జొక్కు చకోరముల్వలెన్.

మ. కినియున్వా రనుచీకటున్ విరియ వా ◆ గ్దేవీముఖేందూదయం
బున నుప్పొంగెడినాదుచిత్తకలశాం ◆ భోరాశిపైఁ దేరుపా
లను నున్వెల్లువతేటపల్కులటు చా ◆ లక బొల్చురత్నంబు లు
ర్విని శృంగారకృతుల్ మహీపతులు కూ ◆ ర్మిన్నావినిఁ జేకొరాకో!

సీ. సరసత భువనంబు ♦ చల్లనై విలసిల్ల
సారస్వతస్ఫూర్తి ♦ సంఘటిల్ల
వనమయూరాధిక♦వాజ్మైపుణి పొసంగ
రయనటద్ధారాతి♦శయ మెసంగఁ
బటుతరోదితకదం♦బంబులు ననలొత్త
వెలుఁగుపడఁగనైన♦మెఱుఁగు హత్త
సౌహృదకవిరాజ♦సంఘంబు హర్షింపఁ
గూలంకషాభోగ♦లీల మించ

తే. గీ. నమృతవర్షంబు గురిసిన♦యట్లు ఘనత
వెలయఁగాఁ గీర్తికందళ♦ములు చెలంగఁ
బ్రకృతి యంతయుఁ దనియంగ ♦ వికృతి లేని
సుకృతి నొనరించువాఁడౌర ♦ సుకృతి జగతి.

వ. అని యిష్టదేవతావందనంబును సుకవిజనాభినందనంబును గుకవినిందనంబునుం గావించి యే నభంగురశృంగారరసతరంగిత వచనరచనానుబంధం బగు నొక్కప్రబంధంబు నిర్మింప నెంచి యున్న సమయంబున:

కం. లక్షణలక్షితకమలా
వీక్షణపుంఖానుపుంఖ♦విభవోన్మేషా
నుక్షణతతివిశ్రుతి యై
దక్షిణమధురాపురంబు ♦ తనరు ధరిత్రిన్.

శా. ఆపీట న్విధుకాంతసంతతి సము♦ద్యద్విక్రమసాలాంతరా
భావిర్భూతవిదూరజాతమయకు♦డ్యప్రాంగణాధ్యాతత
త్ప్రావజ్రోపలవేదికాగ్రరుచిమ♦చ్చకాశ్రీశ్రవేశ్మాంశుశే
ఖావల్గద్ద్విజాతరంగమణిరం♦గత్తుంగ సౌధంబునన్.

మ. జనులం జల్లనిచూపులం దనుపుచుం ♦ శంపాలతాంగుల్ నయం
బున వేవేల్ తనచెంతఁ జేరి యుడిగం♦బుల్ సేయ నంతంతకుం
ఘనతం దిక్కులరాజు లెల్లఁ బొగడం ♦ గర్ణాటరాజ్యేందిరం
గనుసన్నం వరియించె ముద్దళఘురి♦ప్రామజాని రంజిల్లుచున్.

సత్యభామాసాంత్వనము.

ఉ. అంతిపురంబునం దగుసహా♦స్రనిజాకృతిభావచిత్రలీ
లాంతరకైతవంబున మృ♦గాక్షుల కందఱ కన్నిరూపులై
యెంతయు ముద్దులళ్ఘరిన♦రేశ్వరుఁడేలుఁ బదాఱువేలసీ
మంతినుల న్నిరంతరము ♦ మన్నన సేయు మురారికైవడిన్.

కం. ఈలీల ముద్దుగుమ్మల
నేలుచు మదిఁ దమి చెలంగ ♦ శృంగారాబ్ధిం
దేలుచు మహిషీజనముల
లాలింపుచు స్మరకళావి♦లాసము మెఱయన్.

సీ. ననుపుగా నొకవేళఁ ♦ గనకాంగి యొక్కతె
శుభలీలఁ బదముల ♦ నభినయింప
పనుపుగా నొకవేళ ♦ ననఁబోడి యొక్కతె
వీణానినాదంబు ♦ వినికిసేయ
తనుపుగా నొకవేళఁ ♦ దరవీక్షణ యొకర్తు
పంతుమార్గపుపాట♦వింత చూప
నినుపుగా నొకవేళ ♦ నీలవేణి యొకర్తు
హితవైనశృంగార♦కృతులు చదువఁ

తే. గీ. బనుపుగా నొక్కపంకజ♦ పత్రినేత్రి
మదనతులరాయబారంపు♦మాట లాడ
జనులు కలియుగగోపాలుఁ ♦ డనఁగ వెలసె
సరసగుణహారి ముద్దుల♦ళ్ఘరిమురారి.

సీ. ఏవేళ నడిగిన ♦ హేరాళముగ నిచ్చు
నేపాటికవి నైన ♦ నెలమి మెచ్చు
గుణ మింత గలిగిన ♦ గణుతించి జను నేలుఁ
దప్పు లన్నియుఁ దాళి ♦ తలఁచు మేలు
న్యాయంబుఁ గూర్చుచో ♦ న్యాయంబు పచరించు
నాశ్రితావళిఁ జాల ♦ నాదరించు

పా. 1. పత్రినయన.

విరసించునెట్టిభూవరు నైన ననిఁ జెందు
సాధుగోష్ఠిని ప్రౌఢుఁ జరపుచుండు
తే. గీ. నిలను గావునఁ జక్రివర్తులును రాజు
లార్థురు పదార్థురును గాని యన్యు లెనయె
యనఁగ సుగుణసమష్టిచే నతిశయిల్లు
సరససులభుండు ముద్దుల ళ్ళరివిభుండు.

సీ. తనదానజలలీల తటవతీతతిమహాం
బుధులకు నెడ లేనిపొందు గాఁగ
తనరమ్యతరయశోధవళిమ యామినీ
వరునిబింబమునకు మెఱుఁగు గాఁగ
తన తేజ మిలఁ జుట్టుకొనుగట్టు పెన్నెఱల్
మొగ్గరంబుల విచ్చుమొగ్గ గాఁగ
తనప్రతిభామూర్ధి వనజసంభవ శేష
వాల్మీకులకు మేలుబంతి గాఁగ

తే. గీ. తనమనోవర్తనము నెన్న ధరణికన్య
కామణీదాశరథిపాద కమలబంభ
మద్భ్రమరలీల నలువొందఁ మహిని వెలసె
సరిజనవిహారి ముద్దుల ళ్ళరిమురారి.

వ. వెండియు నఖండపాండిత్యమండితఖండపరశుకుండలకుండలి కులాఖండలదిఙ్మండల వేదండపాండురకీర్తికమఠవిభుశుభాపాదనప్రచండబల సముద్దండదోర్దండ కందుకితతాండవజఝ్ఝరమూకచకరండ హిండమాననవ నవప్రవాళమణికాండసమరపరమండలాధిప తిమిరఖండనశౌండమహోచ్చండ చండకిరణమండలుండును, పరమర్దనగతమార్దవహృదయు దుర్దమ మదకర్దమ సమ్మర్దవిస్ఫురసమరహర్దవినర్దమాన విరోధిశిరోధికా నిర్దళనదుర్దాంత సార్థకవఘనోపమ పరుషతరకరఘరట్టఘట్టన ప్రత్యామూనధరణి చత్వర తదాత్వవిస్ఫుత్వర చక్రికులశక్రిఫణాక్రాంత నిర్వక్రిమణిచూర్ణ తాసవర్ణ తా లబ్ధవర్ణ సామంత మహీకాంతగళ పరిగళదనర్గళశోణితదోర్ణికానిపానసావ

థానసముత్తాలకరతాళ భూత[1]వేతాలమండలుండును, సంవ
ర్తమాన నర్తనపోష్కల్యపుష్కలావర్తఘర్ఘరనిర్ఘోషానుసం
మంథానశిఖరి సంధితకలశసింధు బంధురగగన జంఘాలతా వి...
సంఘ సంఘటితఘుమఘుమారవ గౌరవహ్యాతిభైరవదుం
కందళితనినాద మేదురిత చక్రివాళాంతరాళుండును, కరాళ
ధారాధారాళనీరపూర కోరకితయశఃకుసుమజాలకరవాలుండును,
వద్యతనగరంత కాంతశశికాంత సౌధాంతరహర్మ్య విహరవ
కన్యకామణీనిస్తులస్తన కనకకలశకసదకలంక కుంకుమ పంక
నన్యకరాంకసూచితమకరాంకవిజయాంకనో న్నిద్ర ...
జాయమాన విశ్వవిశ్వంభరాభరణ విశ్రుతశాశ్వతైశ్వర్య
తరంగవతీభుజంగశిఖరిపుంగవరంగదభంగ సాంగత్యసంభావి
తైర్యుండును, వినిద్రతరప్రభావ ప్రకమాన ప్రయత్న ...
రాజ ప్రాదేశసాదేశనిస్తుల తులాపురుషాదికదైనందినమహా...
ప్రహసితకౌమారగురుకల్పతరుకామధేనుకమలవైరికర్ణకనకగిరి
నుండును, కరుణావిశేష పోషిత... స్వతంత్ర...
ప్రధానుండును, పుష్కలజయావిష్కరణ దుష్కరతర స
తురుష్కఖానుష్కధనంజయ నిష్కాసనోద్దీపిత ప్రతాపనా...
ప్రతిదినకృత భారత భాగవత రామాయణ పారాయణుండును,
కులకోలాహల రూక్షభాషణ భీషణవేష విద్వేషణ మహీపకు...
ప్రతికోటి... కోటీరకోటీచిరత్నరత్న నిసరనపకీనలయాస్త...
రణకోమలచరణుండును, పంచతిరువళ్ళిరాజసప్తాంగహరణుండును
ధరా చండకిరణమండల శరపాండురకాండజ కందర్పకాండ
డిండీరగరుడతుండపుళోమ ఖండి శుండాలశరత్కాండగాండీ...
ప్రకాండవేదండరిపుదండనాఖండనస్ఫూర్తికీర్తి పరికరస్ఫారపూరిత
జాయమాన బర్హిష్కంఠుండును, నారుహాన్ని బ్బరగండుండును
ఖలభుపనజంపతీ ధృతిలుంపనసంపద్యమానమానస సంపదా...
ప్రపంచిత పంచశర పంచశరీ వికర్షణ వర్షిత మకరందవర్ష ...

పా. 1. భేతాళ. పా. 2. ...

కృష్ట వేల్లితపల్లవాధరా కలిత కనక వల్లకీవాదనుండును, మావిరి ాణవీరాయమర్మభేదనుండును, కోపప్రసాదచటులకుటిలాలోకననటిత శేశయవితానసంరంభ కుంభస్తనీమోహనకుసుమసాయ కుండును, ంతూరి దుర్గనాయకుండును, తత్తాదృశ శృంగారకృతిచమత్కృతితరంగిత కవిహృదయకంజరంజనానుక్షణవీక్షిత కటాక్షుండును, దక్షిణ సింహాస ధ్యక్షుండును, తిరుమలనృపాల కలశాంభోధి పూర్ణమాశశాంకుండును, ణీవరాహాంకుండును, కల్యాణ పరంపరోదారకుమార ముద్దువీరనృప ల్పతరు తపః ఫలంబును, కమనీయగుణతరంగ లింగాంబికాగర్భశుక్తి ుక్తాఫలంబును, మోహనతరవిలాసబాలికాజనలీలాలోలుండును నగు ద్దళఘురిభూపాలుండు నీరజబాంధవుం డుదయింప నొక్కనాఁడు నిత్య ృత్యంబులు నిర్వర్తించి బలువగు మానికపుఁ దొడవులుదొడిగి చెలువు ాఅఁ గొల్వుసింగారంబు చేసికొని యనితర సాధారణరీతిం గ్రిందుకొన ందమందగతుల సౌధంబు డిగ్గి తనడగ్గఱం గ్రిక్కిఱిసి యిరుపక్కియలం క్కలంబిక్కటిల్లు చక్కెరవిల్తుచిక్కటాగ్లవలె నెక్కువ పొగరుమేని క్కు లెక్కువ తక్కువ లేని చక్కని వయసునిక్కువగ జక్కవగుబ్బ ంట్లు కర్పూరకస్తూరికా సంకుమద కుంకుమపంక కమల కర్పూరఫుల్ల ల్లికాసముల్లసిత సౌరభంబులు గమ్మనంగ్రమ్ముకొని కనకముకురకరండ ాచికా కనకాలుకా కౌక్షేయకోపశోభితకరారవిందలై వెంబడింపఁ న్ని యంతస్తులు దాఁటి [2]యట చన నంగసల నందఱు మగుడం గనుం ాని తదనంతరంబునఁ జెంతఁ జేరి కొందఱుమున్నీలు మునుమున్నుగా ాడిగంబులు ఘటియింప నెన లేని గాజసంబు నటింప నిగనిగ నిగుడు ొగరాజుగతి సొగసుడంబు లంబుజరిపు దృషదున్మేషనితంబాడంబరంబు డంబింప నింపునింపుప్రాఁగెంపుగుంపు చెక్కడంపువగం దురంగలించు ట్టాణిముత్తియపుగట్టి చప్పరపు ముంగిటిరంగు లర్యమమణి పర్యంత రిదర్యంతధరానటితకునటికాపటలోత్కట శోణిమగరిమ రాణింప గరగరిక ొరయు కట్టడాలు జాలుకొను నీలంపుకంబంబులం గ్రిందుకొను చెందొవ గిపొగరునిగుడఁ బగడపుబోదెల గుమింబాదుకొను సునుపుతత్త్రప్రదేశ

పా. 1. క్షణపక్షపాతకటాక్షుండును. పా. 2. యచట.

నిరూఢవిటపి విటపాభోగాయమాన బాల ప్రవాళజాలలీలం దెలుప వేడు
నీనువైడూర్యంపుపొడి జిగిబెడగగు నిడుదపొడి పనిసడరుకొడిగె తుదిమ్రా
లుకడాని గంటలపలుకునిగుడ నికటతట మృగయావిధానసావధాన కిర
వరారోహాకరాకృష్ట ధనుష్టంకారంబుల యలంకారంబునెరప, నారం
నెనంగు నింగిలీకపు గచ్చు హెచ్చుగోడల నీడలరంగు మీఱు నేకరంగీన
మేల్కట్టుబిగిలింత నిరంతర విహారమాణై రావణ కరవిధూత కటకత
భాసమాన కాసార సారస పరాగభరంబులు తిరంబు గొలుపఁ గదుప్రా
గొని యుదుటవన్నెల ముంగిటనుండు వేదండమండలంబు లున్నతశృం
రంగత్తరంగితసంచార నీరదబృందంబుల యందంబుజూప నొయ్య నొయ్య
మవ్వంపు లాగడంపు జోడంగడ్లగొండ్లి సలుపు జాళువాకీలుబొమ్మ
యొరపు కుసుమశరసాంపరాయ సంపద్యమాన చాతుర్యధుర్యకిన్నర దంపతీ
విలాసంబులు మెఱయింప నుదయధరాధరంబు విధంబున డంబుమీఱ
మెఱయు నమరావతి గతి నాకలిత సుమనస్సంతానసురభియు, రామవన
ప్రస్థానంబుగతి చిత్రకూట స్థిత్యభిరామంబును, చంద్రమండలంబు
బోలిన సుధాధవళితంబును, రావణ సైన్యంబు వడువున నతికాయమా
నాశ్రయంబును, సుగ్రీవ సమ్ముఖంబుడంబున నవారిత సంచార మారుత
కిశోర కేలిగవాక్షకముదాభిరామంబును, సుధర్మాస్థానంబు చందంబున
రంభావిరాజమానంబును, శక్రసదనంబు[1]కైవ నసురవాసనావాసితంబును,
నెలకొలువు కూటంబున బాలసూర్యబింబతుఱఁ జేరి తనకు మేలు గోరు
ధరణీసురుల మంగళాశీర్వాదంబులును, తనకుఁ బరాకుదెలిపి బరాబరి
సేయ సంభ్రమించు కంచుకి వ్యూహంబుల నాహానినాదంబును, తన
ముఖసందర్శనంబునకు సందడించు సామంత ధరణీకాంతుల మిథస్సంఘృష్ట
మణిమకుట కిలంకిలంకారంబులును, తనగెలుపుపద్యంబు లుగ్గడించు
వందిమాగధుల విజయహుంకారంబులును, తన చరణారవింద వందనము
నకు ముందుముందుగా వాకిలి దండంపేము [2]గిరుపులున్న చెండి మన్నె
గామాళ్ల కలకలంబులును, తన నవ్వవుప్పసానలకు మవ్వంబు నివ్వటిల్లం
గొలుపు క్రొమ్ముడులు ఘటించు వారవనితల కిలకిలల యులబలంబును, తన

పా. 1. వను. పా. 2. మెఱుపులును.

సమున్నఖమ్ముఁ జేరఁ గ్రమ్ము కలభమ్ములకాంచన ఘంటికాఘణఘణమ్ములును, తనయెదుట వేషధారులై వచ్చు శైలూషుల వినర్దమాన మర్దల తాళసముత్తాల ధణంధణంబులును గ్రందుకొన నందు.

మ. హితులున్ రాజు లమాత్యు లూడిగములుం ♦ హేజీబు లార్యుల్ పురో
హితులున్ జ్యోతిషికుల్ నటుల్ భటులు సా♦హిత్యప్రవీణుల్ కవుల్
మతిమంతుల్ జయకాళ్లు పాఠకజనుల్ ♦ మాష్టీలు వజీరులు నూ
ర్జితభక్తిం గొలువన్ మహావిభవముల్ ♦ చెల్వొంద నందంబుగాన్.

సీ. నునుసరిగెనకసీ♦పని సూరెపుటపు మి
న్నలు గ్రమ్ముసమ్మాళి♦గలను జిమ్మి
చే నున్ననున్నని ♦ చికిలిపైఁడి మొలాము
చికటారి నుడిగమ్ము ♦ చేతి కొసఁగి
మ్రోలఁ జిత్తరుపటం♦బునఁ బొల్చు శ్రీరాము
చరణాబ్జములకు నం♦జలి ఘటించి
బాలీసుబటువులు ♦ పక్కదిళ్లను మేలు
కట్టుపూజల్లులఁ ♦ గలయఁ జూచి

తే. గీ. స్తోమముగ పైఁడిపావడల్ ♦ చామరమ్ము
లాడ జిగినింపు రతనంపు ♦ టరిదికట్టు
గద్దెపై నంత ముద్దుల♦ళ్ఖారి విభుండు
నిండుకొలువుండెఁ గన్నుల♦పండు వమర.

శా. ఆరీతిన్ సభ ముద్దుళ్ఖారిధరా♦ధ్యక్షుండు కొల్వుండి తా
హేరాళంబుగ నయ్యెడన్ నడుచు సా♦హిత్యప్రసంగంబు గం
భీరప్రౌఢిమ మించ నన్ బిలిచి నె♦మ్మిం బల్కె వీణాకన
ద్గౌరీపాణి సువర్ణ కంకణఝణ♦త్కారానుబంధోక్తులన్.

చ. అనువుగ రుక్మిణీపరిణ♦యంబును మున్ హావణించియార్యు లౌ
ననఁ దనియించినావు మము ♦ నప్రతిమంబుగ నవ్యకావ్యమిం
పున రచియించుమీ సొగసు ♦ పోఁడిమి మీఱఁగ సత్యభామసాం
త్వన మనఁ గప్పురంపుచలు♦వన్ గెలువన్ దిరుకామసత్కవీ.

కం. కాకులవలె నిందింటను
కాకవు లున్నారు హంస ◆ కైవడి భువిలో
శ్రీకామ నీకెఱఁగరా!
యేకడ నుడి పాలు నీరు ◆ నేర్పఱుపంగన్.

కం. ఏభాష నైనఁ గృతిపతి
శోభనములఁ జెందు నీదు ◆ సూక్తులవలనన్
సౌభాగ్య మసదృశము గా
రీభవకరుణానిధీ ◆ శ్రీకామేశా.

వ. అనిన విని తదాజ్ఞానుమతి నే నంగీకరించిన నతండు సబహుమానంబుగాఁ గర్పూరతాంబూల కనక చేల కమనీయ రత్నాభరణాస్త్రోక గ్రామప్రదానంబుల నానందంబు నొందంబునఁ గ్రందుకొన నొనరించినః

తే. గీ. తనదు దక్షిణ నాయక ◆ త్వమున కుచిత
మగను ముద్దళఘురిశౌరి ◆ ముదము మీఱ
నాటి రుక్మిణీపరిణయం ◆ బందుకతనఁ
దా నిపుడు సత్యభామసాం ◆ త్వనముఁ గోరె.

కం. అదితిశిబలె గ్రంథిభామణ
మొదవింతు బుధాళి కనుచు ◆ నొగి శ్రీపతి నె
మ్మది ముద్దళఘురి యనఁ దగి
సదయత మఱి సత్యభామ ◆ సాంత్వన మెంచన్.

వ. అనుచు ననుచు వేడుక నతని యింగితం బెఱింగి సంగరాంగణాభంగుర నిజ విజయరమా సామాంగల్యసంధాయకు, నపారకృపారస పోషిత కవిగాయకు, నాశ్రిత జనాభిమతార్థదాయకు, ముగ్ధవధూకుసుమ నాయకు, ముద్దళఘురి భూనాయకుఁ, గృతినాయకుం జేసి నే నేర్చినవగ నచ్చెడి దీప్తి తేర్చినపన్నిటిసాటి తేటమాటలు చేర్చి కుపితనాయికా సాంత్వన పర గోపాలకానల్పకల్పమంజరీసంజనీ జృంభమాణసౌరభమ్ము విధమ్మున దినవిగమ సమయ [1]...నిన[2]...విషజాలపటలలోలుర[3]...ద్విధ్వంకుర పరిగళదమృత

..1, 2, 3 గ్రంథపాతములు.

బిందుబృందంబునందంబునఁ గంజభవహృదయ రంజన పురుషాయిత పరవశ సరస్వతీ కుచహస్త విన్యస్త నిస్తుల జాతిసుమరీతి శృంగారరసతరంగితాంతరంగ కనదనంగ కర్ణరసాయన రతికృత రతికూజితంబు నోజ నే రచియించు సత్య భామాసాంత్వనం బనుకృతి నతి చమత్కృతిం బెరయు సరసవచో మాల్యంబు సాఫల్యంబు నందఁ జిందు మకరందపూరం బగుతదీయ వంశావతారం బభివర్ణించెద.

సీ. వనజసంభవముఖ♦వద్భవామరకోటి
కోటీరమణులతోఁ ♦ బోటి మీఱి
జహ్నుకన్యామణీ ♦ సలిలనిర్ఝరజాత
జాతరూపాంభోజ ♦ సమితిఁ గేరి
నీలాభిధానవ ♦ద్బాలామణీహారి
హారిద్రవరదీప్తి ♦ యనఁగఁ జీఱి
బ్రహ్మర్షిపూజన ♦ పరిమళపారమ్య
రమ్యసౌగంధిక ♦ ప్రభలఁ జేరి

తే. గీ. రహిఁ జెలఁగుసారరుచి పూర♦రత్నహార
సహితవక్షోజ కాంతన్య♦సమానగణ్య
నవనవారుణ్యనటి తాబ్ధి♦నందనార
సారసంబు ముకుందాంఘ్రి ♦ సారసంబు.

తే. గీ. దాన నొకజాతి జనియించి ♦ తనర నాత్మ
వాసనలు ఘుమ్ముమన శుద్ధ♦భావ మమర
నందుఁ దాఁ జెంది యుదయంబు ♦ నందె జగతి
ధీప్రభాగప్రభుండు నా♦గ ప్రభుండు.

కం. ఆనాగవిభుఁడు గంగా
స్నానము గావించి విశ్వ♦నాథునికృప యెం
తేని తగ విశ్వనాథ
క్ష్మానాథునిఁ గాంచె వేదు♦కలు నలు వొందన్.

ఉ. నాగవిభుండు పాదభజ♦నంబుననే కడు ధన్యుఁ డంచు నో
బాగుగ విశ్వనాథుఁడు కృ♦పాపరిపూర్ణ ఫలం బొసంగె నా
రా గణియించుచుండె నుద♦రంబునఁ దోఁచెను తోఁచి క్రమ్మరన్
దాఁ గటకస్థితిం దనరె♦ధాత్రి శివోన్నతి చిత్ర మెన్నఁగన్.

కం. ఆవిశ్వనాథుఁ డార్యో
ద్భావిత చారిత్రుఁ డగుచు ♦ ధనదసుహృత్తా
సేవధియై హితసుధియై
జైవాతృకమాళి యనఁగ ♦ జగతిఁ జెలఁగెన్.

మ. ప్రబలారాతి కుమారకోటి ప్రతిబిం♦బంబుల్ నిజచ్ఛాయతో
నిబిడంబై కనుపట్ట సంగరమహిన్ ♦ శ్రీవిశ్వనాథేంద్ర బా
హా బలప్రోద్ధత ఖడ్గపుత్రితయుక్తై ♦ యొప్పారెఁ బ్రాయంబునన్
సొబగౌ నచ్చరనిచ్చ పెండ్లికొడుకున్ ♦ జాలాలి చందంబునన్.

సీ. కామునిరూపు భం♦గముఁ జెందె నెవ్వాని
కడకంటిచూపునఁ ♦ గ్రిందుకొనఁగ
వంశంబు దెరలెను ♦ వసుధలో నెవ్వాని
చండరసోన్నతి ♦ మెండుకొనఁగ
దండ భృద్వృత్తంబు ♦ తరిద్రుంగె నెవ్వాని
పటుపదాతి స్ఫూర్తి ♦ పరిఢవిల్ల
అవనికుంతలము చి♦క్కు వడియె నెవ్వాని
చేకత్తి యొక యింత ♦ చిందు ద్రొక్క
తే. గీ. నతఁడు భువి రాజశేఖరుం ♦ డఖిలబుధజ
నాభిమతదాత యీశ్వరుం ♦ డమితభూతి
ఘనుఁడు నయజ్ఞరక్షకుఁ ♦ డనఁగ బళిరె
తనరునాగయ విశ్వనా♦థప్రభుండు.

ఉ. సాగర మోర్తయుక్ బల ర♦జంబున నింకు శిరంబు లూచుఁ బ్రా
గ్భాగివరుండు ఘోటఖుర♦కోటివిఘట్టన దుందుభిధ్వనిన్

వేగ వియత్తలం బదరి ♦ విచ్చు నటన్న జగత్త్రియంబునన్
నాగయవిశ్వనాథ నర♦నాథుని శౌర్య మవార్య మెన్నఁగన్.

ఉ. డెబ్బదిరెండురాజులఁ గ♦డిందితనంబునఁ గొట్టి పోరిలో
డెబ్బదిరెండుగెల్పులు వ♦డిం గయికొంచు సమగ్రకీర్తి చే
నుబ్బుచు విశ్వనాథవసు♦ధోత్పలబాంధవుఁ డొప్పె నారుహ
న్నిబ్బరగండఁ డంచుఁ దను ♦ నిద్ధర నందఱు ♦ సన్నుతింపఁగన్.

శా. విద్యారణ్య తపోవిపాకవిభవా♦విర్భూత సింహాసన
ప్రోద్యద్దుర్గను భార్గవిన్ విజయ లీ♦లోన్నిద్ర భద్రాద్రినా
హృద్యప్రక్రియ నింటఁ జేర్చుకరణిన్ ♦ శ్రీవిశ్వనాథుండు చం
చద్యోగంబునఁ జెందెఁ దత్కరుణ హెం♦చన్ శాశ్వతైశ్వర్యముల్.

కం. ఆవిశ్వనాథనృపతికి
శ్రీవీరాజమకుఁ బెద్ద♦కృష్ణనృపాలుం
డావిర్భవించెఁ ద్రిభువన
కోవిద సంస్తూయమాన ♦ గుణమణిఖనియై.

మ. జగతిన్ నాగయ విశ్వనాథుపెద కృ♦ష్ణక్షోణి పాలాసిప
న్నగదష్టాహిత దుష్టమోధు లమృతాం♦ధఃప్రక్రియన్ మించి వా
సిగ నస్వప్నతఁ గాంచి యంత విగత♦క్ష్వేళాతిరేకాత్ములై
ఖగవాహప్రతిమాను లైరి యిల స్వ♦ర్గంబందుఁ జిత్రంబుగన్.

సీ. ధర భోజజాతోర్జి♦త కళాస్థితి వహించి
లలిత సత్యాలాప♦కలన గాంచి
ఋక్షభవోన్మేష ♦ ఋజుకీర్తిఁ జెలు వొంది
భద్రాతిశయ లీలఁ ♦ బ్రాభిఁ జెంది
యలరుసుదంతాల♦య వసతి రాణించి
సూర్యాత్మభూమోద♦చర్య నించి
మిత్రవిందాధిక ♦ మృదు భావమునఁ బొంగి
లక్షణోదార లీ♦లలఁ జెలంగి

తే. గీ. యరుదుమీఱంగ నరిదియై ♦ యగదుఁ డగుచు
మఱియు నబలానురంజన♦మహిమఁ జెంది
యెంతయుఁ జెలంగె నభినవ♦కృష్ణుఁ డనఁగ
విశ్వనాథేంద్రు పెదకృష్ణ ♦ విభువరుండు.

ఉ. ఆపెదకృష్ణ భూవర కు♦లాగ్రణికిన్ జనియించె సంతత
ప్రీతకీర్తిహారి సుకృ♦తానుగతైక సతీవిహారి త
ద్భూపవతంసముక్త పరి♦పోషణతోషిత శేషభోగి వా
ణీపతి పెద్ద వీరధర♦ణీపతి కోపతిరస్కృతారియై.

సీ. ఆహవధరణియం ♦ దతిరౌద్రగతి మించి
దక్షారిశీర్షని♦ర్దళనఁ జేసి
వితతజడిమఁ దాల్చు♦విద్వేషి రాజమం
డలము పదాతిఘ♦ట్టనలఁ జదిపి
పటుమహోదంతాను ♦ బంధంబు వీడంగ
నను హ్రాదినానా♦హతి యొనర్చి
చిత్రంబుగను వినా♦సికమహావిధము దోఁప
[1]విమతవివాణిని ♦ విస్తరించి

తే. గీ. వితతవిశిఖాప్తి కాలికా♦విలసనంబు
బహుళకరావాప్తి యనఁ జాలఁ ♦ బరిఢవిల్లఁ
గీర్తి చేకొనె [2]నుద్దండ♦మూర్తి కృష్ణ
విభునివీరుండు రెండవ ♦ వీరుఁ డనఁగ.

మ. అదనన్ శ్రీపెదవీరశౌరియరియా♦హా కారలోనుండ నిం
డుదయ న్మోహపురాణి తా సవతి బో♦టుల్ చూడ నీకొంకు లా
పెదవీరాతనియించు వా రని రతా♦ప్తిన్ దృప్తి చేకూర్చె నా
నదరెన్ గుండియ వాని కవ్విభుని పే♦రై యానుడే తోఁచెనో?

కం. ఆవీరవిభుఁడు తిరుమల
దేవీరమణీయలీలఁ ♦ దేలుచు విశ్వో

పా. 1. విమతవాజిష్కృతి. పా. 2. నసదృశస్ఫూర్తి.

ర్వవిభుఁ గుమార కృష్ణ
క్ష్మావరుఁ గస్తూరిరంగ ♦ జనపతిఁ గాంచెన్.

ఉ. విస్సధరావరుండు పెద♦వీరనృపాలతనూభవుండు తే
జస్సమదత్వరాతిశయ♦శాంత పయోజభవాండ మండలాం
తస్సదృఢాంధకారత గ♦నంబడ వేదపుగట్టి వెన్నుపై
నుస్సు రటంచు వైరినృపు ♦ లుండక మ్రొక్కిరి లుప్తగర్వులై.

శా. ఆవిస్సక్షితి పాలవంశమణిబా♦హాలక్ష్యకౌక్షేయకా
గ్రావిర్భూత సమగ్రకంపమున నా♦హావే డిడాల్గుండె యెం
తేవేగంబునఁ జంచలించె మఱిదా♦నిన్ సర్వగీర్వాణ కాం
తావక్షోరుహహారముల్ కడుఁ దనం♦తన్ గంప మందెన్ రహిన్.

ఉ. ఆనరనాథుతమ్ముఁడు ర♦ణాంగణతుంగతురంగ ధాటికా
నూనఖురానవద్యనళ♦నోద్యదతిద్యుపరాగ యోగస
ద్యోనిబిడైకకర్దమ మ♦హాంబుధి యల్లకుమారకృష్ణభూ
జాని చెలంగె నౌ నిజభు♦జానిభృతప్రబలప్రతాపుఁడై.

మ. సమరప్రాంగణసీమ వీరవిభుకృ♦ష్ణక్ష్మాపబాహాగ్రదు
ర్దమకౌక్షేయక విక్షతారి నృప వ♦త్సస్ఫారరక్తావవి
క్తమహీకర్దమయుక్తి భిన్నకరి♦ముక్తారేఖికల్ కీర్తిస
స్యము దోఁపన్ వెదఁబెట్టు కైవడిని ♦ నిచ్చల్ పొల్చు శుభ్రాకృతిన్.

సీ. దురుసుమన్నీల కీ♦ర్తుల పేరిటివెడంద
గట్టుమీగడచట్లు ♦ గొట్టికొట్టి
పెరరాచపూప గు♦బ్బెతల సేరింటిప్రో
యాంధ్రమానము కొల్ల ♦ లాడియాడి
పరమహీపతి జయేం♦దిర చంటి పేరింటి
ధరణీధరము కేలఁ ♦ దాల్చి తాల్చి
దూబరి పెనుదాయ♦నైబు పేరిటిగట్టు
చిల్వమో [1]మదుముక ♦ చీల్చిచీల్చి

పా. 1. మెముకల.

తే. గీ. పంపులకు రానిదొర ప్రతా♦పంపు కెంపు
మెఱుఁగు పేరిట కార్చిచ్చు ♦ మిన్నిగిమిన్నిగి
వెలసె నీరీతిఁ గృష్ణభూ♦లలఁ జెలంగి
యుద్ధజయహారి వీరయ♦కృష్ణశౌరి.

చ. అలరుకుమారకృష్ణ మహి♦పానుజుఁ డాహవసవ్యసాచి య
త్యలఘు యశోవిశోభి హరి♦దంతరసంతమసాచిమర్ద లి
ర్దళనఘన ప్రతాపుఁడు వ♦దాన్యకులాగ్రణి సజ్జనావనా
కలితగుణాలవాలుఁ డగు ♦ కస్తురి రంగనృపాలుఁ డిమ్మహిన్.

కం. ఆవిస్న భూపతివలన
నావిర్భావంబుఁ జెంది ♦ యఖిలప్రభుసం
భావిత నిజవిజయ ప్ర
స్తావుఁడు శ్రీ ముద్దుకృష్ణ ♦ జనపతి వెలసెన్.

సీ. జన్యోర్వి విమతకుం♦జరతాడన మొనర్చి
యసమాన బలసహా♦యతఁ దనర్చి
రిపువక్షకంఠసి♦ చ్ఛేదం బమర గిట్టి
పరభోగిశీర్షముల్ ♦ పగుల మెట్టి
యహితోగ్రసేనోద్భ♦వాహూతిఁ గుదియించి
స్ఫుటయశోదానంద ♦ ఘటన గాంచి
తనర మందారాహ్వ♦తని చాలనుప్పొంగి
ప్రబల సత్యాలాప♦రస [1]మెఱింగి

తే. గీ. చక్రిధర శృంగపద్మాళి♦శయము మీఱ
శిష్టజనరక్షణము దుష్ట♦శిక్షణంబు
నతిశయిల నవ్యగోపాలుఁ ♦ డనఁగ వెలసె
విస్నవిభు ముద్దుకృష్ణ భూ♦విభువరుండు.

చ. నలువ్రగ ముద్దుకృష్ణ నర♦నాథశిఖామణి గాంచె వేడ్కతో
నిలకయి చంద్రసూర్యు లుద♦యించిరొకో యని లోకు లెన్న ని

పా. 1. మెఱసి.

ప్రథమాశ్వాసము.

శ్చలగతి ముద్దువీరనృప • చంద్రుని శాశ్వతకీర్తిసాంద్రుని
ర్మలతరధీరతావిజిత • మందరు నిర్మలభూపురందరున్.

కం. ఆముద్దువీరనరపతి
భూమండల మేలెఁ గమఠ • భుజగవిభు కిరి
గ్రామణ్యష్టదిశాకరి
సామాజిక [1]సార్వభౌమ • సారోన్నతుఁడై.

సీ. జాతిమాలిన యవ్వ • సంతుండు వివరింప
సాటియే సౌందర్య • సారమునను
రీతిమాలిన యల్ల • జాతరూపనగంబు
సాటియే యనుపమ • స్థైర్యమునను
నడకమాలిన యల్ల • నందన వనశాఖి
సాటియే నిర్నిద్ర • చారుకీర్తిఁ
జెలిమిమాలినయట్టి • [2]తోలుకరి క్రొమ్మొగుల్
సాటియే సతతవి • శ్రాణమునను
తే. గీ. ననుచుఁ దను జను లందఱు • నభినుతింపఁ
దనరె దుర్దాంత సామంత • ధరణికాంత
సంతమసశాంతి పటుధామ • చండధామ
విదితజయహారి శ్రీముద్దు • వీరశౌరి.

చ. అనికయి వచ్చి క్రోధరస • మానినడాలున నేలుశాత్రవా
ననములు పద్మముల్ దనరు • నవ్యకిరీటమణుల్ పరాగముల్
గొనబుగ వెల్వడం దనదు • కోటిమరందరసంబు ముద్దుకృ
ష్ణనృపతిముద్దువీరనర • నాథుని ఖడ్గమిళింద శేఖరున్.

చ. అలనరనాథుతమ్ముఁ డఖి • లారిభయంకరచారుమూర్తి య
త్యలఘుశుభానువర్తి ధవ • ళాంబుజ కార్తికచంద్రచంద్రికా
విలసనభవ్యకీర్తి గుణ • విశ్రుతి నేడవచక్రవర్తి వ
ర్తిలె నిల నిర్మలప్రభువ • రేణ్యుఁడు సత్కవిలోకగణ్యుఁడై.

పా. 1. సారబాహు. పా. 2. తోలుకారు.

పరిబలుసుఖముల వేంకట♦భర్త నిండు
వేడ్కలు చెలంగఁ దిరుమల♦విభుఁ డనంగ.

సీ. ఆర్యానుమోదన♦ప్రౌఢరీతి వహించి
యమరుసంపద హెచ్చు♦కొమరుఁ బూని
పరమహీభృద్భేద♦పటుశక్తి భరియించి
పరిథితసుబ్రహ్మణ్య♦భావ మంది
తతమహాసేనాభి♦ధానసంగతిఁ గాంచి
బహుళాత్మజస్ఫూర్తిఁ ♦ బరిఢవిల్లి
తారకజయలీల ♦ ధారుణి వెలయించి
శూరపద్మనియతి ♦ జూరలాడి

తే. గీ. వాసవాపత్య వరశ్రేయ♦భాసురాంగ
పటిమవల్లీలసద్వృత్తిఁ ♦ బరిబలుకతనఁ
దిరుమలేందుఁడు కొమరుని♦తీరుఁ జెందె
పరమశివమూర్తి కరుణచేఁ ♦ బడసెఁ గీర్తి.

సీ. హరిణాక్షులను గూడ ♦ నతనులీలల మించె
క్షితి వసంతోత్సవం ♦ బతిశయిల్ల
నరిభేదనస్ఫూర్తి ♦ సురత్రాణ డన రహించె
విజయదుర్గార్చనా♦విభవ మెసఁగ
నుడిరాజనారాయ♦ణుఁ డనుపేరు వహించె
లక్ష్మీవిలాసలీ♦లలు చెలంగ
శరభాతిశయగతిఁ ♦ జాలఁ గీర్తి వహించె
వితతసింహాసన♦స్థితి పొసంగ

తే. గీ. ననుచు జను లెల్ల బొగడఁ దా ♦ నతిశయిల్లెఁ
జారుతర నిత్యశోభన♦సమయమిళిత
కవి బుధవతంస వైణిక ♦ గాయకోక్తి
తతనిజాస్థాని తిరుమల♦ధరణిజాని.

సీ. పడియపట్ల నడంగు♦పగరాకుమారులఁ
జెలఁగి కొమ్మునఁ జీల్చి ♦ చిమ్ము ఘోణి
పనులఁ గ్రుమ్మరుగొంటు♦పగకందుమన్నీలఁ
దఱిమి వెన్నాడు వే♦దండసమితి
బిలమధ్యమున డాఁగు♦పెరవజీరుల గిట్టి
కవలించు నిట్టూర్పు♦కాఁకఁ జిల్వ
కెలనఁ జరించుమొ♦క్కలిగడిరాజులఁ
జెఱ నుంచు గుహాలలో ♦ శిఖరికులము
తే. గీ. [1]తెలుచు వెలుపడఁ గమఠంబు ♦ నెలవు సొచ్చి
వారి వెడలింపఁ బో నంత ♦ వసుధఁ దాల్చి
తమశ్రిమము దీర్చుతిరుమల♦ధరణినాథ
మణికిఁ బ్రత్యుపకృతి సేయ ♦ మనసుఁ బూని.

కం. అలశ్రీ తిరుమలనాథుం
డలమేలమయందుఁ గాంచె ♦ ననఘపవిత్రో
జ్జ్వలవిభవసాంద్ర కీర్తులు
వెలయంగఁ గుమారముద్దు♦వీరనరేంద్రున్.

చ. భువిఁ జినముద్దువీరనృప♦పుంగవపాణికృపాణభిన్నశా
త్రవనృపదేహశోణితప♦రంపర యింపులు గుల్కె నూత్నవీ
రవరణవేళ నెంతయు సు♦రప్రమదాతతి యామతింపును
త్సవము ఘటిల్లఁ జెల్లుగను ♦ చల్లిన చెంద్రిపుజల్లుకై వడిన్.

సీ. [2]వలిగట్టు వెలిపెట్టు ♦ కళలుట్టు నెలగుట్టు
[3]వేగంటిదారచెట్టు ♦ వెండిగట్టు
వినుజూలునినురాలు♦నును [4]చాలుగనుమేలు
నలువబాబాలు క్రొ♦న్ననలచాలు

పా. 1. తెలుపొలుత దంభకమఠంబు ♦ నెలవు సొచ్చి. పా. 2 వలిమెట్టు తెలిబట్టు. (పా. 2. మలిమెట్టు వెలిబట్టు). పా. 3. వెలగట్టివారచెట్టు. పా. 4. [illegible]ల.

జిగిమీఱు తొగసోరు ♦ మగరారుటపుపేరు
తనుకుమొత్తపుఁబేరు ♦ తమ్మిపేరు
విలసిల్లునవరెల్లు ♦ తెలివల్లుకొనుజల్లు
లరదిగంబురజల్లు ♦ నురుగు[1]విల్లు
తే. గీ. నెల్లపుడు నుల్లమునఁ జాలఁ ♦ దల్లడిల్ల
నల్లనల్లన మల్లాడి ♦ యుల్లసిల్లు
తిరుమల[2]ధరేంద్రు వీరధా ♦ త్రీపచంద్రు
కీర్తి జగతిని ననుపమ ♦ స్ఫూర్తి మెఱయ.

కం. క్షమ వీరేంద్రుఁడు మీనా
క్షమ నలలింగాంబ నాజ ♦ మాంభోజాతా
క్షి మఱియును మధురనాయిక
నమలమతిం బెండ్లియాడె ♦ ననుపమలీలన్.

తే. గీ. అట్లు మీనాక్షమ యయారె ♦ యాస లెంచి
స్వామితో విగ్రహముఁ జేయఁ ♦ జనక కఠిన
చాపలత డించి యశ్రాంత ♦ సమరసత్త్వ
పటిమ మధురాపురిని వీర ♦ పత్ని యయ్యె.

సీ. క్షితి యవిరతరజ ♦ స్కృతఁ గాంచి కోరనా
భర్తనెంతయుఁ గ్రిందు ♦ పడఁగఁజేసె
లచ్చి యం చనఁ జంచ ♦ లయె ఘనత నెనంగు
నేలినవానిఱొ ♦ మ్మెక్కి నిలిచె
సతియె తాఁ బార్వతి ♦ శంకరుం డగువాని
నాత్మేశుఁ గదిసి మా ♦ ఱాడఁదొడఁగె
పతిదేవతయె తాను ♦ బాష దా తగువాని
ప్రాణనాయకుని నో ♦ రదుముకొనియె
తే. గీ. నని కువృత్తియును భృగుక ♦ లనయుఁ జండి
తయును వ్యాహారరీతిఁ జెం ♦ దకయ వసుమ

---

౧. 1. వెల్లు. పా. 2 నరేంద్రు.

తెయు జగన్మాత గౌరి వా♦గ్దేవి యనఁగ
రంగలరె సద్గుణాలంబ ♦ లింగమాంబ.

ఉ. నిరుపమభర్తృభక్తి ధర♦ణిం బొగడొందెడునాజమాంబకున్
సరి యనవచ్చు నెంతయును ♦ జాహ్నవి వెల్వలఁబాఱు కోషధీ
వరకలనాంతజాడ్యవిష♦వర్తను భర్తను ధూర్తమాళి యం
చరయుచు సారెకున్ మొరసి ♦ యాదల[1]మెట్టక యున్న నెన్నఁగన్

కం. లలితహరిభాషణ కుతూ
హలవిజయ[2]యశస్సమంచి♦తాత్మయునై తాఁ
గలితసుభద్రాభిధయై
యలరారున్ మధురనాయి♦కాంబ గణింపన్.

సీ. తిరుమలమేదినీ♦వరముద్దుపీరధ
రాధినాథుండు బిరా♦నాకమాంబ
యం దలచొక్కనా♦థావనీపాలు లిం
గాంబికయందు ము♦ద్దళఘుకేంద్రు
నాజమాంబికయందు ♦ నచ్యుతేంద్రుని చిన్న
యచ్యుతు మధురనా♦యకమయందు
నారసింహాక్షమా♦నాథశిఖామణి
నెన లేనివేడుకల్ ♦ హెచ్చిలంగఁ

తే. గీ. గాంచె నెంతయుఁ గల్పద్రు♦పంచకంబుఁ
బాలమున్నిటిచేఁ దానఁ ♦ బ్రథితదాన
[3]వర్తనంబును కీర్తిని♦స్ఫూర్తి మెఱయ
సరససుమనోమనోవిలా♦సంబు మెఱయ.

మ. వెలయున్ వారల కగ్రజుండు సుకృతా♦విర్భూతబోధుండు ని
ర్జితానేకవిరోధియూథుఁ డహీవ♦ర్యస్తుత్యమేధుండు సం
జ్వలితాబింధనగంధవాహసఖది♦వ్యద్భవ్యతేజోవితా
నలసద్గంధుఁడు చొక్కనాథధరణీ♦నాథుండు భాగ్యోన్నతిన్.

పా. 1. మొల్లక. పా. 2. వచస్స.
పా. 3. వర్తనము వితతవి♦స్ఫూర్తి నెఱయ.

సీ. అలవనీపకు లెల్ల ♦ నవనీపకుల మైరి
యెవ్వాని పటుదయా♦దృష్టివలన
వెస సుధాశులునైత ♦ మసుధాశులే మైరి
యెవ్వాని ద్విజకోటి♦యిజ్యవలన
క్షితిని తిలసమాను ♦ లతిలసమానులై
రెవ్వాని తోడవుల♦యీగివలన
నారార చలధీరు ♦ లచలధీరులు నయి
రెవ్వాని పదవంద♦నేచ్ఛవలన
తే. గీ. రాజమాతుృండె యతఁడు దు♦ర్వారచారి
వైరినాసీరభటవార♦ఘోరహీర
వారినారాచచాపవి♦స్ఫారపూర
సాధుజయహారి శ్రీ చొక్క♦నాథశౌరి.

ఉ. చందనచంద్రకేతకులు ♦ సారెకుఁ బోరునకై యెదిర్చి నె
న్నం దగుచొక్కనాథనర♦నాథునికీర్తి యహీనతఁ రహిఁ
జందనవాటిఁ జుట్టుకొనఁ ♦ జందురుచిం గబళింపఁ గేతకీ
బృందము మెట్టఁగా సెలవు♦పెట్టును కొండఱు చిల్వజోదులన్.

సీ. చోళంబు పగల నా♦ఖీలకరామర్ద
గాఢాగ్నిశిఖరీతి ♦ యాక్షిపఱచి
మత్స్యంబు సుడివడ ♦ మందువేసవిపూట
గాటంపువేఁ డెండ♦కడఁక నెరపి
సింధువు శోషింప ♦ సీమారవద్ఘోర
బాడబజ్వాలదర్పి ♦ పటిమఁ జేర్చి
వంగంబు పైపైఁ గ♦రంగ బంధురగంధ
వాహబాంధవకేల♦వైపు చూపి
తే. గీ. పంపులకు రాక దొరలు గ♦ర్వింపఁ గిమక
వివిధదేశంబులను దండు ♦ విడియునపుడు
తనరుపీయరచొక్కనా♦థక్షితీంద్రు
చంద్రహాసనటద్దామ♦చండిమంబు.

మ. నెల నానాఁటఁ గృశించు హెచ్చి ఘనుఁ డం◆దే నిచ్చ ఘర్షించి ర
వ్వలఁ దేలుఁ జలరాశి పూరి గ్రసియిం◆పు న్వేల్పు లెల్లన్ వెయ్యిత్రోఁ
బెలుచన్ లోఁగె దధీచి తూఁగె శిబి యు◆గ్వి స్వర్గ సింహాద్రియున్
నలు వొందన్ రహిఁ జొక్కనాథవిభుదా◆నస్ఫూర్తి వరిగ్రహింపఁగన్.

సీ. తళుకుఁగ్రొమ్మెఱుఁగులు ◆ తెలుపుమాంప నని చిల్వ
వారి శంభు పరిణాంబు ◆ వెరుగు మున్న
జంభారి దంభోళి ◆ సంధించె నని గిరుల్
మున్నిటిసీటిలోన ◆ మునిఁగి యుండు
వనశిఖి గనిపించె ◆ నని వచ్చి గిరులు
హరిదీశపురసీమ ◆ లాశ్రయించు
బలువేఁడి యిదె వచ్చెఁ ◆ బై నంచుఁ బ్రాంతి
యడవి జొంకిమ్మగు ◆ నాతె నసించు

తే. గీ. గనఁబడు నిజప్రతాపంబు ◆ కేతనవ్వొంది
దంభకమఠంబు మోవఁగ ◆ నెంగె బహుళ
ఖండ మగుధాత్రిఁ దాల్చి స◆ర్వంసహేళ
నవ్యగుణహారి శ్రీచొక్క ◆ నాథశౌరి.

శా. ఆధాత్రీరమణానుజుం డఖిలవి◆ద్యాకాంతుఁ డావ్యక్తసద్
మేధావంతుఁ డహార్యధైర్యుఁ డతిగం◆భీరస్వభావుం డుది
గ్వ్యాప్తప్రశస్తచారుకీర్తి యతులో◆ర్వీమండలాఖండలాం
భోధిక్షోభణరామచంద్రుఁడు తగున్ ◆ ముద్దళ్ళరిందుప్రసిద్ధిన్.

సీ. ఇనకాంతమయములు ◆ లయ్యె విరోధిమస్తంబు
లేమహోన్నతుమహో◆ వైభవముగ యా
మణు లయ్యెఁ బరవీర◆మహిళాకసీనిక
లేనమోజ్జ్వలుకీర్తి ◆ గాన మెసఁగ
నూఁదంటురా లయ్యె ◆ సూరారిమకుటంబు
లేమహీపతిలోహ◆ హేతియుదురఁ

గరక లయ్యె నరాతి♦కరికుంభరత్నంబు
లేనరేశ్వరుఁ డంప♦వాన గురియ

తే. గీ. ఘనుఁ డితం డని మొనసిన♦కాందిశీక
పారశీక శకాంగ బ♦ర్బర కళింగ
వంగ బంగాళ చోళ నే♦పాళభయద
ఘనవిజయధాటి ముద్దుల♦ళ్ఘరికిరీటి.

సీ. ఏమహీపతిచేతి♦యెకటారిచిల్వకు
బదనిక లరివీర♦వదనతృణము
లేధురంధరుబలాం♦భోధికిఁ జెలియలి
కట్ట దాయలు మెట్టు♦పుట్టమెట్ట
యేధన్యుకోపవ♦హ్నికిని తాపస్తంభ
ముద్ర వైరులకేలు♦మోడ్పుసరవి
యేరాజుహయధూళి♦నీరదాళికిఁ దోలు
గాలి ధావదరాతి♦పాళియార్పు

తే. గీ. జగతిఁ దగు నాతఁ డురురణాం♦చద్భటప్ర
పంచసమధికవంచనో♦దంచితాత్మ
పంచతిరువడిరాజన♦ష్టాంగహరణ
కదనపరిపాటి ముద్దుల♦ళ్ఘరికిరీటి.

సీ. నలుఁడు సారతరసౌం♦దర్యవిభ్రమమున
ననలుఁడు తేజోమ♦హత్త్వమునను
భవుఁడు నితాంతసం♦స్తవనీయకీర్తిని
నభవుఁడు దీర్ఘాయు♦రతిశయమున
నిలుఁడు నిరుపమావ♦నీభరణంబున
ననిలుఁడు పటుబల♦ప్రౌఢిలీల
గదుఁడు బంధురతర♦గాంధర్వకళయందు
నగదుఁ డుదారభో♦గాప్తివలన

తే. గీ. నౌర ఘనుఁ డనఁ దగు జపా♦టీరశాటి
కాత్తటనటత్కరటిలోక ♦ కర్ణయుగళ
దళనపటుతర ధణాధణాం♦ధణనినాద
కటుపటహాకోటి ముద్దుల♦ఘ్మరికిరీటి.

శా. స్ఫారవ్యాఘ్రభవముద్దులఘ్మరిన్నృప ♦ ప్రోద్ఘస్ఫురద్బాహులగం
దారాసిక్షతవైరివీరు లవనిన్ ♦ భీతిం గరివ్రాత్రిశులం
శాకేఘుం దగఁ దూత్రి పచ్చికలబై ♦టం బొత్రి రాఁజూచుచురాఁ
మాచుం దుండముపాలుపచ్చి కనితో♦ట్తోనవ్వ భిల్లాంగనల్.

సీ. వేకుచేసి యొసంగు ♦ విబుధోపవనశాఖి
తనవేలఁ గాచిన ♦ వనధి యొసఁగుఁ
గాసు గైకొని యిచ్చుఁ ♦ గమలినీపతిపట్టి
మేఘ ముద్ఘోషించి ♦ మోసి యొసఁగు
దరిఁ బాలు పొమ్మని ♦ సురసురభి యొసంగు
మాపు రేపని యిచ్చు ♦ మరునిమామ
మెచ్చి మీఱ నోసంగు ♦ నెంతయును దహించి
తులఁ దూఁచి యల శిబిం♦దుప్రీం దోసంగు.

తే. గీ. ననుచుఁ దోలుతటిదాతల ♦ నపహసించి
నిత్యవిశ్రాణనస్ఫూర్తి ♦ నెగడ మిగుల
జగతిఁ దగుశాత్రవదురాప♦చాపరోప
కలితజయహారి ముద్దుల♦ఘ్మరిమురారి.

ఉ. శ్రీపతి యల్లముద్దళఘు♦రిప్రభుఁ [1]డయ్యె మహోన్నతుల్ దగన్
భూపతి పాట యంత రహిఁ ♦ బొల్చు కుమన్ భుజసీమఁ దాల్పఁగా
నాపగనంతకన్నఁ బాడ♦వై తగునట్టి తదక్షికోణముల్
వాప్రున్ నెంచి నిల్చు వన♦రాశితనూజ యహంక్రియోన్నతిన్.

మ. జలజాతాసనునఁ బుట్టి రట్టు నతిచాం♦చల్యాయశంబు స్సజన్
మెలఁగం గోరి విశుద్ధవంశమున ల♦క్ష్మీదేవి లక్ష్మీసతీ

పా. 1. నై జనియించితాఁ దగన్.

తిలకంబై జనియించి సుస్థిరగుణా♦ధిక్యంబుఁ జెందం దదా
కలనన్ ముద్దళఘేంద్రుఁ డర్మిలిఁ గనున్ ♦ గార్హస్థ్యధర్మోన్నతుల్.

మ. సరసీజాక్షుఁడు చక్రధారి యయి ని♦చ్చల్ హెచ్చు శ్రీముద్దల
ఘురిశౌరి న్మరుపించు నాత్మజునిలీ♦లన్ శ్రీ యనం బొల్చు బం
గరుసామ్మె యది రుక్మిణీత్వము తగం♦గా ధారుణిన్ రుక్మిణీ
హరిణీలోచన వన్నెఁ గాంచెను సము♦ద్యల్లోకముఖ్యస్థితిన్.

మ. అనఘుం డై నకుమారుఁ గాంచి శుభవి♦ద్యామూర్తి యూ నన్నకీ
ర్తిని నల్వొంది రమావిలాస మమరన్♦రీతిన్ విజృంభించి చ
ల్లనిలేఁజూపుల నందఱు న్మనుచులీ♦లం బొల్చె నాథ్యత్వ మా
నన ముద్దఘురిరాజమౌళిసతి మీ♦నాక్ష్యంబ భాగ్యోన్నతిన్.

ఉ. ఆనృపచంద్రుతమ్ముఁ డని♦శార్చితనీలగళుండు సర్వవి
ద్యానిపుణుండు ధన్యుఁడు వ♦దాన్యశిఖామణి దివ్యకీర్తికాం
తానవమన్మథుండు కవి♦తాచతురుండు చెలంగు జన్యసీ
మానటితోరుశౌర్యఖని ♦ యచ్యుతశౌరి యశోవిహారియై.

సీ. ఉగ్గుఁ బెట్టకమున్న ♦ యుదయించె నాశ్రిత
జనులపై నాసక్తి ♦ శంభుభక్తి
మాట నేరకమున్న ♦ [illegible] సత్యంబు
గురు నైన ధర్మాను♦కూలబుద్ధి
¹మృదువు వెలుంగకమున్న ♦ పొడచెను సాహిత్య
ఖేలనంబు కవీంద్ర♦లాలనంబు
పాదు కదుమురీతి ♦ పనుపడకయమున్న
పర్ణాశ్రమప్రేమ ♦ వాసిఁ గనియె
తే. గీ. నెంతయును వింత యని ధరా♦కాంతునమితి
సంతతము సంతసమ్మున ♦ సన్నుతింప
వెలయు నిలలోన నసమాన♦విభవ మమర
శుభగుణాస్థాని యచ్యుత♦క్షోణిజాని.

పా. 1. మృదువు నేరకమున్న.

కం. ఒకనాఁడు నాశ్రితులపై
వెకటింపఁడు భ్రాతృభక్తి ♦ వెలయించు ఘనుం
డకలుషహృదయుఁడు సదయుఁడు
సకలజ్ఞుం డచ్యుతుండు ♦ జగతిఁ దలంపన్.

కం. తనరు నలయచ్యుతేంద్రున
కనుజుఁడు కవివచనజాత♦హర్షుండు దళ
ద్వనజదళాక్షుఁడు జనరం
జనమదనుఁడు నారసింహ♦జనపతి జగతిన్.

ఉ. సారనదీతరంగరుచి♦సంఘముల న్నిరసించి మారుతా
హారకులేంద్రసాంద్రకరు♦ణాతిశయంబు హరించి మీఱఁగా
క్షీరపయోనిధిన్ ఖరుచు♦సేయుచు నెంతయుఁ దేజరిల్లె నా
వీరయనారసింహవిభు♦విశ్రుతకీర్తులు ముజ్జగంబునన్.

కం. అనుజన్ముఁ డచ్యుతున కిల
ఘనుఁ డగుముద్దచ్యుతమహి♦కాంతుఁడు వెలయున్
దినకర రజనీకరకాం
తినికరసమభూమకీర్తి♦తేజోనిధియై.

ఉ. బుద్ధులతావు, మేలముల♦ప్రోవు, గొనమ్ముల రేవు, బొంట్లకున్
ముద్దులతావు, చండిదొర♦మూ.కలకున్ బలుగావు, నర్థులా
పెద్దలవేల్పుటావు, చిన♦వీరనృపాలుతపంబులావు, నా
ముద్దులయచ్యుతాధిపుఁడు ♦ మోహన[1]లీలఁ జెలంగు నిమ్మహిన్.

ఉ. అన్నలుఁ దమ్ము లీకరణి ♦ నందఱు నొద్దికయై యశోరమన్
జెన్నువహించి రాముకృప♦చే నుపచేళిమరాజ్యసంపద
భ్యున్నతభోగభాగ్యుఁ డయి ♦ యుర్విని సర్వనృపాలకోటిలో
నెన్నిక కెక్కె ముద్దళఘు♦కేంద్రుఁడు దివ్యమహామహోన్నతిన్.

సీ. ప్రతిమహారాజహ♦ర్మ్యతలేంద్రమణులకు
నహరహంబు తృణగ్రహంబు గలిగ

పా. 1. మూర్తి.

శత్రుపార్థివగేహ♦చిత్రితఫణులకు
వల్మీకగర్భభూ♦వసతి పొసఁగె
రిపుమహీమిహికాంశు♦గృహచకోరికల కం
గారసత్రంబు ల♦వ్వారి యయ్యెఁ
బరిపంథిమనుజేంద్ర♦భవనకేకినులకు
ఘోరకాంతారసం♦చార మొదవె

తే. గీ. విదిత తిరుమలనృపవీర♦విభుకుమార
వీరముద్దళరిప్రభు♦విజయధాటి
కానిరాఘాటచతురంగ♦ఘనచమూస
మూహ మోహో దిశల్ చుట్టు♦ముట్టినపుడు.

సీ. చెంగల్వరాయఁడు ♦ చేరుచుక్క నొసంగ
వలిగట్టు వజ్రమే♦ఖల ఘటింపఁ
గుండలిగ్రామణి ♦ కుబుసంబు నొసగూర్పఁ
గైలాసగిరి రూప♦కటక మిడఁగ
గాంగపూరము హంస♦కములఁ జేర్పఁగఁ బాల
మున్నీరు ముత్యపు♦మురువుఁ జూప
నంబరచరశాఖి ♦ యలరుదండలఁ బూన్ప
వంకచూపరి నెల♦వంక యునుప

తే. గీ. నందఱకు నన్నిరూపులై ♦ యష్టదిగ్వి
జృంభితానేకలీలలై ♦ చెలఁగి జగతి
నెంతయు నటించె ముద్దళ♦రీంద్రచక్ర
వర్తిమూర్ధన్యమంజుల♦కీర్తికన్య.

సీ. కడగట్టువెన్ను చీ♦కటిఁ గొట్టుఁ గాని శ
త్రుగృహాంధకారముల్ ♦ దునుమలేదు
కడలి శోషింపఁ జొ♦ప్పడుఁ గాని పగరాచ
చెలులకన్నీ రాఁకఁ ♦ జేయనేర

దనలత్రియోన్మేష ♦ మణంచుఁ గాని విరోధి
పుర లేర్చుశిఖిఁ గొంచె ♦ పఱచలేదు
రోదసి మెఱయింపు ♦ రుచి నింపుఁ గాని భీ
తవిరోధిదిగ్భ్రాంతి ♦ తరపఁజనదు
తే. గీ. బళిరె యిది వింత యనఁ దగు ♦ బలసమిద్ధ
ఘనసమరబద్ధ వీరకం ♦ కణసమగ్ర
ధీరముద్ఘళరిక్షమా ♦ ధిప కరాగ్ర
మండలాగ్రప్రతాపార్క ♦ మండలంబు.

శా. జాగ్రై యింపుగఁ బల్కుకుల్కునునుపుల్ ♦ జగ్గుల్ తగ న్నిత్యక
ల్యాణస్ఫూర్తి నెసంగఁగా జతులు చా ♦ లా మించి రాణించఁగా
నేణాక్షీతతి ముద్దులల్ఘరిధరి ♦ త్రిశుండు లాలించి తా
వీణావాద్యమునేర్పు మీటువగ నా ♦ వింతం దనంతన్ రహిన్.

సీ. చల్లనిమల్లెపూ ♦ జల్లు లెత్తినభాతి
ననతేనెసోనలు ♦ నునుచుకీర్తిఁ
గమ్మకప్రపుదుమా ♦ రమ్ములచందాల
వింతకస్తురివీణ ♦ విప్పులీల
సంపఁగిపుప్పొడి ♦ గుంపు గుప్పినబాళిఁ
బునుఁగుతాలకీవి ♦ పెనఁగుపోల్కిఁ
బన్నీటి చిట్టూట ♦ పరిఢవిల్లినజాతిఁ
బల్కునెచ్చెలివీణె ♦ పల్కురీతిఁ
తే. గీ. జల్లఁదన ముల్లసిల్లంగ ♦ నెల్లవారు
సౌర సెబాసు మేలు మ ♦ జ్ఝారె యనఁగఁ
బ్రౌఢి మెఱయంగ సాహిత్య ♦ రచన సేయు
నెపుడు ముద్దళఘరిశౌరి ♦ రిపువిదారి.

సీ. తిరముగా నలపార్వ ♦ తీలోచనము పర్వ
రాజచూడామణి ♦ ప్రౌఢి మెసఁగ

పా. 1. పఱపఁజనదు.

నతులవైఖరి మించు ♦ రతిలీల రాజించఁ
గంధర్వమహిమలు ♦ గ్రిందుకొనఁగ
మల్లికామోదంబు ♦ మలయంగ ననయంబు
నితవు మీఱ వసంత ♦ గతి పొసంగ
లలిత మహాలక్ష్మివి ♦ లాసంబు దగుఠీవి
శ్రీరంగవిభవంబు ♦ చెలువుమీఱ
తే. గీ. భావరసములు తగ హృద్య ♦ భరతవిద్య
నలవఱచుఁ దాను బాలల ♦ నతనులీల
విదితరణకేళి శాత్రవ ♦ విపినకీలి
కవికమలహేళి ముద్దళ ♦ రిందగ్రిమాళి.
సీ. తనవిజయాంకగా ♦ థలు వ్రాయుదోఁ జేతి
వజ్రరేఖిక చూచి ♦ వణఁక గిరులు
తనసింహనాదంబు ♦ దశదిశాధిపు పరా
క్రమవేళ నాలించి ♦ కదలఁ గరులు
తనపించెకుంచె లు ♦ ద్భటఘోరఖురపళి
ధరణిపద్ధతి గాంచి ♦ తలఁకఁ జిలువ
తనధాటి నారసా ♦ తలబిలంబులు చూఱ
చంచులరొద విని ♦ చెదర ఘోణి
తే. గీ. తనచమూధూళిజంబాలి ♦ త మగుకడలి
దంభకమఠం బడంగ నా ♦ ధార మగుచు
ధరణితరుణిని దా భుజా ♦ సరణిఁ దాల్చుఁ
గదనజయహారి ముద్దుల ♦ క్ష్మరిమురారి.
సీ. వరభోగపరిభూత ♦ వాసవుం డితఁ డౌట
నెడ లేనివానల ♦ కేమి హెచ్చు
చక్కఁదనంబునఁ ♦ జందురుం డితఁ డౌట
నిల నుండుపంటల ♦ కేమి హెచ్చు
దానలక్ష్మిని కామ ♦ ధేనువే యితఁ డౌట.
నెన లేనిపాఁడికి ♦ నేమి హెచ్చు

సకలవిద్యాప్రౌఢి ◆ సర్వజ్ఞుఁ డితఁ డౌట
నెనిమిదికలుముల ◆ కేమి హెచ్చు
తే. గీ. బళిరె మజ్ఝారె యని జనుల్ ◆ ప్రస్తుతింప
ధనకనకధాన్యవస్తువా ◆ హనసమృద్ధి
వెలయు నాచంద్రముగ ధాత్రి ◆ వీరనృపతి
[1]కరటిశిరోభంజను ముద్దుల ◆ క్ష్మారివిభుండు.

షష్ఠ్యంతములు.

కం. ఏవంవిధ సద్గుణమణి
[2]కావలయాంచద్ధరావ ◆ రాంగీహార
గ్రైవేయకాభిశోభి య
[3]శోవిలసితధవళఘృణికి ◆ శూరాగ్రణికిన్.

కం. సంధాభృగునందనున క
బంధనగంధవహబంధు ◆ హితతేజోని
ర్గంధితగంధాంధరిపు
స్కంధావారాంబునిధికిఁ ◆ గవిసేవధికిన్.

కం. నాభాగసమున కంబుజ
నాభాగమబోధధుర్యు ◆ నకును హరిన్నా
నాభాగనటితకీర్తిఘ
నాభాగరిమాతిశయున ◆ కధికజయునకున్.

కం. ఆంధ్రవచోనాథునకుఁ బు
రంధ్రిపాంచాలునకుఁ గ ◆ రధృతాసిలగ
త్కంద్రపరిపంథిపార్థివ
రంధ్రితదినమణికి మతిధు ◆ రంధర ఫణికిన్.

కం. ఘోరమహోదారమహో
దారమహోన్నతతరాబ్ధి ◆ హతచణునకు మం

పా. 1. కరటికలభుండు. పా. 2. కావలయాచలధరావ ◆ రాంగీహార.
పా. 3. శోవిహసితశీతఘృణికి ◆ శూరాగ్రణికిన్.

దారవనీగౌరవనీ
హారవనితవంచి కీర్తి♦హారిగుణునకున్.

కం. దీపితతేజఃస్థితికిన్
బ్రాపితవిజయేందిరాని♦యతికిం గరుణా
శ్రీపతికి ముద్దువీర
క్ష్మాపతిముద్దళఘురికు♦మాంతలపతికిన్.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన సత్యభామాసాంత్వనం బనుమహాప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టి దనిన.

శా. శ్రీశుం డానరకాసురున్ గెలిచి రా♦చెల్వ ల్పదార్వేలు పే
రాశం గూడఁగ నల్లుసత్య నెటు లూ♦రార్చెతె నాసత్కథన్
ధీశక్తిన్ జనమేజయుం డడుగఁ దా♦నెక్కొన్నమోదంబుతో
వైశంపాయనుఁ డిట్లనెన్ మధుసుధా♦వాదప్రవీణోక్తులన్.

కం. శ్రీపురహరరథరమణీ
నూపురమై కల్మిపడఁతి ♦ నుడికొమ్మలకున్
కాఁపురమై సొబగుల నల
[1]కాపుర మని యనఁగ ద్వార♦కాపుర మలరున్.

ఉ. ఆపురమందుఁ గెంపుజిగి♦యందపుకోట పయోధికన్యకుం
బ్రాపగుతమ్మిపోలికను ♦ భాసిలెఁ గొమ్మలు రేకులట్లు చా
లా సరఁగున్ దదంతరగ♦ళన్నవమౌక్తికలీల నబ్ధివీ
చీపృథుశీకరమ్ము లెన♦సెన్ హరిసేసలు చల్లుకైవడిన్.

మ. పురసౌధాగ్రములందు రాసుతులతోఁ ♦ బూఁబోండ్లు కందర్పసం
గరముల్ సల్ప [2]నెసంగులేసకినకూ ♦ కల్ వైజయంతంబునన్
దిరుగుంగూకికవల్ రహి న్వినుచు వా♦నిన్ నేర్చి వాక్ప్రిచ్చుఁ బ
ల్మఱు సేబా సని వేల్పుఱేఁడు నగి చా♦లా నచ్చెరల్ మెచ్చఁగన్.

పా. 1. కాపురమై తనరు ద్వారకాపురమలరున్. పా. 2. నెసంగ వేసరిలికూకల్.

ఉ. అందలిమూలరాపనుల ♦ యందపుఁజిత్తరు లొప్పు సెజ్జలన్
కెందలిరాకుఁబోండ్లు మరు♦కేళి యొనర్పఁగ సేదదేర్పఁ బో
కందళితోత్పలోద్వేళిత♦గౌరవకైరవసౌరవాహినీ
కందళితారవిందమధు♦గంధధురంధరగంధవాహముల్.

సీ. మాటికి నింపుత♦మ్మరసంపుజిగి పెంపు
తహతహఁ జరియింపు♦దాసిగుంపు
నిలమీఁద నొత్తునం♦ఘ్రిలలత్తుకలజొత్తు
సురతంపుముద్దత్తు♦సుఖపుబెత్తు
లొగి డీలుపడి గాట♦ముగ రాలుముడిపూలు
పరవంజికొను మేలు♦పావురాలు
ననయంబుఁ జెదరి ఘ ♦ మ్మనుడంబుకలపంబు
నికరంబు లైనప♦న్నీటిచెంబు
తే. గీ. లమర నిశ్శంకమీనాంక♦సమరసమయ
యువతికోలాహలమ్ములఁ ♦ దవిలితవిలి
మీఱు నింటింట విటులు మ♦జ్ఝారె యనఁగ
వెలయు రహిఁ జాటె యప్పేటి♦వేశవాటి.

వ. పలువగమొగ్గలుం జిగురు♦పాళెలు దండలు బంతు లంబుజ
మ్ములు ననయం [1]బెనంగువల♦పుల్ తగఁబూచినపూవుఁదేనె జో
బ్బిలఁ గొన వచ్చినావొ కొని♦పించెదవో యని జట్టికాండ్రకున్
విలుతురు పుష్పలావికలు ♦ వీట విరుల్ సరు లేర్పరింపఁగన్.

. పైఁటలు జాఱఁ గుందనపు♦బారి ఘలీ లన మస్తు మీఱె శృం
గాటకమందు మందగతిఁ ♦ గాముని పట్టపుదంతులో యనం
బోటికి నారెకట్టికలఁ ♦ బొంకముగా విటు లావరించి రా
మాటికిఁ గొల్వుబోగముల♦మానవతుల్ చరియింతు రప్పురిన్.

పా. 1. బెనంగు తలపుల్.

కం. కంటె నతోదరి సొగసులు
వింటె నయమ్ముగను విటుల ◆ విధము లటం చా
కం టెనయక నం టెనయక
కుంటెనకత్తియలగుంపు ◆ గ్రుమ్మరు వీటన్.

సీ. నెలరేకఁ గొనుసంజ ◆ నిగ్గు నా నాభినా
మమునఁ జెంద్రపురేక ◆ కొమరుమీఱఁ
జిలుకనొక్కిన బింబ ◆ ఫల మనఁ గసికాటు
మోవిని గుల్కుచెం ◆ గావి మెఱయ
వలఁ జిక్కెగయుజక్కు ◆ వ లన జాఱినపైఁట
నెనసి బల్గుబ్బపా ◆ లిండ్లు నిక్క
కరటికుంభము లంటి ◆ మొరయుతుండములీలఁ
పిఱుఁదుల మడిచేఱు ◆ పొరలి యాడ
తే. గీ. మూపు తనియించుజందెపు ◆ మోపునీటు
కాండ్రు నగరను రాకపో ◆ కల నగించఁ
బూపప్రాయంపు బొఁపన ◆ బోనగత్తె
తెలమిఁ దిరుగుదు రెచ్చోటఁ ◆ గెలసి వీట.

ఉ. అత్యకలంకవృత్తి వెల ◆ యాండ్రును దామును హృద్యవాద్యులై
యాత్మ మెసంగ నంగజవి ◆ హారమహారసికావతంసులై
నిత్యము క్రీడ సల్పుదురు ◆ నీటులు మీఱఁగ వేశవాటులన్
సాత్యకిచంద్రభానుశివ ◆ సాంబజయాది కుమారవర్గముల్.

మ. కమలాకాంతవధూపభుక్తసుమనః ◆ కస్తూరికాయుక్తులై
తమి నించుం దెరరేకులుం జెవులక్రిం ◆ దన్ వ్రాలునుద్గొప్ప లం
దము మీఱం దగుబోనకత్తియలచెం ◆ తం జేరి యల్లుండ్రపై
కము హాళిన్ రమియించు నాత్మగృహిణీ ◆ కాలుష్యసంధాయియై.

సీ. మసలుచోఁ జీరపైఁ ◆ బసిఁడితళుకులు గుల్కఁ
బసుపునున్నొడనిగ్గు ◆ బయలుదేఱ

నందంద జూపసి ♦ నరయుసొంపునను మో
మలఁచఁ గమ్మలజోడు ♦ తళుకుమీఱ
గుడిసీరుచెం బంటి ♦ జడుదాని ముందుగాఁ
గసరుచూపు జగంబు ♦ గాఁడి పాఱ
నరితికాఁ జెదుట వా♦తెర నొక్కుఁ గ్రొంజెమ్ము
చెమటఁ జెందిరపుబొట్టు ♦ చెమ్మదేఱ

తే. గీ. వలుదబిగిపాలగుబ్బల♦వంక బ్రితుకు
సాగ సనుచు మాటిమాటికిఁ ♦ జూచుకొనుచు
వీథి నొగిఁ గొంటెబాఁపలు ♦ వెంట నంటఁ
గులుకుఁ దొలిజాతిచనుఁబాల♦కొమిరెచాలు.

ఉ. కాంతలు పవ్వళించి తొడ ♦ కౌను కవుంగిటఁ గూర్చి పొక్కుఁ
వింతగ మోము లుంచుకొని ♦ వే మణితమ్ముల నుగ్గడించు చ
క్కుంత నయం బొకెంత ఘన♦మింపు ఘటింపఁగ నిద్రమబ్బుతో
బంతము మీఱఁగా సరళిఁ♦బాడుదు రచ్చటిబోంట్లు వేకువన్.

చ. నిలుకడలేక పైకొనెడి ♦ నేర్పులు దెల్పఁగ నవ్వుమోముతోఁ
జెలిమిని దెల్పఁగాఁ దిరుపు♦చేయువగల్ భ్రమణంబు దెల్పుటీ
వులఁ దగ నాట్యశాలనడు♦వుల్గొనఁ బోదురు నాగవాసపున్
లలనలు పేటఁ దాళగిరి♦లాగున నెయ్యురు వెంట నంటఁగన్.

సీ. తతవేశవాటికా♦కృతకాద్రిలను గూడి
నవఘర్మవారిఁ దా♦నమ్ము లాడి
పసపువాటించుక♦ప్రిపుబూది మై నించి
లలనోపభుక్తశా♦టులు ధరించి
ననశేకునును సెజ్జ ♦ యను[1]బృసీస్థలిఁ జేరి
కొమ్మలకౌఁగిటి♦గుహలఁ జేరి
మానినీహారాక్ష♦మాలికల్ రాఁదీసి
స్మరమంత్రిగాయత్రి ♦ జపముఁ జేసి

పా. 1. బ్రసేస్థలు.

తే. గీ. యెడనెడను నావులింతలఁ ♦ బొడముతప్ప
దీర మన్మథ మకరాంక ♦ మార మదన
మనసిజ మరుద్రథ రమాకు ♦ మార యనుచు
వెలయు విటతాపసులసేన ♦ వీటిలోన.

ఉ. వేఁకటిచింత యంత మది ♦ [1]వింతగ నెమ్మొయిఁ గప్పగప్పతో
నాఁకటి కానవా ల్ఫలము ♦ లన్నము చేటికలాని రాఁగ నున్
గూఁకటిఁ గల్వపూ ల్దురిమి ♦ గుబ్బలఁ గస్తురిఁ బూసి జారులం
జేఁకటినేస్తపుంజెలులు ♦ చేరుదు రప్పురి దాదియిండ్లలోన్.

మ. ననుపున్ బాపులు చూడ నైదువలు శ్రీ ♦ నాథాజ్ఞ నెంతే నెదు
ర్కొన బంగారపుపావలన్ దిగి, నును ♦ గుబ్బల్ బయల్దేరఁగా
ల్వనుసారింపుచుఁ దాళిగట్టు జనుచే ♦ లా కౌనుసీటాని కో
ల్వనకున్ వత్తురు రాయబారపుఁజెలుల్ ♦ కోటానఁగోటుల్ పురిన్.

సీ. పాకారినైమకృత ♦ ప్రాకారములమీఁద
రారాలబసువని ♦ బారు చెలఁగ
గోపురాంతస్సీమ ♦ నూపురారావంబు
లమర జోగముకన్నె ♦ గము లెసంగ
గోపవామాదత్రా ♦ నూపవాసనలచేఁ
దమ్మిపూమేల్కట్లు ♦ ఘుమ్మనంగ
భద్రానువాదక ♦ రుద్రానువాకముల్
పఠియించుపారుల ♦ ప్రౌఢి వెలయ

తే. గీ. నందుఁ జెలు వొందు నందిహ ♦ స్తారవింద
వేత్రవిత్రస్త గీర్వాణ ♦ వితతి యగుచు
శైలరాజన్యకన్యకా ♦ శంకరులకుఁ
దావళం బైనయొక పైఁడి ♦ దేవళంబు.

శా. ఉల్లాసం బొనగూడ జగ్గునడతో ♦ నొయ్యారపుంజూపు లు
ద్వల్లీలం దగఁ జేతు లెత్తి బసపుం ♦ దట్కొత్తు పాలిండ్లతో

పా. 1. వింతగ హెచ్చగుఁగప్పురంబుతో.

మల్లాడం బగునింతుపై డీకడవల్ ♦ మౌళిస్థలిం బూనుచున్
చల్లో చ ల్లని చల్ల యమ్మెదరు ని♦చ్చల్ గొల్లచాన ల్పురిన్

ఉ. ఆపురమేలు యాదవకు♦లాగ్రణి దిగ్రణితోగ్రభూరిభే
రీపటలామరారినగ♦రీయుగరీణశరీరవీరని
ర్వాపణగర్వనిర్వహణ♦రంగదభంగరథాంగవిక్రమో
ద్దీపనభూష్ణుఁ డాహవవ♦ధిష్ణుఁడు కృష్ణుఁడుసర్వజిష్ణుఁడై.

శా. ఆకంసాసురవైరి యష్టమహిషీ♦వ్యాపారజాపారలీ
లా[1]కూపారనిమగ్నమానససము♦ద్యత్కామవిద్యాపరీ
పాకంబు ల్మెఱయంగ రం గయినమే♦ల్బంగారపున్ సజ్జలో
లోకాతీతవిహారుఁడై మదవతు♦ల్గొల్వంగఁ గొల్వుండఁగన్.

వ. తదనంతర కథావిధానం బెట్టిదనిన.

మ. సరసా సంగరసంగరస్ఫుటమహా ♦ సంధాన సంధానతా
దిరమాభూషిత భూషితస్తుతిగతా♦స్పృక్కర్ణ దృక్కర్ణకుం
జరవాగానన గాననవ్యసుయశః♦సామ్రాజ్య సామ్రాజ్యసి
క్త్రసాస్యందన స్యందనద్ధరిపుభా♦కాంతారకాంతారసా.

కం. సూక్తాలాపవిచక్షణ
కుక్షింభరఖలవిపక్ష♦కుంజరసమ్రా
ట్పక్షుక్ష్వేళ క్షేపణ
దీక్షాహర్యక్ష పాండ్య♦దేశాధ్యక్షా!

కం. అద్వైతమతాధారా
మృద్వంగీనుతవిహార ♦ మేదురసారా
సద్విజయకీర్తిధారా
విద్వన్మందార ముద్దు♦వీరకుమారా!

పా. 1. కూపారసమగ్న.

మాలిని. ప్రథనసవకిరీటీ ♦ పాలితప్రాజ్ఞకోటీ
ప్రథితవిజయధాటీ ♦ ప్రౌఢసౌజన్యపేటీ
రథగజభటఘోటీ ♦ రాజనాసీరవాటీ
పృథుబలపరిపాటీ ♦ భిన్నదుర్వృత్కరోటీ.

గద్యము.

శ్రీకాళహస్తీశ్వరచరణారవిందమిళిందాయమానాంతరంగ జ్ఞానప్రసూనాంబాకృపావలంబవిజృంభమాణసారసారస్వతసుధాతరంగ వెంగనామాత్యవంశపావన విరచితవిద్యాధిదేవతాసంభావన దక్షిణసింహాసనాధ్యక్షకమలలక్ష్మీకాంతకరుణాకటాక్షలక్షితస్వచ్ఛముక్తాగుళుచ్ఛలితచ్ఛత్ర చామరకళాచికాకనకాందోళికాదిరాజోపచార హృదయరంజకవచోవిహారవల్లకీవాదనధురీణవర్ణగీతాదిగాంధర్వస్వరకల్పనాప్రవీణ కామాక్ష్యంబికానాగనకవిరాజనందన కలితసకలబాంధవహృదయరంజన శ్రీకర కవితాకర సుజనవిధేయ శ్రీకామేశ్వరనామధేయప్రణీతం బైన సత్యభామాసాంత్వనం బను మహాప్రబంధంబు నందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

సత్యభామాసాంత్వనము.

ద్వితీయాశ్వాసము.

శ్రీ పరిపూర్ణకలాపా
గోపవతీకుసుమచాప ♦ కుటిలతతమన
శ్చాపలదీపితవిమల
వ్యాపారదురాప ముద్దుల♦ళ్ఖరిభూపా !

తే. గీ. అవధరింపుము జనమేజ♦యక్షితీశ్వ
రునకు [1]నలవ్యాసమునిశిష్యుఁ ♦ డనియె నిట్లు
సజ్జఁ గోలు వున్నపసిగాపు♦సామిసరస
తామరసపత్రనేత్ర లం♦దఱు వినంగ.

కం. వినవచ్చె వాద్యరవ మొక
టనితరసాధారణముగ ♦ నాకసమున నా
నినదంబువెంబడినె క్రొ
న్ననతావులు గుబులుకొనియె ♦ నానాదిశలన్,

పా. 1. నావ్యాస.

ఉ. తావులవెంబడిం దగిలి♦తార్కొనెఁ దేఁటులు తేఁటిఱెక్కలం
బోవక నాకుఁ బుప్పొడియుఁ ♦ బుప్పొడితోఁ దగెఁ బూవుసోన యా
పూవులసోనతో మిగులఁ♦బొల్చెను కల్పతరుప్రసూనమా
ధ్వీవిసరంబు నావెనుక♦వీచెను కమ్మనిచల్లఁదెమ్మెరల్.

ఉ. తెమ్మెర వీవఁగానె కను♦తెల్లని సీవిరిగుంపు లంతటన్
గ్రమ్మెను పండువెన్నెలలు ♦ గాసినకై వడి వాడిజాళువా
కమ్మపసిండికాఁడలు చొ♦కాటముగాఁ దమహస్తపంకజా
తమ్ములఁ బూనునచ్చరల♦తండము నిండె నఖండసంపదన్.

ఉ. నిండినయానుపర్వతరు♦ణీతతికంకణకింకిణీభవా
ఖండరవంబు కిన్నరుల♦గానము దైవతలోకవంది వా
క్పండితసిద్ధసాధ్యపత♦గప్రభురత్నకిరీటకోటికా
హిండితవేత్రివేత్రములు ♦ నెంతయుఁ దోఁచె మహాద్భుతంబుగన్..

కం. అవి యటులఁ దోఁచ నిక్కన
చెవితేజియుఁ డలఁపుటావు ♦ చెంతల మెలఁగన్
చవుదంతి వెండిమలసాం
పు వహింపుచు మందగతులఁ ♦ బొల్పుగ రాఁగన్.

సీ. తొడనుండి సామి యుబ్బ ♦ దురుసుగా నునుగుబ్బ
పాలిండ్లపాలోమి ♦ ప్రక్కఁ గుమ్మ
గుమ్మలు వేవేలు ♦ కులుకుచు నెఱమేలు
కస రెత్తువగ నూడి♦గములు పూనఁ
బూన రాచవజీరు♦పోఁడిమి గడిదేఱు
తనరునెమ్మొలు చక్కఁ♦దనము మించ
మించలవడిమేని ♦ మంచిసొమ్ములమేను
బెళఁకిన నొకవింత♦సొలపుఁ జెందఁ

తే. గీ. జెందడరువన్నెకడవన్నె♦చేల వల్లె
వాటు లిరుగడ నొకనీటు ♦ చాట మణివి

మానమున శౌరిఁ గనఁ గోరి ♦ మన్నుమీఱి
సరగునను వచ్చె నటు చేరి ♦ జంభవైరి.

ఉ. వచ్చి విమానముం డిగి త్రి♦వాసులు దింపు పరంగిపీఁటలుం
నిచ్చలు ముందుగా నడువ ♦ నీలపురాబిరడల్ పొసంగఁ గ్రొం
బచ్చలచిల్క కెంపురవ♦సావలు మెట్టి పులోమకన్య చె
య్యిచ్చిన నాని యాబుధకు♦లేంద్రుఁడు రాఁ గని విస్మితాత్ముఁడై.

సీ. చేరి రుక్మిణియిచ్చు ♦ చేలాగు రహిఁ బూని
సత్యమూ పొకయింత ♦ సందిటూని
మఱి జాంబవతియిచ్చు♦మడుపు వాతెర నంది
పొంత రవిజగుబ్బ♦పోటుఁ జెంది
భద్రతోఁ జాలోమి♦బా గాగడము చేసి
యోరటిల్లి సుదంతఁ ♦ జేరఁ దీసి
విరులచే నలమిత్ర♦వింద వేనలి రువ్వ
సరగ లక్షణనీవి ♦ సడల నవ్వ

తే. గి. యుదిరికీల డెము వెడజాఱ ♦ సూయలు మీఱ
సిగను పింఛంబు నటియించ ♦ పొగసు మించ
హాసు లొనగూడ హారంబు ♦ లల్లలాడ
లేచె బలుకేవ నాసవ్య♦సాచిబావ.

కం. పడఁతి యొకతె కుచభరమున
జడియుచు మై వంచి పట్టె ♦ సమ్మాళిగలం
దొడుగం బదములఁ గొని యె
క్కుడురాజస మొప్ప నెదురు♦కొనె నయ్యింద్రుం.

ఉ. అత్తఱి సజ్జక్రింద నసు♦రాంతకుఁ కట్టికవారు జాళువా
బెత్తము లాని యంతటను♦బెట్టు బరాబరి సేయ బెట్టుపై
హత్తినరాజలోక నుమ♦రావళియుం మకుటంబు లూడఁగాఁ
దత్తర మంది పేఁగ వని♦త ల్పాలవైరియుఁ దక్క దవ్వులం.

మ. పురుషానీకము లట్లు పోవ వికచాం♦భోజేక్షణల్ ప్రేమతో
నిరువంకం గొలువన్ బలానుజుఁడు న♦య్యింద్రుం బు సంధించి యు
ర్వరకే ల్గేలను గేలుకొల్పి తమపు♦వ్వుంబోఁడు లాలింగన
స్ఫురణన్ సేమము దెల్పఁగా నెనరుసొం♦పుల్ చూచి సోత్సాహుఁడై.

తే. గీ. సరగ నటు వచ్చి మేరుమం♦దరములట్లు
భోజకన్యాశచీముఖాం ♦ భోజముఖుల
తోడ నిరుగడ దిండ్లు వె♦న్నాడఁ జేరి
యొఱపుమీఱఁగ సరిగద్దె ♦ నుండుటయును.

సీ. శశిరేఖ మునుమున్న ♦ చలువలు సవరించెఁ
జేరువ హారిణి క♦స్తూరి నించెఁ
జెల్వుగా నలతార ♦ చేరుచుక్కను దెచ్చె
హేమ కాంచనసుమ♦దామ మిచ్చెఁ
జిత్రరే ఖాకవన్నె♦చీర లియ్యఁగ నంగె
రంభ సిరముకప్పు♦రం బొసంగె
మంజఘోష కడెంది♦మణుల పెండెముఁ జేర్చెఁ
గోమ రొంగను సుగుణ హా♦రములఁ దార్చెఁ

తే. గీ. బ్రాఘితోఁ దక్కు కొమ్మలు ♦ పారిజాత
కుసుమఫలజాల మొసఁగిరి ♦ గోపబాలు
రందుకొన నాదరము మీఱి ♦ యన్నగారి
సన్న సేయంగ గోవిందు♦సముఖమందు.

ఉ. కానుకె లట్లు వచ్చి సుర♦కాంతలచే హావణింప నింపుగా
మానసమందుఁ గ్రందుకొను♦మక్కువ పిక్కటిలంగఁ గల్పవ
ల్లీనవమంజరీమధురు♦[1]కిలహారితతిరీతి దాఁచ నో
దానన మించె శ్రీపతి యు♦దారముదారచితోక్తి వైఖరిన్.

ఉ. నీకెన యెవ్వ రయ్యా ధర♦ణీధరశాసన నీదువాసనన్
లోకము లెల్ల ధన్యము ల♦త్తోలత మించిననీప్రభావ మే

పా. 1. కిలహారిసహారితి.

సత్యభామాసాంత్వనము.

[illegible]త [illegible]ను నిన్నుఁ గన♦రాదు మునీంద్రులకు [illegible]
[illegible]తుం [illegible]వగోపకుల♦పై దయ సేయుట వింత [illegible]

సీ. [illegible]గమా సుతనూ♦పయోగ మారసి చూడ
భాగ్యమా యజరో♦పభోగ్య [illegible]
[illegible]మమా త్రిభువన♦భీమ మారసి చూడ
శాంతమా కరుణాని♦శాంత [illegible]
సుకృతమా యనుదిన♦ప్రకృత మారసి చూడ
ధైర్యమా యరిజయో♦వార్య [illegible]
శీలమా గుణగణా♦వాల మారసి చూడ
సారమా పటుజయో♦దార [illegible]

తే. గీ. నన్న నోయన్న పొగడ న♦న్నన్నయన్న
లువ కయిన శక్యమే నీదు♦హావములు లెప[illegible]
లలనతో నీవు వచ్చుట♦వలన నింద్ర
తనరి కెలు నిండె నేఁ జేయు♦[illegible]పము పండె.

[illegible] కుచ్చి చాల మదిలో♦హర్షించి హర్షించి [illegible]
[illegible]కన్నులు ప్రఫు♦ల్లంబులో [illegible]
[illegible] బాకశాసనుఁడు సొం♦పు ల్లింపఁ [illegible]
[illegible]కతోడ నిట్లనియె నెం♦తో యొంద్రు [illegible]
[illegible]కలసి[illegible]దిదయచేఁ
[illegible] ♦ బలి యిది [illegible]
[illegible] నేను గానా
[illegible]వాక్షిక నిన్నుఁ జేరఁ♦గోరఁగఁ దగదే.

[illegible]♦వత్సకులంబుల నిన్ను మున్ను దా
[illegible] గలఁచఁ ♦ దత్సమయంబున లోకరక్ష[illegible]
[illegible] వ్రేల గిరిఁ♦దాలిచి తప్పు సహించి న[illegible]
[illegible] ♦ వారిజలోచన యే నెఱుంగనే.

ద్వితీయాశ్వాసము.

కం. [1]వత్సపశు గోపతతి నొక
వత్సర మొండెందు డాఁచి ♦ వంచితుఁడై నీ
వాత్సల్య మందె విధి శ్రీ
వత్సా నే నెంతదొడ్డ ♦ వాఁడను చెపుమా.

మ. దివికిం బట్టపురాజుఁ జేసితివి యీ ♦ దిక్పాలక శ్రేణిలో
నెవరిం బోలుదు నీకటాక్షవిభవం ♦ బెం తంచు వర్ణింతుఁ గౌ
రి వరం బి మ్మన నిత్తు వాశ్రితులకుఁ ♦ సృష్టిస్థితిధ్వంసక
ర్తవు సర్వజ్ఞుఁడ వైనఁ దెల్పెదను నా ♦ రాకల్ దయాంభోనిధీ.

సీ. చనవరు లైనట్టి ♦ సనకసనందనా
దుల వెంటఁ దిరుగాడి ♦ యలయ లేక
ప్రియముఁ జెప్పిన నుబ్బు ♦ జయవిజయులదండ
గోలల కగపడి ♦ క్రుంగ లేక
గర్వించుసముఖపు ♦ ఖరసానిదాసరి
బోడిగలిండ్లకుఁ ♦ బోవ లేక
చూచిచూడనియట్లు ♦ చొలయువిష్వక్సేను
నొస్ట దీసతఁ గాచి ♦ యుండ లేక
తే. గీ. జడిసి యేప్రొదు మముఁ బ్రోచు ♦ కడఁక మఱచి
యంతిపురి లచ్చికౌఁగిట ♦ నాని చొక్కు
నల్లవై కుంఠపతిఁ జేర ♦ నళికి కృష్ణ
చేరితిని నిన్ను శ్రీమంతుఁ ♦ జేయునన్ను.

కం, అంబురుహాక్షా తొలి కన
కాంబరుఁడవె నీవు జగతి ♦ నది యెఱుఁగనకో
యంబరచరచంద్రునకును
బింబితచంద్రునకుఁ దెలియ ♦ భేదము గలదే.

తే. గీ. భక్తసులభుండవై నీవు ♦ బాలురైనఁ
బ్రౌఢు లైనను గరుణింతు ♦ వనుదినంబు

పా. 1. వత్సతతి గోపతతి.

సచటికొల్వున రాజస • మధికమచటఁ
జేరుదళవాయి మము బ్రోంట్లఁ • జేరనీఁడు

ఉ. పెక్కులు గావు నాదయిన • పెద్దతనంబున కేశ
దిక్కని నిన్నె నమ్మితిని • దీనులఁ బ్రోచుట నీ
దక్కితి నీకు దేవరవు • తండ్రివి రుక్మిణి కన్నతా
తక్కిన కోమలుల్ సవతి • తల్లులు నిక్కము దా

శా. శ్రీమంతుం డయి కానివానివలెనే • చిత్రంబుగా
స్తోమోద్యన్నర కాసురాహవభవ • ద్దుస్సాధ్యబా
స్థేమంబై యమరావతీనగర మా • ర్తిం జెందఁ నే
సామీ యే మని విన్నవింతు మదిలోఁ • జాలా

సీ. పురవీధి వచ్చున • చ్చరలపాలిండ్లపై
సొక్కి గోరులు నాట •
మొక్కెదెక్కడఁ గన్న • జక్కులప్రోయా
చిగురువాతెరగంటు • చేసి
కడతొలంగినఁ బోక • గంధర్వకాంతల
నాముని కౌఁగిట • నానిరు
విడిమేనులుగ నిల్చి • వినువాంక నీరా
పన్నగాంగనలను • బట్టిపట్టె

తే. గీ. కనినకడ డాఁగుకిన్నర • కమలముఖులఁ
జెవకి యలయించి వెతఁ జేసి • చేసి
దేటి గడిదేశి నరక • దైతేయరాజ
సేన పగఁ జాటి నాపేటఁ • జేసె లూ

సీ. పోతరమ్ముల దేవ • పూజాగృహమ్ముల
బెట్టుగాఁ దేజీలఁ • గట్టువారు
సమువీథిఁ దమకు సం • దడి యయ్యె నని వ
జడదార్ల ముచ్చెల • నముచు

నలుగడ బ్రహ్మచా♦రులఁ ద్రోసి పొలదిండి
తొత్తులఁ గలయించి ♦ దూఁకువారు
చలమున బ్రహ్మని♦ష్ఠులఁ బట్టుకొని యూఁగ
డించి బరువులు మో♦యించువారు

తే. గీ. నగుచు నందనవనిచెట్టు♦లఁ గలమొట్టి
సురవరుల నెల్లఁ గట్టి య♦క్షులను గొట్టి
మాలికలు వీడఁ దట్టి సం♦భ్రమము దొట్టి
తిరుగుఁ బురిలోన నెల్లదై♦తేయసేన.

సీ. అల తిలోత్తమ చాల ♦ గులగులలై మిట్టెఁ
బ్రమ్లోచికిని సీటు♦ బవిళి పుట్టెఁ
గను ఘృతాచికి వీలు♦నడుము చక్కఁగరాదు
మేనక కిఁక నయో ♦ మేను గాదు
చిక్కెమహోరంగ ♦ ప్రక్కగోరులలావు
తారకు దగ మించి ♦ తీరెఁదావు
ధృతమంజరికి నంత ♦ దొడుగుదీయక హెచ్చెఁ
బెనుగంటిచే హేమ♦పెదవి విచ్చె

తే. గీ. నెందు నిటువంటిలంజెర్క ♦ మెవరుఁ జూడ
మందు రవ్వేటి కేరిలో ♦ నసురభటులు
సుదతులను బట్టి కులుకు దీ♦ర్చుకొని విడుచు
నపుడు తల్లడమున నల♦యమరు లెల్ల.

చ. ఇటువలెఁ బౌరులుం బురము ♦ నేచు భయంబున నెన్నియేఁడు లు
త్కటరిపుబాధలం బడి వ♦కావక లౌదుము ధాతవెట్టిము
చ్చట నెఱి వేఱు టాయెఁగద ♦ సామి పరా కొనరించ నాయమా ?
కటకట యింకనైన దయఁ ♦ గావఁగదే జగదేకనాయకా.

తే. గీ. మొదలిరాకాసిసేఁతలు ♦ గదిసినపుడు
పిదప పొలదిండిజగజెట్లు ♦ పెరిఁగినపుడు

సత్యభామాసాంత్వనము.

సత్తిపోయినయట్టి మా ♦ యిల్లు నిలిపి
తీశ యిప్పటి నరకున ♦ కెంతచింత.

కం. అన విని యతనిమహాత్త్వము
వినయోక్తుల దీనదశయు ♦ వివరించి సదా
ఘనముగ నమ్మినవాఁడని
మనమున హరి మెచ్చి నిండు ♦ మన్ననఁ బలికెన్

సీ. కంతవిచార మేల విబు ♦ ధేశ్వర యీపని యెంత ముజ్జగం
బంతయు నీదుకోపమున ♦ కాఁగునె తమ్మునిమీఁది కూర్మి
నింతయుఁ బల్కితి వసుర ♦ యెచ్చటి కేఁగిన నంపు
మందు వయాళికాతుపురిఁ ♦ ద్రోచెదఁ గాచెద లోకమున్

కం. నవముగ సమరాలంకృతి
హావహించుటకంటెఁ బ్రకృత ♦ మైనపనిం
గ్నివము నెఱవేర్చి మఱి దా
నవుపై దండెత్తవలయు ♦ నముచివిరోధీ.

కం. ఈయుత్సవమున నచ్యుత
నాయకునకు శైలసుతకు ♦ సంతోషము గల్గు
శ్రేయంబు గలుగు మనల క
జేయతయుం గలుగు రిపులఁ ♦ జెనకెడివేళన్.

తే. గీ. ఇంద్ర! యింద్రాణియును నీవు ♦ నిజయాం
డచ్చరలతోడ నిడకు ♦ వచ్చినప్పు
తరుణచంద్రావతంసుజా ♦ తర ఘటిల్లె
నస్మదీయమనోభీష్ట ♦ మతిశయిల్లె.

వ. అనిన వినీతియు వేడుకయుం గ్రందుకొన నప్పు
డిం ద్రుని కిట్లనియె.

మ. కరినరక్షక వైరిశిక్షక హరీ ♦ కంసారి యారాజశే
ఖర చిత్తము నిన్నుఁ జూచినప్పుడె కదా ♦ కల్యాణముల్గల్గె నేఁ

బరికిం బోవలెఁ బోకయున్న దితిభూ♦పుంఖానుపుంఖాతిదు
ర్భరనారాచములన్ కపాలమయి స్వా♦రాజ్యంబు భోజ్యం బగున్.

కం. అనిచిన జయంతు నచ్చర
నన(బోఁడుల నచట నిలిపి ♦ నగరికి హరిచం
దన సంతానసుమాదిక
ఘనసురభిద్రవ్య మంపఁ♦గల నీ కెపుడున్.

ఉ. నాపుడు సంతసించి యదు♦నాథుఁడు కస్తురి కుంకుమంబు క్రొం
బూవులు బోంట్లు దేహళికిఁ♦బూసి యొసంగ నతండు నట్లు సం
భావన సేయ నియ్యకొని ♦ మక్కువతో సరిగంచు మంచిచెం
గావుల నిచ్చి లేచి దయఁ ♦ గౌఁగిటఁ జేర్చుచు నంపె వాసవున్.

కం. అనిచిన జయంతు నచ్చర
వనితల నట నిల్పి కదలె ♦ వాసవుఁ డంతన్
వనజదళాక్షునిసదనం
బునకంచుకి యిట్టు లనియె ♦ మోదము మీఱన్.

ఉ. శ్రీరమణా యుమాపతికిఁ ♦ జేయుమహోత్సవ మెల్లఁ గన్గొనన్
మేరు వనేకరూపముల ♦ మేలిమితో నట నిల్చెనో యనన్
దేరె నభంబు శృంగముల ♦ దీటుచుఁ బైఁడివసంత మాడుచున్
తేరులు తేజరిల్లెఁ బురి♦దేవత లందఱు నుల్లసిల్లఁగన్.

సీ. కలధౌతదళసౌధ♦ములయూథములె యెందుఁ
కుంకుమకోలఁకు లే♦వంకలందు
ఘనసారహిమపూర♦ఘనకటాహము లెందు
విరితేనెదోను లే♦సరణులందు
మగరాలనిగరాల♦ములఁచుమార్గము లెందు
విధుశిలావేదు లే♦వీధులందుఁ
గలువరాచలువరా♦చలువ లేకడలందుఁ
బూవుచందువలె యే♦త్రోవలందు

తే. గీ. నిచ్చలును మెచ్చ నగుగచ్చు ♦ హెచ్చుపీలు
రవలపచ్చతోరణము లే♦రచ్చలందుఁ
గ్రందుకొన నిందిరాదేవి ♦ చిందు లెనసె
ననఁ దగుపురంబుశృంగార ♦ [1]మద్భుతంబు.

వ. మఱియు నవ్వులివ్వల నివ్వటిల్లుపువ్వు పందిళ్లనీడలఁ బరిమళమంజిమను రంజిల్లుకుమంజిమను పన్నీరు చికిలించుజాడల నెడతెగక యడరు నడపావడలును, పావడలమీఁదఁ గ్రమ్ముమొలకతెమ్మెరలకపురంపుదుమ్ము గ్రమ్మరింప ఘుమ్మను తావిముమ్మరంబునకుఁ దానె తలయూఁచువగ మెదలిమెదలి నటించు నేడాకులయనఁటికంబంబుల నెడనెడం గూడిన రసదాడిచెఱకుదడులును, చెఱకుదడికురుంజులఁ జులుకగానంటు నంటిమేరువులును నంటిమేరువులముంగిలిముగిళ్ల రంగుమీఱు బంగారురేకు చెక్కడపు చిక్కపనినిక్క తడికచిక్కొమ్మ లావరించు పువ్వుటోవరిబవరిగొన్న సన్నజాజిజల్లుల నుల్లసిల్లునల్లకలువచప్పరంబులును చప్పరంబులయెదుట నిద్దంపు సుద్దదిద్ద జానొందునోదుఖానా నిండి దండిగ నంబరంబున కుప్పళించు కొప్పళించు గొప్పధారలుగల జలయంత్రంబులును, జలయంత్రధారాధోరణీకృతావలంబ జంబీరనారంగనాగపున్నాగమాతులుంగలవంగపచేళిమ భిదేళిమదాళిమ ఫలకేళి మనోహరకీరపరివారమ్ములును, నచట నడ్డగించిన కెందమ్మికప్పడగొప్పకప్పురపు పూఁతసెజ్జలును నాపట్టునఁ గనుపట్టుకెంబట్టుసజ్జలును, వాటినికటంబున డంబుచూపు సవురుచివురు జంబుఖానాల నుంచినమంచియూవజమ్ములు, నావజమ్ములసరిసచేటుచాటిమీటు సురథానులు మెఱుంగుచెందొవరేకుసింగాణులు కుసుమశరశ్రేణులు కుంకుమవంకెణులు రాణించుమసంబున జంకులు దొలంక చేకానుకలానుక ధీమంతులగు మంతు లంతంత సందడింప నల్లకుమారలోకంబు నల్లుండ్రప్రైకంబు తమతమహజారంబులసమీపప్రదేశమ్ముల సకలవస్తూపహారమ్ములు హావణించుకొని నిలువఁ గలువకంటు లారతిపళ్లెరంబులు చేఁబూనుకొని యున్నవారు కన్నవా రందఱు వెఱఁగంద నయ్యవసరంబున.

పా. 1. మబ్బురంబు.

చ. గొడుగులు నాలవట్టములు ♦ కుంకుమకస్తురినీటితిత్తులున్
సిడములు జాళువాపికిలి ♦ చెండులు నీఁటెలు పైఁడియందె లె
క్కడువగ వేత్రముల్ మొరట ♦ కొమ్ములు చిమ్మనఁగ్రోవు లాని ని
ల్కడసాగ సూని బోగముపె ♦ లందులు వేవురు వెంట నంటఁగన్.

సీ. కంకణమణిఫణాం ♦ కణమణిగణధగ
ద్ధగలు కుంకుమవసం ♦ తములు చల్ల
గళసీమగళదన ♦ ర్గళనీలధళధళల్
దనరుకస్తురివసం ♦ తములు చల్ల
నెలరాలజిగి గ్రమ్మ ♦ నెమ్మని నిగనిగల్
తావిగందపువసం ♦ తములు చల్ల
రాణించుబంగారు ♦ వీణెల మిసమిసల్
తళుకుపసపువసం ♦ తములు చల్ల

తే. గీ. గం జెనయఁ బొల్చి జాళువా ♦ యందె దాల్చి
పావణికలు మీఱి పైఁడిమే ♦ రువులదారి
పర్వతకుమారితోఁ గూడి ♦ బయలుదేరి
చెలు వమరియుండెఁ దరుణేందు ♦ శేఖరుండు.

తే. గీ. అనిన విని యంతిపురిఁ జేరి ♦ యనువుమీఱి
చెలులు గై చేసికొని చెంత ♦ నిలిచినంతఁ
గొలువుసింగారములఁ జెందు ♦ కొండ ఱేఁడు
ముఖు లెదుటఁ జేర మదిని స ♦ మ్మదము మీఱ.

సీ. అరజాఱుసిగమీఁద ♦ విరిమొగ్గసరి చుట్టి
జాళువాజంటరు ♦ మాల గట్టి
సొగసుకస్తురిపట్టె ♦ సోగనామము దీర్చి
మెసలెడుకుంకుమ ♦ మెఱుఁగొనర్చి
డంబుముత్యపుచేస ♦ రం బొకచే నాని
చీనాగొలుసు లొక్క ♦ చేతఁ బూని

సత్యభామాసాంత్వనము.

పాలకాయొంట్లును ♦ బావిలీ ధరియించి
ప్రోదిగాఁ జెవుల జ♦వ్వాది నించి

తే. గీ. తళుకుజిగిమించు సరిగంచు♦[illegible]
వ్రాఁతపనిదుప్పటిని వల్లె♦వాటు [illegible]
కడఁక తగ నెంచి కొల్వుసిం♦గార [illegible]
చేసికొనె శౌరి యెన లేని♦ చెలువుమీఱ.

తే. గీ. వెనుక నెదుటను నిలిచిన♦వెలఁదు [illegible]
దనమొగముఁ జూడ సామియుం♦[illegible]
కోమలజడవ్రేటులును పచ్చి♦గోళ్ల [illegible]
లెన్ని చూచిన ననఁ డేమి ♦ [illegible]

వ. తదనంతరంబ నితంబినీనితంబ విలంబమాన [illegible] మ్మలును, కంజాననాచరణకంజసింజానమంజుమంజీర[illegible] [illegible] పాణిపంకరుహాచంకనత్కనక కంకణ [illegible] లును, [illegible] కబరీ నిబిరీ సమరువక కురువక [illegible] [illegible] పుష్పంధయస్తనంధయ ఝుంకారంబులును, [illegible] విజయహుంకారంబులును, వివిధ[illegible] [illegible] విరళనాదంబులును, గ్రమ్ముకొన [illegible] [illegible] సామియును ముందుముందుగా నానంద[illegible] [illegible] జెందిరవ్వవన్నె గంధపుష్పావళ్ల చెందమ్మి రేకుల [illegible] [illegible] నంత.

[illegible] రాజులు నగరి♦బైల రయమ్ముగ నేఁగఁ [illegible]
[illegible] చిఱుత♦బోడికలు న్నికటోర్వి [illegible]
[illegible] వాలంగురవ♦ణంబున కట్టికవారు గొల్లలు
[illegible] గడుబ♦రాబరి సేయ మహాద్భుతంబుగన్.

సీ. జలుగొల్సు లెనయించి ♦ బండ్లపై నుంచి కుం
కుమ నించుబంగారు♦కొప్పెరలును

కాపుగుబ్బెతగుంపు♦మూపులపై నుంపు
గందంపురతనాల ♦ బిందియలును
చిఱుతనీమందంపు ♦ చేఁ బూనుపవడంపు
గోనబుకస్తురిగాజు♦కుండకవలు
జతగూడి వెలిబొక్క♦సమువారిచేచిక్కి
హావణించువన్నెగం♦దవడితట్ట

తే. గీ. లావెనుక సూడిగమ్ముల♦హస్తములను
గచ్చుతట్టలరాణించు ♦ కలువపూల
చెండ్లు పలువన్నెపన్నీటి♦గిండ్లు తావి
విరులు నేతేర నెనలేని♦వేడ్క మీఱ.

తే. గీ. తనియఁ గన్నాఁగి వెన వసం♦తమునఁ దోఁగి
సొరిదిగా జొత్తుపావల♦సొబగు హత్తు
వింతదగువీధి నిరుగడ ♦ వెడలె నంత
సొగసు వెలయింపుహరికొల్వు ♦ సూళెగుంపు.

ఉ. మన్ననయమ్మగారు లోగి♦మానికపుంజిగిపేరు లాని ము
న్మున్నుగఁ బోవ నావెనుక ♦ మూవరసాసులు సందడించఁగాఁ
గన్నెలు వేనవేల్కరుని♦కైదువలో కడవన్నెబొమ్మలో
వెన్నెలసోగలో యనఁగ ♦ వెంబడిగా నడతేర నిచ్చలుల్.

సీ. భృంగఝంకారంబు♦రీతి నుపాంగంబు
ఘుమ్మన ఘక్కఘిం♦ఘిమ్మనంగ
నిల్చి నాదించుతం♦త్రీవాద్యములసుతి
ఘుమ్మనఁ జెంగుత♦ఝ్ఝుమ్మనంగఁ
జిఱుతమద్దెలతోడి ♦ చిఱువీరణపుసద్దు
ధిమ్మన దిమ్మొధిం♦ధిమ్మనంగ
జిలుగైనవరలహా♦చ్చిలు శేషనాదమ్ము
ఝుమ్మన నిల్వుతోం♦తొమ్మనంగఁ

తే. గీ. జంద్రవలయమ్ము సారంగ ♦ జవిలిబాజ
మురళి ముఖవీణె తిపిరి కి♦న్నెర కమాచి
తాళమును వేటుగజ్జెలు ♦ దవిలి రక్తి
గుల్కఁ గంధర్వమేళంపుఁ ♦ జెలులగుంపు.

తే. గీ. సరససాంబ్రాణిధూపముల్ ♦ చౌకళింప
గెలుపుపద్యంబులను వంది♦నులు నుతింపఁ
గెలన నుడిగంపుజవరాండ్రు ♦ కెలసి చూడఁ
బసిఁడిపావడ లాడ రా♦జసముతోడ.

మ. ప్రపదం బానుక కుచ్చెలల్ మెఱయఁగాఁ ♦ బాలిండ్లపైపై నొయా
రవుపైఁట ల్వెడజాఱ లేనగవు మీ♦ఱ న్వచ్చి దేవేర్లు నె
య్యపుమాటల్ పలుకంగ రాధ యడపం♦బానంగ మ్రోలన్ బరా
కు పరా కంచును వేత్రిణుల్ పలుక వ్యా♦కోచస్మితాబ్జాస్యుఁడై.

సీ. మెఱపులఁ దళుక్కొత్తి ♦ నెఱతనంబున హత్తి
వలగొన్న యల నీల♦జలధరంబొ
సొలపులసొంపెక్కఁ ♦ పలుచుక్కఁగమి నిక్కఁ
సరస దోరయనుండు ♦ చందురుండొ
మిసమిసల్వొలయింపు ♦ పసిఁడితీవియగుంపు
పొదలియుండెడు కల్ప♦భూరుహంబొ
మణిశిలాకలు నిండ ♦ మలసి బెళుకుచునుండ
నలువొందు నల రోహ♦ణాచలంబొ

తే. గీ. యనఁగ శృంగారసర్వస్వ ♦ మవని ముంచి
మించి కంటికి సాక్షాత్క♦రించి నటులు
పొగరుచిగురాకుఁబోండ్లతో ♦ నగరు వెడలె
మందరధరుండు మన్మథ♦మన్మథుండు.

మధురగతిరగడ.

అప్పుడు శ్రీపతి ♦ నాత్మల మెచ్చుచుఁ
గప్పురగంధులు ♦ కెడఁకల హెచ్చుచు

మునుకలు గను జను♦ముగుదలఁ గనుఁగొని
వెనుకొని యరసెడు♦వెలఁదులఁ గనికని
చెలిమియు బలిమియుఁ ♦ జెలఁగఁగ మతిమతి
యెలమిని నొండొరు ♦ లిట్లని పలికిరి
పైఁబడ నేటికె ♦ పంకరుహేక్షణ
ప్రాఁబడె నీ కీ♦పదటము లక్షణ
చెనకుచు హరి ద్రో♦చిన నేఁ ద్రోచితి
ననవచ్చెదు నీ ♦ వదె సాత్రాజితి
చిత్రముగా హరి ♦ చెనకిన నేటికి
మిత్రవింద నీ♦మెరమెర లేటికి
నాడెను రుక్మిణి ♦ హరితో ముచ్చట
యేడ దప్పు మన ♦ కీలవ మిచ్చట
కందువతోఁ బతి ♦ గనె నంతంతకుఁ
జిందురవారము ♦ చేరె సుదంతకు
కౌతుకునడలు పె♦క్కులు జాంబవతికి
హితవులు గలయది ♦ హృదయమునఁ బతికి
నౌర చూపు మొగ ♦ మరసెను భద్రకు
నేర మయ్యెఁగదె ♦ నిన్నటినిద్రకు
చుట్టుక హరితో ♦ సూరకుమారిక
గుట్టుబయలుగా ♦ గొణిగెను శారిక
యీయెడ రాధిక ♦ యెంతటిచిన్నది
మాయురె హరిమెడ ♦ మలయుచునున్నది
కోమలవల్లికిఁ ♦ గొసరుచుఁ జేరెను
సోమునిబావకు ♦ జుమజుమ మీఱెను
కలహించుట నీ♦ఘనతకు మేలా
కలభాషిణి నీ♦గాయక మేలా
మందరధరుపై ♦ మమతలు ద్రోయకు
చందనరేఖిక ♦ చనె నాచాయకు

సత్యభామాసాంత్వనము.

సరసరసముగ నిడె ♦ సందడిఁ గూడెను
క్రొంకవే దానికిఁ ♦ గుబుసము వీడెను
పసుపడ హరిచే ♦ బంతులరువ్వులు
మొనసెను దానికి ♦ మునిమునినవ్వులు
నెలంతకు నూరక ♦ నీవిక జాఱెను
పాలుప్రగ హరితలఁ ♦ పులు చేకూరెను
పడఁతికి గుబ్బల ♦ పైఁట తొలంగెను
కపటము హరి క ♦ గ్గలమై పొంగెను
ముమ్మగ నది విరి ♦ మొగ్గలఁ జల్లెను
వెన్నునిమదిలో ♦ వేడుక చెల్లెను
నావ్రముఁ దమి మ ♦ న్ననయుం గాటము
గా వెలయఁగ హరి ♦ గనె సయ్యాటము.

తే. గీ. అటుల సయ్యాటములఁ దేలి ♦ యుపవనులఁ [illegible]
ప్రాక్ష చంద్రుడు శృంగార ♦ పూర్ణుఁ డగుచు
నగరు వెలువడి నెఱసీటు ♦ నడలతోడఁ
జెలులతోఁ గూడఁ బురవైరి ♦ చెంతఁ జేరి.

వ. నాటకశాల యచ్చరల ♦ నాట్యము చంద్రవతంసుచందము [illegible]
దేవళయందముం బురము ♦ తీరును వీథులసొరు నెంచి లో
నా రేక మెచ్చి విస్మయము ♦ సమ్మదముం బొదలంగఁ దాను [illegible]
[illegible]ంబులు జ ♦ గద్విదితప్రతిభానుభావులై.

తే. గీ. శివునకును మ్రొక్కి యనుపమ ♦ శ్రీల ♦ [illegible]
యిందుధరుసమ్ముఖమున నొ ♦ క్కెడను నిల్చి
యాదిని జయంతుఁ బ్రద్యుమ్ను ♦ సర్జునాది
నృపతులను బిల్చి కుంకుమ ♦ నీటఁ దేల్చి.

ద్వి. ఆ వెనుకఁ గవివరేణ్యుల
నా వెనుకఁ బుధులు గాయ ♦ కావళిఁ గరుణా

భావనచందనసజలధా
రావితతిన్ ముంచి పనిచె ♦ రాజస మొప్పన్.

ఉ. ముందుగఁ బోవఁ బంచె నల ♦ ముగ్ధశశాంకకళావతంసు నా
సందడిఁ బోయె నచ్చరల ♦ సంఘము బోగపుటింతిగుంపు తా
మందగతుల్ సాగ న్వెనుక ♦ మానవతు ల్గొలువన్ బ్రతోళికా
ళిందమునం జెలంగి మరు ♦ లీల వసంతము లాడి వేడుకన్.

కం. ఏడక శౌరి వసంతము
లాడన్ కుంకుమరసంబు ♦ లపుడు రహించెన్
జూడంజాలక సవతుల
సూడున మహిఁ గ్రోధరసము ♦ చూపెడు మాడ్కిన్.

తే. గీ. ఉదయభాస్కరు మొరయించి ♦ యువిద యొకతె
శౌరిపైఁ గల్వపూబంతి ♦ సరగ వైచె
నెలఁతపై నొక్కతన్వి ప ♦ న్నీరు నించె
నేసెఁ గల్లరిగొల్ల నా ♦ యిక్కు వెఱఁగి.

తే. గీ. తిరుచిగురాకులందె ప ♦ న్నీరు నించి
యచ్యుతుఁడు నొక్కకొమ్మతో ♦ మ్మప్పళించి
యింతి మర్మంబు విడు మని ♦ హెచ్చరించె
నిఱుకుచనుదోయిపదు వక్కి ♦ చఱచినట్లు.

ఉ. తమ్మిలకోరిఁ దాల్చుదొర ♦ తండ్రికి పైనెరయాళి జాళువా
చిమ్మనఁ గ్రోవి నొక్కచెలి ♦ చేతులకొద్దిని చిమ్మఁ జిమ్ముతోఁ
గ్రమ్మి యురమ్మునం దొరగు ♦ [1]కప్పురపుం దెలిసీరు వొల్చెఁ జి
త్తమ్మున నున్న చంద్రునిసు ♦ ధారసముల్ వెలిఁ దేరకై వడిన్.

తే. గీ. మదనజనకునిపై నసూ ♦ మంబులు చూడ
నెదుటఁ గస్తూరి నీ రొక్క ♦ యింతి చల్లెఁ
గంసశాసనుఁ డప్పు డా ♦ కందు వెఱఁగి
గ్రక్కున మరల్చెను కళింద ♦ కన్యమీఁద.

పా. 1. కప్పురపుంజిసరు.

సత్యభామాసాంత్వనము.

సీ. బాహుమూలశ్రీల ♦ పసపు వసంతంబు
దొలుకక లేఁగొను [illegible] ♦ [illegible]
కడకంటిచూపుల ♦ కలువవసంతంబు
చిందఁ దోడఁబుసన్య ♦ [illegible]
బలుచనిచెక్కిళ్ల ♦ పైఁడివసంతంబు
నెఱయఁ జిగురుకేలు ♦ [illegible]
రహిఁ నమగుల లక్క ♦ రసపు వసంతంబు
చిమ్మఁ గాంచీనినా ♦ [illegible]

తే. గీ. సమ్మదమ్మున నవరంటఁ ♦ [illegible]
గుమ్మవిరిదమ్మిచిమ్మనఁ ♦ [illegible]
జిమ్మె హరిపైని మగుడించి ♦ [illegible]
రాజవదనాతిమూర్ధన్య ♦ భోజకన్య.

[illegible] మనంగ జాంబవతి ♦ సత్యయుఁ [illegible]
[illegible] బారుహిమ ♦ ధారలు ప్రక్కల [illegible]
[illegible] వెన్నుఁ దత్తలిరుఁ ♦ గైదువ దేవరసత్యజా [illegible]
[illegible] లాడుకై వడిని ♦ భాసిలె ప్రేంతలు [illegible]

తే. గీ. గందవడి భద్రనెమ్మోము ♦ నందుఁ [illegible]
వెన్నుఁ డేతేరఁ జన్నులు ♦ [illegible]
యణఁచెను సుదంత మరునిగా ♦ [illegible]
హత్తి గజనిమ్మపంక్తచే ♦ నొ [illegible]

[illegible] వెన్కనుండి యొక ♦ యంగన సన్న [illegible]
[illegible] ప్రవిందచచు ♦ బంతుల కుంకుమనీట [illegible]
[illegible] చిమ్మ జిమ్మ నది ♦ పీవనకెంజిగిజాలు [illegible]
[illegible] మొల్లనై బుదొర ♦ తేజము [illegible]

కం. పక్షీంద్రతురంగునిపై
[illegible] రుచి కలువదోని ♦ విధమున నిగుడన్

లక్షణ చల్లె వసంతము
నాక్షణమే కుచఘటంబు ♦ లతఁ డదుముంగిట.

సీ. ఒకసారి దనుజారి ♦ యుదుటుగుబ్బలపైఁట
హస్తకస్తూరిక ♦ నపనయింప
మఱియొక్కపరి హరి ♦ మాధవుకపుచీర
కుచ్చెలచేతికుం♦కుమము పూయ
వేఱొక్కసారి కం♦సారిచేనంటువై
గోవజవ్వాది చె♦క్కులను జెమర
మఱునారి యలశౌరి ♦ కరముగందవడిపో
నదరంటఁ బిఱుఁదుల ♦ నప్పళింపఁ

తే. గీ. జెలులనే పోఁకులను గ్రమ్మ♦చికిలిమీస
ములఁ బసపుపావడను వెన్నుఁ ♦ డలమి చిమ్మఁ
జాయయునుబోలెఁ దిరిగిన♦చాయఁ దిరిగి
రహిఁ నతఁడు వంట మడు పాన ♦ రాధ వెంట.

సీ. పావడకట్టుతో ♦ భ్రమసి తొట్రిల్లెడివారు
నొగి నీవి జాఱఁ గూ♦ర్చుండువారు
రవికవీడినఁ బైఁట ♦ రహిగఁ జెక్కెడువారు
నది వోఁ గుచము కేల ♦ నదుమువారు
తడికోకతొడనిగ్గు ♦ లదర వ్రాలెడువారు
నవోర్చఁ దళుక్కున ♦ నణఁగువారు
కుచ్చెలనెఱిక వోఁ ♦ గొంతి కొదిగెడువారు
నాభిపైపైన వె♦న్నలయువారు

తే. గీ. నగుచు నగినగి వగవగ ♦ నిగుడుపొగరు
మిగుల సొగసుగ మగువలఁ ♦ జిగురువిల్తు
మాయలను జొక్కఁజేసిన♦మరునిఁ గన్న
సామి తమిఁ జెందఁ జెందునా♦సమయమందు.

సీ. రసదాడివిలుఁ బూని ♦ బిసరుహాక్షులపైని
కుసుమాస్త్రముల నేయుఁ ♦ గొంతసేపు
కొలఁకుల జతగూడి ♦ కుంకుమనీ రాడి
కొమల నుద్దాడించుఁ ♦ గొంతసేపు
బోంట్ల నేచఁగఁజాలు ♦ భూపతిమలచాలు
వింత గన్గొని నవ్వుఁ ♦ గొంతసేపు
చెలులకు సందిళ్ల ♦ ఫలపరంపర లెల్లఁ
గొల్లగా నిప్పించుఁ ♦ గొంతసేపు

తే. గీ. ప్రొద్దు గడపుచు మకరాంకు♦వద్దు చెల్ల
నగు వసంతోత్సవం బటు ♦ లతిశయిల్ల
నెఱపి తా నెల్లపల్లవా♦ధరుల కెల్లఁ
దనివి సంధిల్ల నామాయ♦దారిగొల్ల.

వ. మఱియు నయ్యిందిరాజాని రమ్యవస్తూపహారమ్ములవలనను విచిత్రతరనీహారమ్ములవలనను విధుముఖికరారవిందవిక్షిప్తకుసుమకందుకప్రహారమ్ములవలనను హృదయమ్మున విస్మయావిహారమ్ములు రాణించఁ జంచలనయనారుణారుణ పటాంచలప్రపంచితపంచశరప్రతాపావలేపసూచన విశంకట సకుంకుమపంక సంకలనచంకనదకలంకనిజశరీరకిరణజాలమ్ములును, తరుణతరణికోటిధాళధళ్యంబును గ్రమ్మించుక్రొమ్మించు దుప్పటిచెఱఁగులు జాఱఁ గొమరుమీఱులావణ్యసారంబును లలితాకారంబును మందహాసంబును మహనీయవిలాసంబును మానసోల్లాసంబును మన్మథవికాసంబును గ్రందుకొన నరవిందముఖీబృందంబునుం దాను నమందానందంబున మందమందగతులఁ జెందలిరుపందిళ్లఁదోఁప నించునించు చారువులును మేరువులును గొజ్జంగినీటికొలంకులును గుజ్జుమామిళ్లవలఁకులును కృత్రిమకేళీగృహవాటంబులును కృతకాచలకూటంబులును జూచి శిర మూఁచి యవ్వలవ్వలదాఁటి యలరులనెలజాతరలఁ జాటి నగరప్రదక్షిణంబుగావించి నగరాజకుమారికాశంకరుల మగుడ సేవించి వారల నిజనివాసంబుల కనిచె నంత సాయంతన సంధ్యారాగమ్మే వెన్నునియంగరాగమ్ములాగునజగమ్మునునిండెఁ జండకిర

ణుండు కుంకుమభరణికిరణిఁ జరమగిరికడనుండె నంభోరుహంబులు వాడె వియోగిజనధైర్యంబులు వీడె నిందీవరంబులు విరిసె నిందిందిరంబులు మొరసెఁ గంధర్వవీరాట్టహాసంబులు వెలసెఁ గటికిచీకటి హరిదంతంబులఁ గలసెఁ దారలు మెఱసె ధవళిమ తూర్పుదెస నెఱసె జక్కవకవలు తల్లడించె జాబిల్లి యుదయించె నంతకుమున్న వెన్నెలలనిగనిగలు హత్తుపగలువత్తు లిరుగడల నడవ ముందుగాఁ గొందఱిందుముఖులు కరదీపికాదశసహస్రంబుల నాని పొలిచి సముఖంబున నిలిచి దిశల జాళువామొలామాలు నివ్వటిల్ల దివ్వటీసలాములు చేసిడాసి మారువారువమ్ములలీలల విలసిల్లు నిరుపగళ్లబారుదేరి గ్రమ్మన నమ్మదనగోపాలుండును కలితకర్ణికార కలికానుషంగ జంగమగాంగేయశైలంబు డంబున దంతపురేకుసంతనవింతపనికడానిగచ్చు పచ్చలపల్లకినెక్కి యిరుపక్కియలఁ గ్రిక్కిఱిసి దచ్చిదేరులు తచ్చనలాడ నటనాటకశాలకేలికతోడ నాపురవీధినుండి హజారంబుఁ బ్రవేశించి యంతస్థుల మించి యపరంజియిటికెలాగడపుపటికెపుఁగంబంబుగుంపు నెఱకెంపుజగతి నిగనిగదగు మగరాలకుమడికాసురేకుజోకయీడపు నీలపుగోడసడలఁ దురంగలించు చెంగటిముంగిటికిరీటిపచ్చ హెచ్చుపసరుజిగి విచ్చులవిడి పుటంబెగయువగఁజెలంగుబంగాళిపచ్చతానకపుటెంగిలీకపు బ్రాఁతతామెరపొందుఁ జెందుముత్యపుచందువాలఁ గనుపట్టె తెరమానికపురాకట్టుతొట్టికట్టినశిబికావరోహణంబు చేసి శచీవిలాసిని యనుపఁ గొందఱచ్చరలచ్చటికివచ్చి పారిజాతకుసుమబృందాది దివ్యచందనమ్ములు దెచ్చియిచ్చిన సంతసిల్లి యచ్చెలువ లేమరక నరకదైతేయబాధలవలన దాడి తడవు చెల్లె నని విన్నవించిన నాలకించి నగి జయంతు రావించి కటాక్షించి యంత నయ్యచ్చరలఁ దొలుతటియచ్చరల నగారి నివాసమున కనిచిన వేడ్కనప్పుడు సత్యభామ సరసత నవరస యని హెచ్చరించినలీలఁ జేలాగియ్య నడచి కనకకక్ష్యాంతరంబులు గడచి దైతేయుమీఁద దాడిచననలయు నని యందఱు వినునట్లుగా మందలించి కందలించినపొగరు నిగుడఁ బ్రద్యుమ్నభీమవిజయసైనేయులం గాంచి వీట జయయాత్ర చాటించ విజయభేరి వేయించ నియోగించి భోజతనయాముఖనిఖిల లలనాజనంబుల నంతిపురంబున కనిచి తోరంబగు సాత్రాజితిమాణిక్యాగారంబు చేర నరిగి యందు.

ఉ. సారసనేత్ర లారతు లొ◆సంగ వసంతముచెల్వు కొల్వుసిం
గారముల న్నడల్చి యట ◆ గ్రక్కునఁ దా జలకంబు లాడి క
న్గొరులరావి రేకపని◆గోణము గట్టుచుఁ జల్వఁ దాల్చి యం
భోరుహనేత్రుఁ డందముగ◆మోమునఁ గప్రపుబొట్టుఁ బెట్టుచున్.

కం. లోలాక్షియుఁ దోడనె హా
జీలై రా నారగించి ◆ చేఁ దొలఁచి రుమాల్
పూలును కలపము తగ బా
గాలాకుమ్మడపు లొసఁగఁ ◆ గై కొని యంతన్.

శా. శృంగారించుక శౌరి చంద్రముఖమై◆సింగారముం జూచి యు
ప్పొంగున్ డెందముతోడఁ జూపులు నయం◆బుల్ చాలఁజేకూర సా
రంగాక్షుల్ తనసైగ దెల్సి వెలిదే◆రన్ వేడ్క నాయంగనా
నంగాయోధనసాధనప్రమదధ◆న్యస్నేహసన్నాహుఁడై.

సీ. పటికపుకీల్బొమ్మ◆చిటికనెయొద్దికఁ జిల్క
గుటికలపల్లకీ ◆ గొనుచు నినుచు
సురటిరెక్కలగాలి◆సోఁకులనే మొస
గొడిగెడు సకినల◆గుంపు నింపు
[1]సద్దుసద్దన నార◆జంపు మంపులనింపు
జగజంపుజంత్రంపు◆జతలకూకి
కవలకుత్తుకహత్తు◆కవకవకివకివ
రవలతో మరుచివ్వ◆బవిరి దీర్చ

తే. గీ. నవులపుంజెందుచందువా◆తొవలపొంగు
తుమ్మెదయెలుంగుశ్రుతి గ్రమ్మ◆కమ్మపైఁడి
ఢక్కఘుమకారములమేలి◆గ్రుక్క లీను
హారువు మురువైనశయ్యాగృ◆హమ్ములోన.

పా. 1. సద్దుముద్దుల నార.

కం. విరికుచ్చు హెచ్చుగచ్చుల
తఱిమెనపగడాలకోళ్ల ♦ దంతపుపనిచ
ప్పరమంచంబున ఘుమ్మని
పరఁగెడుసేవంతిరేకు♦పానుపుమీఁదన్.

చ. చికిలిమెఱుంగుకెంపురవ ♦ చెక్కడపుం జిగిడంబకంబు మో
రకొణిగె నంటఁ గట్టినజి♦రాపనిమేలరవిప్పుదీర్పుకో
రకములనింపు సంపఁగిక♦రాళము నోరతురాయిసోఁకని
య్యళ వసియించుహారలత♦లాడఁ దలాడను చేయి యూఁదుచున్.

కం. వసియించ శౌరిసరసన్
మిసమిసమనుగబ్బిగుబ్బ♦మెఱుఁగుపయఁటలో
మసలఁగ నెఱమోహాపురా
జసపుం దరితీపుతోడ ♦ సత్య వసించెన్.

తే. గీ. కాంత యటువలె వసియించి ♦ కొంతసేపు
మంతనముతో వసంతపు♦మాట లాడఁ
బ్రొద్దు గడపుచు నున్న ది♦పూవుఁబోఁడి
యని యుతాళించి యెనలేని♦హాసు మించి.

కం. పనిలేనిమాట లాడుచుఁ
దనమైచే మేని సోఁకఁ ♦ దప్ప బెణఁకుచున్
వనజదళాక్షుఁడు మాటలఁ
దనియక మదిఁ బొంచియుండెఁ ♦ దహాతహా మీఱన్.

కం. రమణుఁడు పొంచుట తనచి
త్తములో నెఱుఁగ కట మాట♦దారిగ నగుతా
గమకించి కుఱుజు తెలనా
కుమడపు మొనపంటఁ గఱచి ♦ కొ మ్మని యొసఁగెన్.

చ. ఒసఁగినయంత వింతగను ♦ హుమ్మని కమ్మనిమోవి నోరఁగా
దుసికిలసీక యమ్మడుపు♦తోడఁజుఱుక్కున నొక్కె శౌరి సం

తనమును సిగ్గు నెగ్గుమెయి♦తగ్గును సీత్కృతిజగ్గు మొగ్గరా
జనమును మీఱ బోటిమెయి♦సంఘటిలం గటిలగ్నపాణియై.

కం. పెదవిచుఱుకంటు సతి పతి
కెదురెక్కుచు గోర నదిమి ♦ యెదను చనుమొనల్
గదియించి కాటు సోకినఁ
గదియంబడి నిల్చె వెల్చె♦కైవడి నంతన్.

చ. ఉరమున గుబ్బలాని హరి♦యుల్కుచు మాటలఁ దేర్చి పల్కుచున్
తరుణిని నిండుకౌఁగిటను♦దార్చి నయంబులొనర్చి హామికల్
బెరయ బిరాలునన్ బొటన♦వ్రేలునఁ గుచ్చెల రెమ్మి నీవి వోఁ
బొరలి చివుక్కునం గదిసె ♦ బోటియుఁ దా నెదురెత్తు లియ్యఁగన్.

కం. అటువలెను శౌరి కదియుచుఁ
గుటిలాలక జొక్కమలుకు♦గ్రుక్కులు రహిఁ బి
క్కటిలన్ ఘుమకారము సం
ఘటిలన్ బకదారిరవలు ♦గలిబిలి సేయన్.

కం. కుతికంటుమొదలఁ గదురఁగ
గతిపెక్కుల నిలిచి నిలచి ♦ కమ్మలు గదలం
జతగొని ముంగర పొదలన్
కౌతకక మణితంబు సలిపెఁ ♦ గోమలి యంతన్.

సీ. అధికహస్తగ్రాహ♦శిథిలకుంతలవాల
మాతతశ్రమకణో♦ద్యత్కపోల
మామృష్టఘుసృణది♦వ్యచ్చిత్రనికటాల
మన్యోన్యరచితాట్ట♦హాసలీల
మధిగతసుఖ మనం♦గామీలితనిపాల
మాప్రయోగక్షతో♦ష్ఠప్రవాళ
మలఘువక్షోజక♦ట్యామర్దనస్ఫాల
మాకీర్ణకుసుమశ♦య్యానిచోళ

తే. గీ. మవిరళావ్యక్తవాగ్జాల ♦ మతికరాళ
మాత్మపులకాంకురనిరాళ ♦ మమితఖేల
మగుచు మరుఁ డిచ్చుఁ గొలువుండి ♦ నగుచు మెచ్చ
నమరి నిరతంబు మెఱసెఁ ద♦త్సమరతంబు.

కం. చిఱుమూల్గు లూరడింపులు
గరిసింపులు గాయకములు ♦ కసరులు కొసరుల్
మురిపెంబులు సరసంబులు
మెఱయఁగఁ దరుణియును హరియు ♦ మెలఁగుచునుండన్.

ఉ. చొక్కక చొక్కినట్లు మఱి♦చొక్కియుఁ జొక్కనియట్లు చొక్కి పైఁ
జొక్కినయట్లు మేలువగఁ♦జూపుచు వాతెఱకాటు మేపుచున్
మ్రొక్కుచుఁ దక్కుచు న్వాయల♦ముద్దులఁ బెట్టుచుఁ జెక్కుగొట్టుచున్
చక్కెరబొమ్మ యోరటిలఁ ♦ జక్రధరుం డతివిస్మితాత్ముఁడై.

కం. ఔడుగఱచి చనుపొత్తుల
జో డరచేతుల నడంచి ♦ సొగసి దురుసుగా
వీడక విడుచుచు మఱిమఱి
కూడక కూడుచుఁ గరంచెఁ ♦ గోమలి నంతన్.

కం. ఇంమసుఖసమరతం బా
చందంబున వెలయ విభుని♦చరణంబులపై
నందుకొని లాగి కుచని
ష్పందనను రమాంగి వీఁగి ♦ పైకొనువేడ్కన్.

కం. పయికొనియును కంసాంతకు
పయి బరు వానకయ పొదలి ♦ భామామణి త
త్ప్రియలీల కలరి మఱిమఱి
నయముగఁ గొలిపించె శౌరి ♦ నానాగతులన్.

సీ. వీఁగి సన్నం బైన♦లేఁగౌను వణఁకంగ
నుదుటుగుబ్బలు మాటి ♦ కుబికి పొంగ

మొగిలిరేకులనూనె♦ముడిచిందు లెనయంగఁ
దళుకుఁజెక్కిళ్ల క♦మ్మలు చెలంగ
మెఱపుహొంబాళెపు♦సర మల్లలాడంగ
మెఱుపులవలెఁ దొడ♦మిం చెసంగ
నిలువక రవలయం♦దియలు ఘల్లు మనంగఁ
గవగూడి విడిగాజు♦రవ చెలంగ

తే. గీ. సంగన చెలంగె నపుడు ర♦థాంగపాణి
యంతరంగంబునకుఁ జాల ♦ వింత గొలిపి
జంతవగ చూపుపంతుమై♦సరులకోపు
మీసరం బైనమరుసాము♦పై సరంబు.

కం. ప్రియుఁ డుబికి మోవి గొరయం
బయిపయి మో నిచ్చి యిచ్చి ♦ పడఁతుక జడియన్
నయముగను చెమటఁ దడియన్
మయిసుడియ న్మెఱసెఁ గాంత♦మగపొగ సంతన్.

మ. కొఱపల్కుల్ రవగుల్కుచిన్నెలును, కెం♦పుల్ నిక్కుమేలన్నులున్,
తరమావా తెరతేనెజున్నులును, ని♦ద్రామేనిడాల్ హొన్నులున్,
చిఱుగోరింపులనింపుచన్నులు, హొయల్♦చేకొన్నవాల్గన్నులున్,
హరి కెంతేఁ దమి రేఁచె బోటి మగన♦య్యాటంబు వాటింపఁగన్.

సీ. చిఱుదొండపంటికెఁ ♦ జిలుక చేరినలీల
వరునివా తెర నొక్క ♦ వ్రాలివ్రాలి
కరికొమ్ము గుద్దిన♦కరణి గుబ్బల బిమ్మి
యెమ్మెకానియురమ్ము ♦ గుమ్మి కుమ్మి
వెడవిల్తుచేఢక్క♦నుడికారములపోల్కి
బకదారివగరవల్ ♦ పల్కిపల్కి
పలుమాఱు పొదలుచుఁ ♦ బైపాటుదురుసాఁగి
లకుముకివలె బయ ♦ లాఁగియాఁగి

తే. గీ. పులకమొలకలు నెలకొన • లలితనఖర
కలితకటిగళసుఖజల•స్ఖలనసమయ
విరళవిరళోక్తిమై లోఁగి • వీఁగి తనిసి
మగనిఁ దనియించె నొయ్యారి • మమత మీఱి.

తే. గీ. అటులు విహరించి దంపతు • లచటినుండి
బయలుదేరి వసించి చ•ల్వలు ధరించి
మగుడఁ బాన్పునఁ బవళించి • మమత మించి
యంచితోల్లాసముగ నిదు•రించి రంత.

చ. తిమిర మడంగెఁ గ్రుంగె నలు•దిక్కులు జారకులంబు సాంధ్యనా
సమితి చెలంగెఁ బొంగె మది•జక్కవకుం గుతుకంబు పక్షినా
దములు గడంగె నింగెనసెఁ • దామరపుప్పొడిగుంపు సూర్యబిం
బ మట వెలింగెఁ జెంగె నతి•మంజులగౌరవకైరవద్యుతుల్.

వ. అప్పు డప్పద్మలోచనుండు కప్పురగంధియుం దానును మేలుకాంచి కాల్యకృత్యంబులు నిర్వర్తించి పౌలోమీప్రహిత పారిజాతకుసుమజాత కుంకుమపంకసంకుమదమృగమద జాంబూనదాంబర చంకనదలంకారుండై పువ్వుఁబోఁడితోడ బువ్వంబు నారగించి తదీయముఖతామరసదత్తకర్పూర పీటికాతిసురభిళవదనార విందుండై వేదండగామినీకుచమండలోపధానంబు నం జేరి వింతహాయలు మీఱియుండె నయ్యెడఁ బ్రద్యుమ్నుండు సద్యస్తన విజయయాత్రాముహూర్తంబు సమీపంబయ్యె నని యేకాంతంబుగా విన్న వించిన నన్నతోదరి యంతకుమున్న వెన్నునిపయనంబు తనకు మన్నన క్రొన్ననఁబోఁడులవలన విని నిశ్చితప్రయాణయు విభుప్రస్థానవార్తాజాయ మానవిరహాతరళీకృతప్రయాణయునగుచుఁ గలితమధుకైటభనిరాస కంస శాసనా నీవు నరకాసురవిజయంబు సేయుట యీదేవసమాజంబునకు నేఁ దెలుపఁదగినది గావున భూమివారు చూడ స్వామివారితోడనే నన్నుం దోడుకొని విజయంబుసేయవలయు నని యెచ్చరించిన మచ్చెకంటినిం జూచి మదనజనకుం డిట్లనియె :—

చ. వెఱవక పోరు చూచుటలు ♦ వెన్నెలకుప్పలో కాక గవ్వలో
గురుగులో బొమ్మరిండ్లో మఱి ♦ గుజ్జనగూడులో పెండ్లివీడులో
పోరిఁబోరి నిచ్చలుక్ విసరు♦పువ్వులరువ్వులో తేటనవ్వులో
యరయరు కార్యముల్ మృగము ♦ లట్లు వెలందులఁ దెల్ప శక్యమే?

సీ. పాటలాధర[1]యాట♦పాటలో యింక ని
శ్శంకశాత్రవవీర♦హుంకృతములు
బోటు లాడెడిపూల♦యేటులో రిపుకోటి
నాటితకరవాల♦పాటనములు
తేటలాగునఁ జిల్క♦మాటలో యక్షత
ప్రతిపక్షభటరూక్ష♦భాషణములు
నీటు లానెడు వీణె♦మీటులో హుంకార
చంకనదరిచాప♦టంకృతములు

తే. గీ. బోటు లాసించుముత్యాల♦పేటులో ర
ణాంతదుర్దాంతకుంతప్ర♦హారధార
లుబిద యిది చండితన మని ♦ యుండియుండి
యకట యీవేళ సంగ్రామ♦యాత్ర యేల.

చ. ఉవిదలతోడ మర్త్యుఁడు ర♦జోర్వికిఁ బోవుట యెట్లు పోయెనా
బవరము చేయుదానవుల♦పైఁ బడి చూపుట యెట్లు చూపెనా
యవిరళబాణజాతముల ♦ నంగనఁ గాచుట యెట్లు కాక నీ
నవతులు విన్న నెట్లు మఱి ♦ [1]శారదపూర్ణనిశాకరాననా.

కం. మానవసమరమువలెనా
మానవతీమణి యివేటి♦మాటలు బళిరే
దానవరణభీషణదశఁ
దా నవలా చూతు ననుట ♦ తగునే యెందున్.

పా 1. యాల♦పాటలా. పా. 2. శారదపూర్ణసుధాకరాననా.

కం. అన విని మిటారి వగజిగి
కొనగుబ్బల నతనివెన్ను గోరాడుచు మూ
పునఁ దనమో మిడి కులుకుచు
వనితామణి యిట్టు లనియె వల్లభుతోడన్.

చ. వలవనిచింత యేల యదువల్లభ కల్లభయంబు ప్రోదియుం
బొలుచుట స్వామివల్లఁ గద పుట్టు జగంబుల కెల్లఁ జెల్ల! నేఁ
దెలియ నటంచుఁ బల్కితివి తీరుగ నేణకులంబు గబ్బిబె
బ్బులిఁ గనుకైవడి న్వడి రిపుల్ నినుఁ గన్గొని నిల్వనేర్తురే.

కం. సాధారణనరునికి నా
యోధనముల్ రిపులు ననెదు యోజన తగుఁగా
కీ ధాత్రి నీమహాత్త్వ మ
సాధారణ మగుట నిట్టి శంకలు గలవే.

కం. ఆఁటది రారా దనునీ
మాటవలన నేమి త్రిపుర మర్దనుఁ డని మున్
బోటులు సిక నొకప్రక్కన్
గాటపుతమి నాని గెలుపుఁ గైకొనలేదే.

చ. అవునవు నెన్నిమాయలు సురాసురకోటిఁ దృణీకరించునీ
కవుఁగిటిగూఁటిలోఁ జిలుక కైవడి నిచ్చ వసించుబోటికిన్
బవరము చూడరాదొ పెర వారులు నుగ్గొనరించరాదొ దా
నవు లన నెంత రాక్షసజనంబులు దైత్యులు నెంత శ్రీపతీ.

చ. సవతులు విన్న నె ట్లనుచు సంతస మొప్పఁగఁ బల్కి తీవు మా
సవతులవల్ల నో వెఱపు సామికి నేఁడు నవంబె యైన యా
దవకులచంద్ర నన్ను దయ దప్పక దోకొనిపోవఁగావలెన్
బవరము చూడ నాసతుల పాదము లాన మరల్పరాకుమీ.

కం. అనిన నగి మగుడఁ దనచె
క్కు నొక్కి ముద్దిడుచు వేఁడుకొనఁగా నెనగా

నని మురిపెపుమాటల నం
గన గట్టిగ మనవి దెల్పఁ గమకించంగన్.

మ. సకి యొక్కర్తు పరా కనన్ విజయుఁడున్ సైవేయమాద్రేయభో
జకుమారాదులు భీముఁడు న్వడిగ రాఁ సద్యశ్శుభాపాదనో
క్తికమాహార్తికలోక జీవ జయ వాగ్రీతిన్ ముహూర్తంబు చే
రిక యాటన్ హరి లేచె లేచినయొయారిన్ మక్కువం జూచుచున్.

ఉ. చూచినకాంతునిం గనలి చూచుచు నే మనలేక నవ్వుచున్
దాచతురాలు గావునఁ దదాత్యసమాగతబాంధవాళిపై
మోచినగుట్టుతోఁ దలుపుమూలకు నేఁగుచు మ్రొక్కి సామికిన్
ధీచతురన్ వయస్యఁ గొని దీవనవీడె మొసంగె సొంపుగన్.

వ. ఇవ్విధంబునఁ దన్వంగి దీవనవీడె మొసంగ నంగీకరించి హావుసు మించి యంతకుమున్న దొరఁకొన్న విజయభేరీనినాదంబు విని యచ్చటికి వచ్చినవై దర్భిముఖనిఖిలవిధుముఖీజనంబుల నెల్ల సాదరవిలాసమందహాస వీక్షాలీలాసవిశేషపోషణమ్ములతమకమ్ము కెరలించి తన్నివాసమ్ములకు మరలించి కరారవిందకలిత విజయకరావలంబుం బంది విలంబమానజాంబూనదాంబరవిభాకదంబంబు ప్రతాపంబువిధంబున భుజంబునఁ దొంగలింప దిగంగనాతరంగితాశీర్వచనరచనానుభావభూదేవ బలదేవ వసుదేవ నందాది గురుబృందానుమతిఁ గైకొని నగరు వెలువడంగ హెచ్చరించిన నగుచుఁ జంచలహృదయకంచుకవ్యాహారసాహానినాదంబు సందిల్ల రాజీవాక్షుండు తేజీనెక్కి యిరుపక్కియల బవిరిగాఁ గ్రిక్కిఱిసి హాజీలై తేజీల నెక్కి కుమారలోకమ్ము నల్లుంద్రుము కమ్ముకొని రాఁగ నమందమందగతుల ముందు వెనుకఁ గొందఱెన్నఁదగుమన్నెవార లేనుంగుల నెక్కి రాఁగ సంవర్త సమయవర్తితావర్తసఘూర్ణమానార్ణోరాశి జంఘాలతరంగసంఘాతసంఘర్షణ జనితనిర్ఘోషణపోషణనిపుణదుందుభిబృందకందళితనినాదమ్ముల సమదహృదయపుటభేదనమ్ములు చాటి యాపుటభేదనమ్ము దాఁటి తమకంబు బైటగమకంబుగా షావణించినకలువకలువడంపుచలువనెత్తావి ఘుమ్మన గొప్పకురువేరుచప్పరంబునడాసి తురంగావరోహణంబు చేసి యచట నగుశుభ

నిమిత్తంబులకు సంతసిల్లి మనంబున భవానీశంకరులకుఁ బ్రణమిల్లి చతురంగ బలంబును వెన్నాడి వచ్చి గుమిగూడి యుండుటం జూచి యేచి కరువలి దిండిచండి దొరతండంబుగుండెనంజుడు నంజుసంజకెంజాయకఱకుటెఱకలు గలుగుపులుఁగుమన్నీఁడనయెప్పటిపటానిం దలంచె తలంచిన నతండు వెండి బిరడజిగిమెండుకొన వేఱొక్కనడ బ్రహ్మాండమధ్యంబునం బొలిచినవగ వచ్చి నిలిచినం జూచి కటాక్షించి సకలబలసహితుండై తదీయస్కంధారోహణంబుఁ జేసి యతివేగంబున సాగరాంతరాకాశపథంబునం జని యున్నిద్రశరభసైరిభశార్దూలంబు నుదగ్రహరిణగజగవయకులంబు నురుతరసాలతమాలమాలతీహింతాల తక్కోలంబును జృంభమాణనిర్ఝరిణీశతసముల్లోలకల్లోలంబును మణిమయగుహావిహారిదానవదంపతీ విలసనోద్వేలంబు నున్మీలితకుముదకమలసముదయసముదంచిత కాసారతీరోపవనపర్వాసుపర్వామితసర్వర్తుకుసుమ మకరందతుందిలాలవాల మ్మగు కనకమహాకుత్కీలమ్ముఁ జేరి యగ్గిరియందు నిచ్చలపుపచ్చికబయళ్ల గరుడుని డిగ్గి యందు నిష్యందమాన సలిలబిందుపిండీకృతయజ్ఞభుగ్జలదకుంతలాదృగ్జలరుహ ప్రాగ్జోతిషపురకలిత విఖ్యాతినరకదానవశుద్ధాంతకాంతాకుచకుంభగుంభితమసృణజరీజృంభమాణ పరిమళఝరీసందానితమందపవనకందళమ్ముల సేదదేరి పరిజనమ్ముల నెల్ల నియోగించి పాళెంబు విడియించె నంత.

తే. గీ. చిగురుఁబోఁడి ముకుందుని ♦ నగర నుండి
తలఁపు వెనుకొనఁ గనకసౌ ♦ ధమ్ము నెక్కి
కోమలతో మంచిశుభశకు ♦ నములు గాంచి
సామినెమ్మోము మఱుఁగైన ♦ సంచలించి.

కం. రతనంపుగవాక్షులలోఁ
బతిఁ గనుఁగొనునంచు వదన ♦ పద్మ మొదిగియున్
సతి యెఱుఁగక మై మఱచిన
గతి నుండఁగ నిలిపి చెలిమి ♦ కత్తియ లంతన్.

కం. ఇదిగో ముకుందుఁ డనినన్
మదిరేక్షణ తిరిగి చిత్ర ♦ మధ్యతలమునన్

సదయునిఁ గనుఁగొని యావిభు
పదములపై వ్రాలి సోలి ♦ భగ్నాశయయై.

తే. గీ. మదిని నెలకొన్న రుక్మిణి♦మాయఁ దగిలి
కలనఁ గై వచ్చుజయలక్ష్మి♦వలనఁ జిక్కి
మఱియు వేవేలుచెలువల♦మరులఁ గెరలి
నన్ను రానిత్తువా నీవు ♦ నలిననాభ.

కం. కాంతల నందఱ మును శు
ద్ధాంతమునకు ననిచి నాగృ♦హమునకు నీ వే
కాంతమున వచ్చి కలియుట
యెంతయు బలవంత మనుచు ♦ నెఱుఁగఁగనైతిన్.

మ. అని ప్రాణేశ్వరునేర మెంచ నవలా♦లాడన్ జెలుల్ భోజనం
దన నీక్షింపుము ముంగట న్నగుచుఁ గాం♦త ల్గొల్వఁగా నున్న దం
చును చేఁ జూపినఁజూచి నవ్వి సఖి యం♦చుం జేయి చేయూఁతగాఁ
జనుచున్ బంగరుమెట్లవెంబడిని రం♦జన్మంజుమంజీరయై.

సీ. చెలువునిపై బాళి ♦ సెలవుముట్టినజాలి
మొలక లెత్తువిరాళి ♦ మోహరించ
వెడనడలహొరంగు ♦ విడికమ్మలమెఱుంగు
గ్రమ్ముగుబ్బలపొంగు ♦ ముమ్మరించ
కలకఁబాఱినయొప్పు ♦ తొలఁకఁబాఱినవైపు
తలిరువిల్తునితూపు ♦ తారసించ
చిగురువాతెరటెక్కు ♦ చికిలిచూపులచొక్కు
చిఱునవ్వొలయుచెక్కు ♦ జేవురించ

తే. గీ. చెలులు మునుమున్నుగా నేఁగి ♦ కలువరేకు
సెజ్జ హవణించ మెల్లనఁ ♦ జేరి శిశిర
మారుతోదారతుహినకా♦సారతీర
చంచదుద్యానసీమ నా♦సత్యభామ.

వ. తదనంతర కథావృత్తాంతం బెట్టిదనిన.

ద్వితీయాశ్వాసము.

మ. మహీసంక్రందన, [1]క్రందనందనసుమ
న్మందార, మందార దు
స్సహసంస్పర్శన, స్పర్శనాతిగదయా
సద్భావ, సద్భావన
న్మహిళాభావిత, భావితార్క్యభుజసీ
మాధామ, మాధామవి
గ్రహితాలోకన, లోకనవ్యనయనా
భాచంద్రభూచంద్రమా.

కం. కరుణావరుణాలయ నత
భరణా శరణాగతారి♦పార్థివ సుగుణా
భరణా వరణాంచితపుర
తరుణా యరుణాబ్జసద్రు♦తాయతభరణా.

కం. ద్రాక్షాశిక్షానుక్షణ
రక్షోక్తికృతవినోద♦రక్షితపక్షా
లక్షణలక్షితవీక్షా
దక్షిణసింహాసనేంద్ర ♦ దయితకపీంద్రా.

మత్తకోకిల.

ప్రాక్కుటీవిజటీనసాదర
పద్మభూభుజగాదరా
ధిక్కృతార్యమహాభరాధర
తీక్ష్ణఖడ్గరణోదరా
న్యక్కృతారిధరావరా దర
హాసగమ్యసరాదరా
చొక్కనాథనృపాలసోదర
స్ఫూర్తితామరసోదరా.

పా. 1. క్రందనందితసుమ.

సత్యభామాసాంత్వనము.

గద్యము.

శ్రీ [illegible] చరణారవిందమిళిందాయమానాంతరంగ
[illegible] విజృంభమాణసారసారస్వతసుధాతరంగ
[illegible] విరచితవిద్యాధిదేవతాసంభావన [illegible]
[illegible] కమలాకాంతకరుణాకటాక్షలక్షితసర్వ [illegible]
[illegible] మరకతవాచికాకనకాందోళికాదిరాజోపచార [illegible]
[illegible] విహారవల్లకీవాదనధురీణవర్ణగీతాదిగాం
[illegible] కల్పనాప్రవీణ కామాక్ష్యంబికానాగ [illegible]
[illegible] కలితసకలబాంధవహృదయానందన
శ్రీ [illegible] కవితాకర సుకవిజనవిధేయ శ్రీ [illegible]
[illegible] నామధేయప్రణీతం బైన సత్యభామా
సాంత్వనం బనుమహాప్రబంధంబు
[illegible] ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

సత్యభామాసాంత్వనము.

తృతీయాశ్వాసము.

శ్రీ శృతకరుణాశృంగా
రాక్రాంతసమగ్రగుణగ♦ణాలంకారా
విశ్రుతకీర్తివిహారా
యాశ్రితమందార ముద్దు♦లక్ష్మిరిక్షారా.

తే. గీ. అవధరింపుము జనమేజ♦యక్షితీశ్వ
రునకు నావ్యాసమునిశిష్యుఁ ♦ డనియె నిట్లు
పాళె మటువలె విడియించి ♦ ప్రౌఢి మించి
పరిజనముతోడఁ బసిగాపు♦పాదుశాహు.

సీ. జాతిపచ్చలజోతి ♦ లాతిగాఁ జూచుమ
జ్జాతిపసరువన్నె♦రీతి సరిగె
కుట్టునాతిపతిమె ♦ గుజ్జరాతివిఖ్యాతి
సకళాతిబిళ్లజాం♦దికసరాతి
మేకరంగిహారంగు ♦ టింగిలీకపురంగు
లైనయుపగ్గపునిగ్గు ♦ లోనర లగ్గు

సత్యభామాసాంత్వనము.

ముగ్గడితపునిల్వు ♦ మగ్గపురుతకల్వు
పరఁగెడిపట్టుచా ♦ పలను బెట్టు

సీ. చుట్టుఁ గనుపట్టు రతనాల ♦ కట్టుపనుల
చేకకంబాలు పగడంపు ♦ మేకు లుదిరి
కలశములపక్కి దొరడాలు ♦ కలికితాపి
మీఁచె సొమ్మైన కుతినీగు ♦ జారులోన.

[illegible] దాఁటి యటు ♦ ముంగలిగద్దియఁ గొంత సేపు [illegible]
[illegible]ముకఁ గొల్వుఁ జేసి మఱి ♦ మంత్రుల రాజులఁ బంపి [illegible]
[illegible]భామ జత ♦ నయ్యా యనక వడి లేచి [illegible]
[illegible] బమ్మెన న ♦ కాసిగుజారునఁ జేరి యచ్చ[illegible]

[illegible]వాయలక సుకువు ♦ పట్టుతల్గడయుఁ బక్కదిండ్లుఁ [illegible]
[illegible]ముతీవాసులు బటువు ♦ బిళ్లలు సూరెపుటంపు[illegible]
[illegible]కంబుహాన ♦ సొంపులయింపుల నింపు కెంపురా
[illegible] నల్లసిలు ♦ దంతపుమంచముమీఁద వింతగ.

[illegible] బవళించి యాయుధచయం ♦ బౌచుట్టునక [illegible]
[illegible] గనుగీటి క్రొంజకెలిగా ♦ జాబాకుదా [illegible]
[illegible] పానుపుక్రింద నుంచి రహిని ♦ క్కంజెంగటక [illegible]
[illegible] పెదయూడిగా లెదుటఁ జు ♦ ట్టుం గొల్వ [illegible]

[illegible] కొక ♦ పాటిగ మీసము దువ్వి యున్నరఁ
[illegible] పక్కనగు ♦ నొంటిగఁ జెక్కిటఁ జెయ్యి [illegible]
[illegible] చిత్తమున ♦ రాజినపూవిలుకానిబాణపుక
[illegible] సత్యపయిఁ ♦ జెందినమోహము మోహరింపఁగ [illegible]

[illegible] మనమున నొనరం
[illegible]కన్నీరు దొరఁగ ♦ నెక చిత్తముతో
[illegible] వల వొఁపక
[illegible] సత్యాహాపు ♦ తహాతహ మీఱక.

వ. ఇవ్విధంబున నవ్వివ్వచ్చుబావ జవ్వనిహూవు తలపోసి తలపోసి
గాసి దొరంగి కరంగినమనమున నెవ్వగ నివ్వటిల్ల నివ్వెఱఁగు సంధిల్ల నవ్వ
వ్వాలం బొఱలుచు నాఁపరానితాపరాశిం జెరలుచు నల్లనల్లన మెల్లమెల్లన
నుల్లంబునఁ బల్లవించుతల్లడంబున నెల్లదెసలు నిరులుకొన మరులు కొనసాగ
ఈశ్వరా సాగరావారితంబగు [1]సిశిఖరిశిఖరభాగం బెక్కడ నాద్వారకాపురం
బెక్కడ నే నెక్కడ నింతి యెక్కడ నీ శైలంబునకుఁ బొలోమిమగని
జాలంబున నేల వచ్చె నీవలపుదండు నేలీల నెమ్మది నుండు నెపుడు నాతప
ములు పండు నేవేళ లీలావతి నాప్రక్కలో మక్కువఁబండు నిండుపొగరున
నున్నయన్ననఁబోఁడికి నెవ్వరు నాబన్నంబులు విన్నవించువారు వియోగం
బేలాగునంగడతేరు నని తనుఁ దానె పలికిపలికి యులికియులికి తిగిచి కన్నుల
మొగిచి యన్నువకలికిపై నెలకొన్న తనభావంబునకు దైవంబునకు నగచి
నగచి యుసుగని నగచిడిముడిగెడసి యెడనెడ యని నడగనియగు చిలుక
నెడఁ గని పై నడరి పడంతిమగతుడుముపిడుములం బడ గడగడవడంకి వెడ
వెడపడవందొడరుదు రుసుతొగకీరుసుదొరయరిమురిగరగరింగరువమున మురు
నమరఁ బరిపరివిరిగొరక మరిమారి బరపి చిరచిర నెరపి దిరదిరం దిరుగ
సరగున డిందినడెందఁబునఁ గ్రందుకొనువెత చిందులసందులజబ్బువారమై
యుబ్బుదీర వెఱచి మోమువిచి తోన [2]తెలిసి సొలసిసొలసి యులసియులసి
మిసమిసనొసయ నొసపరి పసరుచెంగావిరంగున కుదురుకొన కట్టువన్నె
జంటకట్టునుదురు తెరపి రుమాలతోడ జాఱుసిగ వీడ బావిలీముత్తియం
బించుకించుక తొలఁగియాడ మెఱుంగుబంగారుదుప్పటిజాఱ మే నెల్లఁ
జెమట లూర నంగాంగములబలిమి మెడల ముంగాముురము చేసరము సడల
నురమునందుఁ దగుహారుమంజముత్యాలతావళంబులు కగ్గ నుల్లానంబు తగ్గ
నుల్లంబునఁ దలంపులు నెగ్గ డగ్గఱి తివాసుల నున్నమన్ననచెలికాండ్రతో
మందలించిన నంద క్షేమందురో యనుచింత నోహటిల్లి కొంతయూరడిల్లి
యాత్మగతంబున.

మ. మెలతల్ నాజయయాత్రలోఁ దమకుఁ దామే యాసుకోఁ జూడఁగాఁ
డెలి సాలోనసె చిన్నవోయి తమి చింతి ల్లింత నంతంతఁ దాఁ

పా. 1. నివ్వరాహశిఖరభాగం. పా. 2. లేచి సొలసిసొలసి.

బలుకన్వచ్చి భయంబు సిగ్గు జమిలిం♦పఁగ చెప్ప లల్లార్చి చే
పులపై దేర్చినముద్దరాలితరితీ♦పు ద్దెల్ప శక్యంబులే.

చ. కులుకుమెఱుంగుగబ్బివలి♦గుబ్బ లురంబున నాని కిన్కఁ జేఁ
బలుకుట మాని పాదముల♦పైఁ బడి దిగ్గన లేచి బాష్పముల్
దొలఁకఁగ వెంట జంట ననుఁ ♦దోఁకొనిపోయినఁ గాని తాఁ
చెలిమిని విన్నవించుచెలి♦నేటికి నాఁటికిఁ గ్రమ్మఱించితిన్.

చ. ప్రమదలు లేనిచో మనసు♦రాయి గదా మగవాని కంచు నే
రములు దలంచ కంచు నను ♦ గ్రక్కున నక్కునఁ జేర్చుచు
క్రమమున వత్తు నన్నగమ♦కంబును లోఁ దమకంబు హెచ్చ
గుములుచునున్నయాకొమెర♦కొంకు దలంకును నెన్న శక్యమే

ఉ. వైరుల గెల్చి నే మరలి♦వత్తు ననన్ బొటవ్రేల నేలపై
గీఱుచుఁ దారుచుం దలుపు♦క్రేవల నావల నిల్చి పొమ్మనన్
నో రొకయింత రాక దయ♦నూల్కొని దీవెనవీడె మిచ్చి క
న్నూచఱలుగొన్నయామృగుద♦సోయగ మేయుగమందుఁ గందు

సీ. గజకేతువాతసం♦గతిని సేనలదుమ్ము
లెరలంగ నెపుడు నేఁ ♦ దిరిగిచూతు
వెన్నానికొనివచ్చు♦మన్నీ ల్వరా కనఁ
దిరుగుచో నెపుడు నేఁ ♦ దిరిగిచూతు
మావంతు వెడలించు♦పూవుతోరణముల
సరణి నే నెప్పుడు ♦ తిరిగిచూతు
గవను లడ్డముదేరి ♦ యవలఁ బో బయ లాని
తేఁకువ నెపుడు నేఁ ♦ దిరిగిచూతుఁ

తే. గీ. బయనమై తేజి నెక్కి నే ♦ బయలుదేఱి
కనకసౌధాగ్రములకూకి♦కవలగూళ్ల
యిండ్లకడ నెక్కి పోరన♦గండ్లచక్కి
శకునములఁ గోరుదయచూపు ♦ సకియచూపు

కం. చూచెద నన్నను మనసునఁ
జూచుటయే కాక పోయి ♦ చూచుట యెపుడో
యాచంపకాంగి కైపులు
నాచూపుమెఱుంగుకోపు ♦ లానగు వైపుల్.

ఉ. దానిహొరంగు దానిజిగి♦దార్కొనుచెక్కులరంగు దానినె
మ్మోవినలుంగు దానితొడ♦మించుబెడంగును దానినవ్వుపు
వ్వానమెఱుంగు దానిబిగి♦వట్రువగుబ్బలపొంగు నెంచినన్
మానస మయ్యయో మరుని♦మాయలఁ జొక్కెడి నేమి సేయుదున్.

సీ. పక్కవాటుగఁ గొంత ♦ పడ కిచ్చి తమి నెచ్చి
కసివోక తె మ్మని ♦ కొసరునేర్పు
ఉబికి పెందొడ లెక్కి ♦ యెదుటు గన్పడ నిక్కి
యొడికట్టు గదియించు♦నుబ్బరంబు
ముద్దిచ్చి లాలించి ♦ మొనగుబ్బ లానించి
[1]బిఱబిఱ గమకించు♦నెఱతనంబు
పొగ రాని తెగఁబూసి ♦ పొగడపూవిలుకాని
[2]జోడన ల్గొనియెడి♦కోడిగంబు

తే. గీ. కరఁగి కరఁగించి రతులయ♦క్కఱలఁ గెరలి
తనిసి తనియించి చెమటచి♦త్తడిని దడిసి
సుడిసిపడి చల్లఁగా వ్రాలు♦సుదతిమేలు
మఱచెద నటన్న నిఁక నేను ♦ మఱవలేను.

ఉ. కొప్పునఁ బూలు చెక్కి వెడ♦కోపము దీరఁగ మ్రొక్కి తేనియల్
చిప్పిల మోవి నొక్కి నును♦చెక్కిలి ముద్దిడి తక్కి వేడుకల్
చొప్పడ నొక్కి చక్కి తమిఁ♦జొక్కి కవుంగిటఁ జిక్కి చక్కియా
యొప్పులకుప్పచొప్పెఱిఁగి ♦ యూరటఁ దేరుట లింక నెన్నఁడో.

కం. కాంత చిఱుప్రాయమున నే
నంతిపురిం జేర నరుగు♦నప్పుడు తా నా

పా. 1. చిఱునవ్వు పొడమించు. పా. 2 జాడ నన్గొనియెడి.

సత్యభామాసాంత్వనము.

[illegible]తులకన్నను ముందుగఁ
[illegible]తులు మెఱయుంగ వచ్చి ◆ పైఁబను వేసి [illegible].

[illegible] మెఱుఁగుచన్ను లుర◆ముం గదియించి [illegible]
[illegible] గ్రుచ్చి యెత్తి దయ◆తో మరునిల్లు [illegible]
[illegible]యుచుఁ బ్రేమదొట్టి మయి◆జుమ్మన [illegible]
[illegible] సంచునానాగను ◆ తన్వి తలంచు[illegible]

[illegible]. మిన్నఁ బొత్తిననాఁడే ◆ మేలుమే లనఁగ[illegible]
దిన్నె లెత్తిననాఁడే ◆ నన్ను [illegible]
కన్నె [illegible]ననాఁడే ◆ మోహంబు [illegible]
మొనలు చూపిననాఁడే ◆ [illegible]
బటువు మీటిననాఁడే ◆ దిటముగాఁ [illegible]
మునుపు గాంచిననాఁడే ◆ [illegible]
[illegible]కైన తగునాఁడే ◆ డాక [illegible] సవరించి
జో డైననాఁడే మె◆చ్చులు [illegible]

తే. గీ. మగువపాలిండ్లతోడ నా◆మనసు [illegible]
నింతయై యంతయై మఱి ◆ యెంత [illegible]
గంతుసామ్రాజ్య మేలంగఁ ◆ బంట[illegible]
నాకలికి పొందు నే నెట్లు ◆ లేక [illegible].

[illegible] సరాతిగవాక్షు◆లన వచ్చుజాబిల్లి
యునుకుచేతులకుఁ జే ◆ [illegible]
[illegible]కానఁ గ్రమ్మ◆వలిగాలిమొలకల
యుద్దవళ్లకు మూల ◆ నొదిం[illegible]
[illegible]నుంచుక యున్న ◆ బాకుదారిజవాది
కావలిమోముగా ◆ సఖికియ[illegible]
[illegible] గుమ్మ◆తిమేలుకట్టు పు
వ్వులకుమ్మదుమ్ముల ◆ కలికియుం[illegible]

తే. గీ. కలికి తలపోసితలపోసి ♦ కడఁకఁ బాసి
పలికి యళికీరములహాళా♦హాళికి నళికి
మేనిగాసికి వెత లూఁది ♦ దానిమీఁది
దయ యెటుల దాఁతు నెటుల నే ♦ దండు సేతు.

సీ. అలవోక కువిదయం♦దెలపల్కు వినవచ్చుఁ
దడవుగా విన్న ని♦ల్కడకు రాదు
నిలిచిచూచిన బోటి♦నెమ్మనిజిగి దోఁచుఁ
గనుఱెప్ప లల్లార్పఁ ♦ గానఁబడదు
కోరినప్రోయాలి♦గుబ్బ లురము సోఁకుఁ
దాళి చే నంటెనఁ ♦ దగుల వేమొ
యూఁగుబ్బుగాఁ గొమ్మ♦యంగవాసన వచ్చు
నాఁగి మూర్కొన్న వో♦నటమటించు

తే. గీ. నేపునను గ్రోల సఖిమోవి♦తీపు సోఁకు
మరలికొన నాల్కఁ జెనకిన ♦ మాయ మగును
మోహభారంబొ విరహంబొ ♦ ముమ్మరంబొ
యే మని తలంతు మదిలోన ♦ నింతిరంతు.

ఉ. ఇంతకుఁ దెచ్చెఁ గంతుఁ డిఁక♦నెంతకుఁ దెచ్చునొకో వసంతుఁ డా
వంతయుఁ దాళతే నిపుడు♦వంత తనంత దురంత మయ్యె లోఁ
జింత నిరంతరం బటులు ♦ చింతిలిచింతిలి కాంతలీలఁ దా
నెంత కృశించెనో మగువ ♦ యెంత తపించెనొ యేమి యెంచెనో!

చ. కల గనినట్టు లయ్యె నల ♦ కల్కివిలాసము దాని కల్కి య
చ్చెలిని దలంచ నట్టిదయ♦చిల్కినబల్కినఁ మెచ్చుకొందు లోఁ
గలఁగితి బేలపోల్కి నల ♦ కామునిముల్కికి నుల్కియుల్కి యా
చిలుకలకొల్కి యెన్నఁటికిఁ ♦ జిత్తము రంజిలఁజేసి యేలునో.

కం. పడవకయి వచ్చి యిడుమలఁ
బడవశమా తియ్యవిల్తు♦పడవాల్ వగచే

జడిసె మది తడసెఁ గోరిక
లెడసెఁగా చంద్రునికి మాకు ♦ నే మందు నయో.

ఉ. చక్కిలిగింతజోకలకు ♦ సారెకుసారెకు నవ్వఁబోక యే
మొక్కలిపీఁకచే నపుడు ♦ ముద్దులు వెట్టిన లోనుగాక తా
మక్కువఁ జూపరాక తొలు♦మాలిమిమేలిమి లేక గోరునన్
పొక్కిలి నొక్కనీక చల♦పోరు నొయారిని జేరు టెన్నఁడో.

ఉ. ప్రాణుల కెల్ల లోకమునఁ ♦ బ్రాణమె హెచ్చగు నేణనేత్ర యా
ప్రాణముకన్న హెచ్చిటులు♦ప్రౌఢి వహించినవన్నెలాఁడి నా
ప్రాణము కావఁగోరి కద ♦ భావమున న్నెలకొన్న దైన నా
ప్రాణము ప్రాణనాయికను ♦ బాసిట నిల్చుట పాడి యౌనొకో.

సీ. చక్కెర యన్నింట ♦ జాణ నిద్రాహారాంత
కారి కురుజుతేనె♦గరిగె పచ్చి
కస్తూరిపిణె బం♦గారుతీఁగె యొయారి
జీవరత్నము రామ♦చిలుక కన్నె
లేడి కలికి వన్నె♦లాఁడి చిత్తరుబొమ్మ
కులుకులగని ముద్దు♦గుమ్మ కొమ్మ
జాజితేజీకూన ♦ చక్కఁదనమ్ముల
యిక్క తళుక్కను♦చుక్క మరుని

తే. గీ. ఢక్క సురతపుసుల్తాని ♦ చొక్కుమందు
బరణి లేగుజ్జుమామిడి♦పండు మెఱసి
నిలుచుక్రొమ్మించుమురువు ప♦న్నీటిచెఱువు
దానినెడఁబాసి యీవేళఁ ♦ దాళఁజాల.

కం. అని చింత చేసి వింతగ
దనుజాంతకుఁ డంత నమ్మ ♦ తనమానసమం
దునఁ గొలుఁ వుండెడిచెలిఁ గని
కనికరమునఁ బల్కె నేస్త♦కాండ్రు వినంగనన్.

ఉ. నమ్మితి నీపదమ్ములు మ♦నమ్మునఁ గ్రుమ్మెదుఁ గమ్మతమ్మివిల్
రెమ్మచుఁ గమ్మవిల్తుఁడు మ♦రీమరి గ్రుమ్మిన సొమ్మసిల్లితిఁ గ
ఘమ్మన వీడియం బొసఁగి ♦ గ్రక్కున నక్కునఁ జేర్పరాదకో
కొమ్మ యదేమి నీకరుణఁ ♦ గోరక యూరక యుండనేర్తునే.

కం. నేరక యీవిధమున నే
నూరక యుండఁగ నయో వి♦యోగంబుననే
కోరక నీ వెటు లుండెదు
వారకమా మనలవలపు ♦ వనజాతముఖీ.

చ. కెల సొకమాట దీసి గిలి♦గింతలు రంతుల నుబ్బఁజేసి మై
యలఁతలు దీర డాసి బిగి♦యారఁ గవుంగిటఁ దోసితోసి క
గ్గొలుకులు దేలవ్రేసి తమి♦గుబ్బతిలం జెయివేసి యుండుటల్
తలఁచిన గుండె ఝల్లుమని ♦ తా నదరీ బెదరీ తలోదరీ.

సీ. ఊడిగంబులు చుట్టు ♦ నున్నారు గాని యో
యతివ నీచెలి యొక్క ♦ తైన లేదు
సరిగెకుట్టునకాసు♦ తెర యున్నదే కాని
రమణి నీసరియైన♦ ప్రతిమ లేదు
కలువపూవులమేలు♦కట్టు లున్నవి కాని
సుదతి నీయరచొక్క♦ చూపు లేదు
రుటమైనహూంబట్టు♦బటువు లున్నవి కాని
వనిత నీచంటిగుం♦పెనలు లేవు

తే. గీ. ఏమి సేయుదు నే నందు ♦ నెచట నుందు
నెవ్వరిని వేఁడుకొందుఁ బోం ♦ దెందుఁ జెందు
వంత మెద మెండుకొనునట్టి♦వట్టిదంకు
చేయఁగా వ్రాసెఁ దలవ్రాఁత ♦ చెనటిధాత.

చ. మరుగణమందు నెగ్గి మును ♦ మంచము డిగ్గినఁ జేలివల్వ నే
దురుసున రెమ్మనం గినుక♦తోఁ గని నాతోడ వ్రాలి దుప్పటీ

చెఱఁగున మేను గప్పుకొని ♦ చింతిలి [1]నావదనంబుఁ జూచి క్రొ
మ్మెఱ నగి యార్చునీసొగసు ♦ మానిని యింకొకనాఁడు గల్గునే.

సీ. పూపచన్నులు కేలఁ ♦ బుణికి పట్టెడువేళ
నదరంటఁ గొనగోట ♦ నదుమ వెఱతుఁ
జక్కెరకెమ్మోవి ♦ చవిఁ జూచుతఱిఁ దావి
చొక్కుచు మొనపంట ♦ నొక్క వెఱతుఁ
గులుకు పుట్టఁగఁ గొంత ♦ కొనగోర గిలిగింత
తనువుచో మర్మముల్ ♦ చెనక వెఱతు
నలమి పై రెద నుంచి ♦ యాదరింపుచు మించి
బిగియారఁ గవుఁగింటఁ ♦ బెనఁగ వెఱతుఁ

తే. గీ. బరువము లెఱింగి యీరీతి ♦ వెఱచివెఱచి
సేవఁ జేసితి నింక నీ♦చిత్త మెఱిఁగి
కొలుతు దయఁ జూడు రసదాడి♦విలుతుచేతి
తలిరు జముదాడి క్రొవ్వాఁడి♦తలిరుఁబోఁడి.

మ. కుచము ల్చేతులు వియ్య మొందఁ బులక♦ల్గులొ్కొంద నందంద చే
రుచు మైఁ జేఱుచుఁ గన్నరో మనము నే♦ర్పుల్ చెందఁ బూల్చింద నా
స చెలంగన్ మది పొంగఁగా నెమురునుం♦చా లెక్క యుయ్యాల లూఁ
గుచుఁ బై నాఁగుచుఁ బల్కొన ల్మదుపునొ♦క్కుల్ చెక్కులింకెన్నఁడో!

చ. వికచపయోజనేత్ర యొక♦వేళల నెమ్మొయి జుమ్మనంగ నే
రక తమి సందు జీర నడ♦ప్రాలుచు సోలుచుఁ బ్రేమఁ దేలుచున్
పకపకనవ్వి కే లొడసి♦పట్టుచుఁ దిట్టుచుఁ జెక్కు గొట్టుచున్
చికిలికడానిపై సరము ♦ చేసిన దెం తని చింత చేసెదన్.

కం. అది సొగ సౌ నది మన సౌ
నది నయ మౌ నదియె తాళు ♦ మది నిలుకడ యం
చెదు రెత్తుచుఁ దమి హత్తుచు
ముదితా నీవెపుడు సురత♦మున మెచ్చెదవో.

పా. [1] నావదనంబుఁ బూని.

సీ. కాపురం బాద్వార♦కాపురవర మయ్యె
నునికి నీరతనంపు♦మనికి యయ్యె
గీము నీపడకింటి♦మోముమేడల నయ్యె
ఠావు నీచనుదోయి♦తావు లయ్యె
నిమ్ము నీమెయితావి♦గ్రమ్ముమాళిగ యయ్యెఁ
బజ్జ నీవు వసించు♦సెజ్జ యయ్యెఁ
దావలం బెన్న నీ♦కేవలాదృతి యయ్యె
నెళవు నీనునుఁజూపు♦సుళువు లయ్యె
తే. గీ. వెలఁది దైవంబు మాయ గా♦వించి మించి
పడనగోడవలు దలపెట్టి♦కడఁక పుట్టి
యట్లు నను పీడఁజేసిన♦యందువల్లఁ
గటకట బిడారుగా నయ్యెఁ♦గా గుడారు.

సీ. అయ్యొ పళ్లెము వెట్టి♦రని పల్కు నొక్కర్తు
వనిత కాచుకయున్న♦దను నొకర్తు
పాలును రసదాడి♦పండ్లిడె నను నోర్తు
ననపాన్పు హావణించి♦రను నొకర్తు
ముడిపూవులును గంద♦వడి యుంచి రను నోర్తు
విను నమురే యాయె♦నను నొకర్తు
విన్యాల నెందాఁక♦వినుబాళి యను నోర్తు
మన సెక్కుడను సామి♦కను నొకర్తు
తే. గీ. పరిజనుల నిండ్ల కనుపఁగాఁ♦బలుకు నోర్తు
తనర వరుసలు దెప్పించు♦మను నొకర్తు
నందు హెగ్గడికత్తె లి♦ట్లందు రిందుఁ
జెలియ మగకాపురం బెంత♦చేసెఁ జింత.
సీ. తమలంబుమార్పుల♦తమి యుబ్బు గెరలించి
చూపుమార్పులను గ♦చ్చుల నటించి
తొడుకుచేమార్పుల♦దుడుకులు పచరించి
తొడసందుమార్పులఁ♦గడిమి నించి

మోవిమార్పులఁ గొన్ని ♦ ముద్దులు హావణించి
ప్రక్కమార్పులఁ గొంత ♦ టెక్కు మించి
కౌఁగిటిమార్పుల ♦ గమకముల్ పుట్టించి
పడకమార్పుల నిండు ♦ కడఁక గాంచి

తే. గీ. చేరిమఱి కేరజమ్ములఁ ♦ గేరి తూరి
తూరి యొకదారి బకదారి ♦ దారి మీఱి
యులికి పల్కుచు మన మపు ♦ డున్నవితము
మదిఁ దలఁచ గుండె యదరీని ♦ మరుపఠాణి.

ఉ. పుత్తడిబొమ్మ నీవు సుర ♦ పొన్నలపొన్నలపూలు గోయఁ జే
యెత్తిన గుబ్బ యుబ్బునపు ♦ డే నడుమన్ వడి నుల్కి కుల్కుతో
నుత్తర మీక నెచ్చెలియ ♦ లున్నెడ కేఁగుచు వారిఁ గోన చే
యెత్తఁగ నీదుతే టచట ♦ నేమొకొ యంటి వ దివ్వ డెన్నదన్.

కం. ఎంత నుతియింతుఁ గలలోఁ
గాంతును గమకింతు వేడ్కఁ ♦ గాంతును మఱి మే
ల్కాంతుఁ బలవింతుఁ గాఁగాఁ
గంతునిచే రంతు తాళఁ ♦ గలనా లలనా.

సీ. గబ్బినున్ననుదోయి ♦ గజనిమ్మపం డ్లొత్తి
తనుగతశ్రమవారి ♦ ధార లొత్తి
కమ్మనివీడెంపు ♦ కవణంబు హత్తించి
మొలనవ్వచలువపొ ♦ త్తుల బిగించి
పచ్చగాజులడాలు ♦ పసరారఁ బట్టించి
లలితసంకుమదతై ♦ లంబు నించి
రహి మీఱఁ జూపుక ♦ ప్రపువత్తు లెనయించి
పదము లత్తుకజోక ♦ పట్టు పూన్చి

తే. గీ. యెమ్మెతోఁ గ్రమ్మి వలరాచ ♦ కమ్మతమ్మి
గుమ్మతీగమ్ముజొమ్ముగా ♦ యమ్ము దూన

మానవతి! వెఱ్ఱితన మీవు ♦ పూన కున్న
నిలువరింపదు ప్రాణమ్ము ♦ నిజముసుమ్ము.

తే. గీ. ఇంతి లోఁజూపు నిల్పి ని ♦ న్నెంచియెంచి
యుసురు మని యాఁచి వెతఁ దల ♦ యూఁచియూఁచి
కాంచి శృంగారదేవత♦గాఁ దలంచి
నోమి నను లూటి చేసెద ♦ వేమి బోటి.

కం. నిను నేఁ గలయం గోరఁగ
నను నీ వెడబాఁసి యుంట ♦ నాయం బగునే
తనువులు వేఱైనను మన
మనసులు చెలి యేక మగుట ♦ మఱచితి వేమే.

ఉ. ఏమని హెచ్చరింతు నిఁక ♦ నెంతని కంతునిబాము లెంతు నా
యామనిచేతిరంతు లహ♦హా యెటు లాత్మ గణింతు నీదుహం
దేమఱినట్టు లయ్యె మది♦నెంతయు వింతలు సేయుచున్నవే
తామరసాక్షి యక్షులకుఁ ♦ దావకరూపవిలాససంపదల్.

సీ. వింతవింతగ నావు♦లింతలు గ్రమ్మంగ
మొలనూలిగంటలు ♦ పలుకరించుఁ
గోర్కులు తెరలెత్తి ♦ కొనసాగి క్రమ్మంగ
గుబ్బలహారముల్ ♦ గులుకరించు
సెక దీర చెక్కులు ♦ ముకుళించి క్రమ్మంగ
తళుకుగాజులనాదు ♦ తొలకరించు
నరగింట నంటి ని♦ద్దురమబ్బు గ్రమ్మంగ
నులుకుపల్కుల మేను ♦ పులకరించు

తే. గీ. నించుతమి మించువెత యగ్గ♦లించురుటము
దిటము చలియించుఁ జెలికోర్కె ♦ పుటమరించు
జేవురించును మది చూపు ♦ జేవురించు
నెటులు వేగింతు నెటులు నీ♦సటలు గాంతు.

కం. వేసరి నీవిరహంబున
వేసవికిం జిక్కుతరువు♦విధమున నిపు డ
య్యో పోమరినై స్రుక్కితి
నీసారదయారసంబు ♦ నించవె చెలియా.

సీ. ఉవిద నీకెమ్మోవి♦చవులెంచి చవు లెంచి
కండచక్కెరమీఁదఁ ♦ గసరు పుట్టె
వెలఁది నీమాటలు ♦ వివరించి వివరించి
జుంటితేనియమీఁదఁ ♦ గంటు దోఁచెఁ
బడఁతి నీపాలిండ్లు ♦ పరికించి పరికించి
దాలిమ్మపండ్లపై ♦ బాళి దొరఁగెఁ
దరుణి నీచిఱునవ్వు ♦ తలపోసి తలపోసి
యారఁగాఁగినపాలు ♦ నరుచి మించె

తే. గీ. జలజలోచన నీమేను ♦ తలఁచి తలఁచి
యపుడు చిలికినవెన్నపై ♦ హావుసు మానె
నొక్కదిన మొక్కయుగముగా ♦ నున్న దైన
నేల నామీఁద ననఁబోఁడి ♦ యింత మోడి.

సీ. మొక్కలిదొరలచే ♦ మ్రొక్కించుకొనువాఁడ
ముగుదరో నీకు నే ♦ మ్రొక్క నెంతు
గడిమన్నెవా హాడి♦గము సేయఁదగువాఁడ
నువిద నీపాదంబు ♦ లొత్త నెంతుఁ
బరులచేఁ గాఞాంజి ♦ పట్టించుకొనువాఁడ
భామ నీతమలంబుఁ ♦ బట్ట నెంతు
నరులచేఁ బావడల్ ♦ హావణించుకొనువాఁడ
వెలఁది చేలను నీకు ♦ వీవ నెంతు

తే.-గీ. వొడిసి మరునంపఱులచేత ♦ మిడిసిమిడిసి
తడసి ధైర్యంబు నిలుపఁబో ♦ కెడసియెడసి

యడసి యే నిన్నుఁ జేరమి ♦ జడిసిజడిసి
పడఁతి యీతేప మది లజ్జ ♦ విడువుఁ జూప.

సీ. పసిఁడికుండలు గాంచి ♦ పాలిండ్లుగా నెంచి
పదరి చేతులకొద్ది ♦ నదుమఁబోదుఁ
గెంపుబేసరి గాంచి ♦ కెమ్మోవిగా నెంచి
మొక్కంట మునిపంట ♦ నొక్కఁబోదుఁ
జీనియద్దము గాంచి ♦ చెక్కిలిగా నెంచి
ప్రేమ మీఱఁగ ముద్దుఁ ♦ బెట్టఁబోదుఁ
గమ్మతామరఁ గాంచి ♦ నెమ్మోముగా నెంచి
మనసారఁ దావి మూ♦ర్కొనఁగఁబోదు

తే. గీ. నిలిపి పలికెడుస్వరకూకి ♦ మెలుపు గాంచి
వలచి మణితంబుగా నెంచి ♦ పలుకఁబోదు
నింతి నీమాయొ మరుమాయొ ♦ యెఱుఁగలేక
యకట యీరీతి భ్రమసి నే ♦ వెకలినైతి.

మ. వనితా ముత్తెపుపంటివింటిమొగలీ♦వజ్రేఁడు హా యంచుఁ గ్రొ
న్ననలేఁదేనియబేజుమాల్ చిగురుఖం♦డా గుమ్మి యొక్కుమ్మడిన్
కనుఱెప్ప ల్మొకుళింప డెంద మదరన్ ♦ కంపంబు పై నొప్పఁ బ
ల్కనగన్ మేల్కనఁ జూడఁగూడక రసా♦లం బంటి కేల్ ముట్టితిన్.

మ. కడకంటన్ ననుఁ జూచి యేచి మదికాఁ♦కల్ దీర్చి మన్నింపవే
గడెసే పైనను తాళఁజాలఁ జెయి సోఁ♦కన్ తగ్గు నీసిగ్గు నీ
తొడనిగ్గుల్ నడజగ్గు నావలపు దం♦తుల్ వెట్టు నీగుట్టు నీ
యొడికట్టున్ జనుకట్టు నెంచి మిగులా♦నుప్పొంగెడి న్వేడుకల్.

కం. [1]అటమీఁదటిదుర్దశ నే
నెటువలె వివరింతు సీర♦జేక్షణ నీవే
దిట మొనరింపక యుండినఁ
గటకట నా కెవ్వ రింకఁ ♦ గాఁగలవారల్.

పా. 1. అటమీఁదటిదశ వశమే.

సీ. ప్రక్కలోఁ బవళించి ♦ పదము పై హావణించి
యచ్చోటు గదియించి ♦ హాసు మించి
జిగిగుబ్బ లానించి ♦ బిగియ సం దొనరించి
పెదవి కెంపులు నించి ♦ బెద రణంచి
మో విచ్చి తేలించి ♦ ముద్దాడి లాలించి
ముందుగాఁ గదియించి ♦ మోహరించి
యలసి నీ వలయించి ♦ చెలఁగి న న్నెలయించి
పుంభావ మొనరించి ♦ బుజ్జగించి

తే. గీ. వేగ నభిముఖివై తోన ♦ విముఖ మగుచు
భ్రమణ మొనరించి రమణఁ బ♦రా కటంచు
మురువుతో వ్రాలి నీమేని♦యొరపు లెల్ల
నింక నొకసారి దయసేయ♦వే యొయారి.

కం. ఉమ్మలిక మయ్యెఁ జామా
కొమ్మా లతకూన ముద్దు♦గుమ్మా నారీ
నమ్మితిఁ బల్కు మొయారీ
యి మ్మగునామీఁదిప్రేమ ♦ యేమాయె నయో.

సీ. చల్లఁగా మనసు రం♦జిల్లఁగా నీచేత
వెలఁదిరో యెపుడు నే ♦ వీణె విందుఁ
బొందుగా వీనుల♦విందుగా నీచేతఁ
గలికిరో యెపుడు నేఁ ♦ గథలు విందుఁ
దేటగాఁ దేనెచి♦ట్టూటగా నీచేత
నతివరో యెపుడు ప♦ద్యములు విందు
హరువుగా బకదారి♦మురువుగా నీచేతఁ
గొమ్మరో యెపుడు ప♦ల్కులను విందు

తే. గీ. ననికి దళకర్త నంపక ♦ యకట నేనె
యేల వచ్చితి వచ్చిన♦యింతి నిన్నుఁ

దోర్దండదీప్తస్థలము దో♦ర్ద్రోణ కలిగె
నేలలు నేఁ దాళి భరియింతు ♦ నీవిరాళి.

కం. ఆన విని చెలికాం డ్రందఱు
ననునయవచనముల నించి ♦ యలరించి భయం
బు నయంబు దగన్ ఫణిశా
యిని కలవింకుంను వినఁగ ♦ నిట్లని రంతన్.

సీ. పురవడిగా నీతి♦సరణిఁ దెల్పెడుమంత్రి
జనులతోఁ గార్యయో♦జనలు లేక
రాయసమ్ములవారు ♦ ప్రౌఢులై వినుతించు
దినసరివక్కణల్ ♦ వినుటలేక
మొలకువ ముందుగా ♦ దళకర్తలను బిల్చి
యట నిటఁ బంపువె♦ట్టుటలు లేక
బలిమిగా నుండున♦క్కళమువారికిఁ దెల్పు
టకు వేత్రులను పంపు♦టలును లేక

తే. గీ. వృష్ణిభోజాంధసింధునిబి♦రీస మైన
శిబిర మొనగూడఁ జతురంగ♦సేనతోడ
నంతయును దెచ్చి యసురపై ♦ నెత్తివచ్చి
కటకట మిటారిఁ దలఁతురా ♦ కంసవైరి.

కం. వలచినవారలు లేరో!
సలపించినవారు లేరో! ♦ వనితల నిట్లా
తలఁచుకొని సమరముఖమునఁ
బలవించినవారు గలరె ♦ పద్మదళాక్షా?

ఉ. చూడక చూచినట్లు తమి♦సోలుచు సొక్కుచు మోహ ముంచి మా
టాడక యుండినట్లు కల♦యన్ గమకించి మదిన్ గణించి యా
చేడియతోడిలోక మయి ♦ చింతిలి కార్యము నెంచకుండుటల్
పాడియె తెల్పుమా దయిత♦పాండవ కాళియమౌళితాండవా.

సత్యభామాసాంత్వనము.

సీ. [illegible]నామణి యైన♦యల్లరుక్మిణి యుం[illegible]
యువతి యైనట్టిజాం♦బవతి [illegible]
[illegible]సమానలక్షణ ♦ యల్లలక్షణ యుండఁ
గాంత యైనట్టిసు♦నంద [illegible]
[illegible]నందన ♦ సూర్యనందన [illegible]
నందగత్తియ మిత్ర♦వింద [illegible]
[illegible]భద్ర ♦ యగుభద్ర [illegible]
నాథాకయజ్ఞ [illegible]♦రాధ [illegible]
తే. గీ. మఱియు వేవేలగరితలు ♦ [illegible]
స్వామినగరను గల రైన ♦ నారి[illegible]
నెవ్వతెఁ దలంచ కయ్యయో ♦ [illegible]
సత్యఁ దలపోసి చాల వా♦చారఁ [illegible].

[illegible] నామికెంట నము♦రారిదొనర్చురణాంబుఁ [illegible]
[illegible] పత్రి నన ♦ గ్రక్కున ర మ్మన కింక నీ[illegible]
[illegible] దలంచితివి ♦ యొంతయుఁ బూవిలుకాఁ[illegible]
[illegible] [2]గప్పిచి ప్పనుచుఁ ♦ గల్వలకోరులు [illegible].

సీ. [illegible]దివాతెర యూను♦వితముగా నీమోవి
నీవె యూనుచు గ్రుక్క ♦ నింపు[illegible]
[illegible]కౌఁగిటఁ జేర్చు♦హారువున నీ[illegible]
నీవె కౌఁగిటఁ జేర్చు♦నిండు[illegible]
[illegible]కాళ్లకు మ్రొక్కు♦నట్లు నీపదములు
నీవె వ్రాలుచు నంటు♦నీ[illegible]
[illegible]చెక్కులు చిరు♦వడువున నీచెక్కు
నీవె చెనక గోర ♦ నినుచు[illegible]
తే. గీ. నిందుముఖి సందుచేసిన♦యంద మొంద
[illegible]డలు నీవె కదియించు♦నేర్పు [illegible]

[illegible]నందన. పా. 2. గప్పతెప్పనుచుఁ.

నిక్కువంబుగఁ గంటి మెం♦దేనిఁ జూడ
మవని నీ కేటిశంక యా♦దవశశాంక.

సీ. సుదతిగుబ్బలమీఁద ♦ సుఖయింపుచుండఁగాఁ
దెలిరైక తప మెంత ♦ సలిపెనొక్కొ
తరుణితొడలమీఁద ♦ మెఱయుచునుండఁగాఁ
బావడ యేపూజఁ ♦ బ్రబలెనొక్కొ
పొలఁతిమే నెల్లఁ గ♦ప్పక యుండఁ జెంగావి
చీరె యేపుణ్యంబు ♦ చేసెనొక్కొ
యువిదవాతెర నాని ♦ యుండంగ ముక్కెఱ
నునుముత్య మేనోము ♦ నోమెనొక్కొ
తే. గీ. రమణిఁ దనమీఁదఁ బొరలుకుం♦కుమపుఁబఱపు
బళిర యెంతటిభాగ్యంబుఁ ♦ బడసెనొక్కొ
యనుచు నేవేళ నో రెత్తి ♦ యఱచె దేల
యకట చెలిపొందు గోరి మో♦శకటవైరి.

సీ. బలిమిచేఁ గేల్తన♦పాలిండ్ల నుంచుక
లేమ కులుకుచు నెఱ ♦ లేకయున్న
మఱి పంటఁ దెలనాకు♦మడు పందుకొమ్మని
యుత్పలేక్షణతోడ ♦ నుండ కున్నఁ
దెలిచల్లడముమీఁది♦మొలకట్టు నిమురఁగా
నరచూపుతో నింతి ♦ మురియ కున్న
జన్నులపైపైఁట ♦ జాఱఁగా నెడఁ బ్రాలి
హరిణాక్షి యపుడు మై ♦ నొరయ కున్న
తే. గీ. నునుసుళువుదండిసూరెపా♦నుపునఁ బండి
యూరకే మేలుకొని యుండి ♦ యుండలేక
భామ యోరామ యోసత్య♦భామ యనుచుఁ
గలువరించెద వేమి యో♦కొలముసామి.

కం. చెలువం దలంచ బవరము
చెలు వంతయు నిలిచె గోప ♦ శేఖర తోడ్తో
వలవంత నీదుమదిలో
బలవంతం బయ్యెఁ గంతు ♦ బవరము లేమిన్.

ఉ. తిన్ననిమోవి విం దొసఁగి ♦ తీరుగ గుబ్బలఁ జోడు దార్చి యా
యన్నులమిన్నఁ జేర్చి తన ♦ యంగబలంబునఁ గూర్చి యార్చి ని
న్నన్నిట సేదదేర్చి నగి ♦ యందపుజంకెనచూపుకోపులన్
మన్నన సేయకున్న వస ♦ మా యసమాయుధుబారి గెల్వఁగన్.

చ. వనజదళాక్షి నీమనసు ♦ వచ్చినయ ట్లవుఁగాక నిన్నుఁ గా
దనియెడువారమా కలికి ♦ యందఱిలోఁ దరితీపులాఁడి లోఁ
జనవరి మాటకారి కను ♦ సైగల ని న్వలపించుబాల యా
వనితను బాసి తాళఁగల ♦ వా యలవా టటువంటిదే కదా.

ఉ. అజ్ఞత మున్ను నే మెఱుఁగ ♦ కాడుట కోడుటగాఁ దలంచు స
ర్వజ్ఞుఁడ వీవు లోకమున ♦ స్వామి యెఱుంగనికార్య మేమి నీ
ప్రజ్ఞకు శేషుఁడైన సరి ♦ రాఁ డటు గావున మార్గమందు నీ
యాజ్ఞలు హెచ్చ నిచ్చుటకె ♦ నాసతిఁ బిల్వఁగఁబంపు మింపుగన్.

కం. చెలిఁ బిలువఁబంపవలె నను
చెలికాంౘ్రడను చూచి నన్న ♦ సేయుచు నగగా
నలపంకజనయనునితోఁ
గలవింకుం డనియె హాస్య ♦ కలనం బెసఁగన్.

కం. నలినాక్షి విరహ మనఁగా
నలుపో తెలుపో యి దేటి ♦ నటనలు బళిరా
నలుపైనఁ జీఁక టేదియొ
తెలు పైన న్వెన్నె లేది ♦ తెలి సిటు చెపుమా.

కం. మామగువ నెపుడు దలంచిన
నామది నొకచింత లేదు ♦ మాకున్ మీకున్

కాముఁడు వే ఱాయెనొక్కో
భామిని గంసారి యిన్ని ♦ బామెలు గలవే.

కం. మదిరాక్షి పేరు నుడువకు
మొదటఁ రుక్మిణియు వినిన ♦ మోసం బగుఁగా,
యదె ప్రద్యుమ్నుఁడు వచ్చెను
పదిలము పదిలంబు వికచ ♦ పంకజనయనా.

సీ. చామ యంటివ దేమి ♦ సామి చేలను గాక
చామ యీశిబిరంబు ♦ చాయఁ గలదె
లతకూన యంటి శ్రీ ♦ పతి తోఁటలోఁ గాక
లతకూన పటకుటీ ♦ వితతిఁ గలదె
కొమ్మ యంటివి హరి ♦ కుజములందునె కాక
కొమ్మ యాయోధన ♦ క్షోణిఁ గలదె
[1]నారి యంటివ దేల ♦ శౌరి వింటను గాక
నారి నాసీరకో ♦ ణమునఁ గలదె

తే. గీ. ముద్దుగుమ్మంటి వది యేమి ♦ ప్రొద్దు పోదె
మొదవుచంటను గాక యిం ♦ దొదవ దరుదు
చెంద మాటాడుదురె యిట్టి ♦ మందెమేల
మందమా చందమా గొల్ల ♦ చందమామ.

సీ. ఏసాధ్వికోసమై ♦ యిలను సత్రాజిత్తు
గుట్టు పోనాడిన ♦ తిట్టు గలిగె
నేపుణ్యవతి నెంచఁ ♦ బృథ్వీశ్వరులలోన
నెలుఁగురాయల పట్టి ♦ నేల వలసె
నేభాగ్యవతిఁ గోర ♦ నినుఁ డిచ్చుమణికినై
తొలుత నీపై వట్టి ♦ దూఱు పుట్టె
నేసతిఁ బెండ్లాడ ♦ నెనయ రుక్మిణిచేత
వడిసుళ్ల నేప్రొద్దు ♦ జడియవలసె

పా. 1. నారి యంటివి మేలు ♦.

సత్యభామాసాంత్వనము.

సీ. ౧. నవతి వరుమానసము జాలి ♦ [illegible]
కలంచి యిల ప్రాలి పోలి చిం♦[illegible]
వృత్తిసాత్రాజితిఁ దలంచ ♦ సను [illegible]
నేల యీవేళఁ జాల గో♦పాల [illegible].

౨. కేకవేయుచు సారె ♦ కెరలి నవ్వఁగవచ్చు
నునుమోవిఁ బలుగెంపు ♦ లునుపవచ్చు
గొట్టికొండ్రని నొక్కి ♦ గుటుకు లుంచఁగవచ్చు
నానమీటినమాట ♦ లాడవచ్చు
కుంకుమనిగ్గిన♦కోక గట్టఁగవచ్చు
దండుకుఁ దోతెంచి ♦ యుండవచ్చు
బయటను కొల్వుండి ♦ పాడించుకోవచ్చు
దిరువాళ్ల జతగూడి ♦ తిరుగవచ్చు

తే. ౧. నాన వెలయాలు గల్గ లో♦కమున [illegible]
[illegible]లుగు నెటువంటివాని కాం♦తలు మా[illegible]
పడవక్కై వచ్చినట్టియీ♦యోడల [illegible]
[illegible]డన యిల్లాలిపై బాళి ♦ గోపసుతా[illegible].

[illegible] వెలచెలికి సామి వలచినఁ
[illegible]లుగు చను వెల్లఁ దాపి♦కాంప్రుకుఁ [illegible]
[illegible]లియించు కాంతకారుల
[illegible]లు పితుజనులశిక్ష ♦ తామరసా[illegible].

[illegible] నృపతి♦చంద్రులు రాతులు [illegible]
[illegible] బలుగ్రా♦హమ్ముల నిమ్ముల నాగవా[illegible]
[illegible] తగి♦లించుక ముచ్చటఁ గూడి [illegible]
[illegible] చెల్వుదును ♦ సంతతముం గనుపండు [illegible]

[illegible] నిన్ను ♦ లాలించురాధను
కాపుఁ జేసినయట్టి♦గాయకంబు

సీ. నీరాట్సుత వచ్చు ♦ నీరజాక్షులగుట్టు
రట్టుచేసినయట్టి ♦ దిట్టతనము
సన్నంబు వెచ్చిన ♦ జన్నంపుగరితలఁ
గాటు మేపినయట్టి ♦ నీటుతనము
గొల్లపల్లెల నున్న ♦ గోమిరేల వలపించి
గోలు చేసినమాయ ♦ దారితనము

తే. గీ. మఱచి ప్రాకృతజనులట్లు ♦ వెఱచివెఱచి
వసుధఁ బరకాంత నొల్లని ♦ వానివలెనె
నిచ్చ నిల్లిల్లు దప్పి భోగి ♦ యెంచ నేల
గోల వసిగాపురాజ నీ ♦ కిట్టియోజ.

మత్తకోకిల.

భండనంబున దుష్టుఁ గొట్టఁగ ♦ భామ యుమ్మడియింపుచున్
దండమేయుచు నుండఁగాఁ బ్రమ♦దామణిన్ సతిఁ దెత్తురా
నిండుజవ్వన ముబ్బుగుబ్బలు ♦ నీటుచూపులు మీఱ నీ
యండ నుంచుకయుండఁగా వెల♦యాండ్రు కర్వయినారకో!

ఉ. గామిడిత్వపు నీతిఁ బెట్టి ♦ గా వసియించుపదాఱువేలకాం
తామణులన్ గ్రహించుటకుఁ ♦ దన్నిని దీనము చేసి తెచ్చెదో
కాముని పేరుగాఁ దగి ♦ కంబుల కొల్లను వేఁట యుక్తి లే
దేమనుపుణ్యపుఁ బుణ్యములకుఁ ♦ దే గనుకించినభోయ కై వడిన్.

సీ. సారంగి కనకాంగి ♦ చక్కనిరత్నాంగి
బాల యంబుజపాణి ♦ నీలవేణి
దమయంతి యపరంజి ♦ కమలాక్షి మెలనాగ
కావేరి యింద్రాణి ♦ పూవుఁబోణి
బంగారుసింగ రూ♦పవతి కళావతి
చిత్రాంగి శశిరేఖ ♦ చిత్రరేఖ
మదనమంజరి యిందు♦వదన కోమలవల్లి
మదహస్తి కల్యాణి ♦ మధురవాణి

సత్యభామాసాంత్వనము.

తే. గీ. యనఁగఁ బొంగ డొందు వెలయాండ్ర ♦ యందు నొకతెఁ
దళుకుగలదానిగాఁ జిన్న ♦ దానిగాను
పొంకముగ నేర్పరించి య ♦ లంకరించి
తోడి తెచ్చెద నీదండఁ ♦ గూడియుండ.

వ. అనిన విని కోపంబు నెమ్మనంబునం గ్రమ్మఁ గ్రమ్మఱిలుకానిఁ [illegible] సామి యేమిరా పాపజాతి నీవు బాఁపనజాతి నటువలెఁ బుట్టి [illegible] కాక, నీవునుసరి కాక ఘూకరుతమ్ములు నీభాషణమ్ములు నుసరి యనేక [illegible] చూపించి నవ్వ నీకు నేలోకమ్ము మీఁదుగట్టియున్నది? [illegible] యెన్నడియుం గాదు నీవగ యేవగ నేవగించిన వికృతవదనుండవై యెంత [illegible] సరకు సేయవు విగతలజ్జుండవై యేపనికిని రోయవు [illegible] [illegible] కాకలవింకునిం గని యిట్లనియె.

కం. రాజసభ నుచిత మెఱుఁగక
వాఁ జెడి తోఁచినవి పిట్ట ♦ వలెఁ బ్రేలెదుగా
నేఁజాతినరులఁ గానము
నీజన్మం బిటుల నిట్ల ♦ నే వేగెఁగదా.

కం. ఒకవేళఁ గూనిరాగము
లొకవేళన్ వెకలినవ్వ ♦ లొకవేళను పాం
డిక లేనిచాడిగోణఁగులు
వికటపుమఱుగుజ్జ నీకు ♦ విధి దయచేసెన్.

కం. తర మెఱిఁగి పలుకుటలు నీ
తరతరమున లేని పొట ♦ ధర నెఱుఁగరొకో
నొరగరితలవిరహమ్ములు
వెఱపులు నీ కేటి కింక ♦ విను కలవింకా.

[illegible] సతుల ♦ నొప్పఁగఁ జేరుచుఁ బంతు మీఱుచున్
ముప్పిరిగొన్న మోహమున ♦ ముచ్చట లాడుచు నిచ్చఁ గూడుచున్
[illegible] రాజులకుఁ జెల్విడి ♦ బల్విడిఁ గూడు నాజ్యమున్
[illegible] మెక్కు పల్లఱపు ♦ బాఁపని కేమయినాను తెల్పునా.

చ. ఎఱుక గలట్టివానివలె ♦ నే పని కడ్డము వచ్చి తూఁటి లో
గరువము హెచ్చి నిచ్చలును ♦ గామిడివై మముఁవంటివారితోఁ
బరుసపుమాట లాడెదవు ♦ బాఁపని కేనుఁగుబుద్ధి చాలదో
గరితల నెన్ను వేళ వెల ♦ కన్నెలవన్నెల నెన్నఁ బాడియే.

కం. జాలము మందులపొందుల
జాలిం బడఁజేసి తాళఁ ♦ జాల మటంచున్
తేలింతురు [1]వెలజంతలు
గాలింతురు చేతిసొమ్ము ♦ గడెవడిలోనన్.

కం. వల పోకచోఁ బిలు పోకచోఁ
బలుకులు వేఱొక్కచోట ♦ భావం బొకచో
వెలయించు వెలమిటారుల
వల కగపడి [2]మోసపోవు ♦ వారలు గలరే?

కం. మేలెంతురు కులకాంతలు
తేలింతురు రతులఁ గొంకు ♦ దీర్చినకొలఁదిన్
పాలింతురు కులధర్మము
తాలిమి సచరింతు రెంత ♦ తహతహ యైనన్.

చ. అహరహ రేధమానశుభ ♦ మన్వయవృద్ధికి సాధుబుద్ధికిన్
విహితము ప్రేమభావనకు ♦ విశ్రుతకీర్తికి నున్కిపట్టునై
యిహపరసాధకం బగు కు ♦ లేందుముఖీసుఖ మెంతవానికిన్
బహుతరజన్మపుణ్యపరి ♦ పాకమునన్ ఫలియించు నెంచఁగన్.

సీ. దాక్షిణ్యములగీము ♦ లక్షణంబులదీము
వ్రతములయొరగల్లు ♦ రతికి నిల్లు
నెఱతనమ్ములతావు ♦ నిక్కువమ్ములప్రోవు
కలిమికి దాపు భా ♦ గ్యములకోపు

పా. 1. వెలయింతులు. పా. 2. మోసపోవు ♦ వారుం గలరే.

చ. అలరులశయ్యనిండ జల♦జాక్షిన తాను నేనుఁ గూటమిన్
మలయుచు నుండునోఁ జెలఁగు♦మానిన నుల్కుచు లేచి కుల్కుచున్
వలువ ధరించి యిల్వెడలి ♦ వాలికచూపుల నామదుప్పటిన్
దొలఁకెడుచిన్నిచెయ్వులనఁ ♦ దోఁచమిఁ జేసిన దెంచ శక్యమే.

చ. ఎనసినపిమ్మట న్నిలిచి ♦ యే కయిచేసికొనంగఁ జూచి తా
వెనకరుమాల గట్టుటకు ♦ వెన్కకు వ చ్చరవ్రాలి వెన్నుపైఁ
జనుమొన లాని యానినప♦సం దమి రేఁచుమెఱుంగుఁబోఁడి నె
మ్మనమున నెన్నువో మరుఁడు ♦ మాటికిమాటికి లూటి సేయఁడే.

చ. మురువుగ నిల్చి యవ్వెలఁది ♦ ము న్నొకనాఁడు తలంటుచున్నచోఁ
గరములు నూనెగా నడప♦కత్తియ యిచ్చుపిడెంబు గైకొనన్
దొరయక దానిఁ బొమ్మనుచుఁ ♦ దోడనె పుక్కిటిపిడె నూని బి
త్తరము తలంటుతాళగతిఁ ♦ దప్పనితత్తర మెన్న శక్యమే.

చ. సొగసుగ నేఁ దలంటి మెయి♦జు మ్మన నూనె నలుంగువెట్టి నా
వగలను గుల్కుబోటివలు♦వం జనుదోయి మఱుంగు సేయుచున్
సగము తలంటు దోయి యని ♦ చానలు దెల్పిన నియ్యకొంచు నా
మగువలఁ బొ న్మటన్నకను♦మైసరి నేసరిఁ బోల నేర్తునే.

మ జడిగొన్నోర్కుల నింతి తాను మగవే♦షం బూని నున్నింపిన్
జడలన్ పాపిట రావిరేక జిగి పెం♦చ్చన్ గొప్పు పొంకించి య
య్యెడ నాయూఁటతనంబు చూచి నగి హా♦యి న్నన్ను లాలించి యె
క్కుడుపీఁకన్ మగపంతముల్ సలుపుకే♦క్కుల్గల్గు టెం కెన్నఁడో.

సీ. చనుమొనల్ కనుఱెప్ప♦లనె యప్పళించినఁ
దెర సేయుకన్నులు ♦ తేలవేయు
గళముపల్మొనలచే ♦ గిలిగింత గొనఁజేయ
గరుచెక్కుమురియాడు♦గఱచి సొక్కు
నునుదొడ లదరంటఁ ♦ గొనగోరులను జీరఁ,
బొజ్జిగించు సందిట ♦ గుబ్బలు లుంచు

మునివ్రేళ్ల నునుపోఁక ♦ ముడి నెమ్మి రెమ్మినఁ
జలపట్టు నెంతయు ♦ సెలయఁ గొట్టు
తే. గీ. నువిదతమి యెంతొ క్రియల నౌ ♦ నుచిత మెంతొ
మనసువగ యెంతొ నామది ♦ మమత యెంతొ
యే మని నుతింతు నెం తని ♦ ప్రేమ గాంతు
విధికి నేమందుఁ జెలి నెట్లు ♦ విడిచి యుందు.

సీ. మణితంబు సేయుచో ♦ మరుఢక్కఁ దలఁపించుఁ
బలికిన మాధ్ర్యంబు ♦ నలవరించుఁ
గేక వేసినఁ గంచు ♦ గీచినవగ నించుఁ
బదము పాడిన సిగ్గు ♦ నఁ దల వంచుఁ
బై కొనుచో దోర ♦ పాడిజ గనుపించుఁ
బవ్వళించిన లంకె ♦ పాటు నించు
రాకొట్టుచో వింత ♦ రక్తి నా ననిపించు
ర మ్మన్న వినయంబు ♦ గ్రుమ్మరించుఁ
తే. గీ. ప్రౌఢియును గోలతనమును ♦ బరఁగ నిట్లు
నన్నుఁ జెలి మోహమున డాయు ♦ నయముఁ జేయు
నట్టిప్రాణేశ్వరిని బాసి ♦ యలఁత నిట్టు
లలవరింతు నయో యెట్లు ♦ నిలువరింతు.

సీ. అతినవశక్కెరమోవి ♦ యాన జిహ్వ దలంచు
సుదతిమోమున నుండఁ ♦ జూపు లెంచు
నారిపొక్కిట వ్రేలు ♦ నడయాడఁగా నెంచు
గోరు లింతిపిఱుందుఁ ♦ జేర నెంచు
మించుఁబోఁడిని కౌఁగి ♦ లించ బాహువు లెంచుఁ
జానపల్కులు విన ♦ వీను లెంచు
వనజాక్షిమోము మూ ♦ ర్కొనఁగ నాసిక యెంచు
వనితచన్మొన లాన ♦ వక్ష మెంచుఁ

తే. గీ. గాన నిట్లంగములు పరా♦ధీనవృత్తి
నానినటులైన మరునైన ♦ నసురనైన
నతనుసంగరమున నుల్ల ♦ మతిశయిల్ల
నెటులు గెలిచెదనో కాక ♦ యింతిలేక.

మ. ప్రమదారత్నముఁ జూడకున్న నవలా♦పాదాబ్జపాంసుచ్ఛటక్
క్షమ లేఁజెమ్మటజాలునక్ సలిలముక్ ♦ చారుస్మితజ్యోత్స్నఁ దే
జము నిట్టూర్పున గాలి కౌనున బయల్ ♦ సంధిల్ల జీవంబు జీ
వము నేకంబు ఘటించితుఁగాని సమర♦వ్యాపార మింకెంతునే.

కం. నావుడుఁ జెలికాం డ్రావసు
దేవాత్మజుఁ జూచి యతని♦తీరును నవలా
రావలె నటన్నతలఁపును
భావంబున నెంచి మగుడఁ ♦ బల్కిరి వేడ్కన్.

కం. దేవరయానతి మదిలో
భావించిన యుక్త మగును ♦ పద్మదళాక్షీ
తావి నెడఁబాసియుండెడి
పూ వెందుకు నట్ల కాదె ♦ భువి నీనడకల్.

కం. చంద్రు నెడఁబాసి యుండునె
చంద్రిక చంద్రికను బాసి ♦ చరియించునొకో
చంద్రుం డివు డాకైవడిఁ
జంద్రముఖియు నీవు నెనసి ♦ చరియించుగతుల్.

కం. నీ మమత తెలిసెనేకద
భామామణి యచట నెంత ♦ పలవించునొకో
మీమనసులు మీవలపులు
కాముఁ డెఱుఁగుఁగాక యొరులు ♦ కానంగలరే.

కం. నావుడుఁ జిఱునవ్వొలయఁగ
భావజజనకుండు వికచ♦పద్మదళాక్షిన్

సాధింపఁగోరి యుండఁగ
నావేళను జనుల కెల్ల ♦ నద్భుత మెసఁగన్.

సీ. బంగారుచెంగావి ♦ పావడలమెఱుంగు
బయ లానునట్టినె ♦ మ్మేయిబెడంగు
పచ్చరావలకడాల్ ♦ రచ్చఁ బెట్టెడిచిన్నె
పొనఁగెడిజొక్కాల ♦ పసరుపన్నె
కప్పుకొందునింద్రనీ ♦ లపుపొగరు లెసంగు
శిరసునఁ దగుకర ♦ జిగిహారరంగు
నలుదెసలందు సం ♦ దపుముత్తియపుముగ్గు
చల్లెడియుదరంబు ♦ తెల్లనిగ్గు
తే. గీ. నెఱపసపునీటిచాయలు ♦ నిక్కుముక్కు
బెరయ నున్నట్టుమాటికి ♦ తిరుపు గట్టి
చేరి యటమీఁద శౌరిముం ♦ జేతిమీఁద
వ్రాలె రహిఁ జిల్క నొకపచ్చ ♦ వన్నెచిల్క.

ఉ. అట్టిపతత్రి వ్రాలి యంతఁ జిగు ♦ రాకుకటారివజీరుతేజి యు
న్నట్టి మగుసత్యభామచెయి ♦ తావి నునుంబస పంటి ఘుమ్మగ
చిట్టిపొటిజొక్కు తెమ్మెరల ♦ చే వడి దేరినదాన హారితో
బట్టు లనె పికపాళిగళ ♦ విందుసుధామధురోక్తి నై ఖరిన్.

ఉ. స్వామి మనోహరు నీ కసుర ♦ శాసన నీపదదర్శనంబుచే
నేమెయి నాసుదిస్సరుల ♦ హెచ్చినధన్యత గల్గె నయ్య నే
నామున సత్యభామకర ♦ మందు వసింతు మృగాక్షి నన్ను నెం
తే మదిఁ బ్రోది సేయుటలు ♦ దేవరచిత్త మెఱుంగునేకదా.

కం. అకలంకచరిత నీకున్
శుకవచనం బింపు గనుక ♦ సుదతీమణి యా
ప్తకథలు దెలుపు మనన్ నే
వకజనమందార చేర ♦ వచ్చితి నెలమిన్.

దడిపిన సవ్వి నీదుకవి♦తల్ రచియించిన నట్టు లుండునే
బుడిబుడి బట్టికొండు కును♦బుద్ధులు గైకొను నంబవెంబడిన్.

చ. హరునకు నద్రికన్యకకు ♦ నప్పుడు మేలపుటల్క గల్గినన్
వెఱవక చెంతఁ జేరి కడు♦వేడుక నిద్దఱ నూరడించి క్ర
మ్మఱ నలజోడు గూడి నెఱ♦మక్కువ నుండ ఘటింతుఁ గాన న
బ్బురములె లోకమందు నను♦బోఁటికిఁ దక్కినరాయబారముల్.

తే. గీ. అవని నీసత్యభామయు ♦ నంబుజాక్షు
నీవు మాపాల గిరిసుతా♦ నీలకంఠు
లగుట మిముఁ గొల్వవలె నను♦నాస వొడమ
సామి చేరితి నీమీఁద ♦ శరణ మనుచు.

చ. ఇది యిటు లౌఁగదా యదుకు♦లేశ్వర తావకపాదసేవ న
భ్యుదయము గల్గె మాకు నసి♦తోత్పలనేత్రకుఁ గార్యసిద్ధియున్
మొదటనె కల్గెఁ గావునను ♦ ముచ్చట హెచ్చఁగ నింతికోసమై
వదలనివేఁక నేఁ దెలుప♦వచ్చినకార్య మొక్కింత దెల్పెదన్.

చ. శకునముఁ జూచి నీ వవల♦సాగినపిమ్మట మేడ డిగ్గి యా
చకితకురంగనేత్ర మది♦చాపలమున్ భ్రమయున్ శ్రమంబు లోఁ
దుకతుకపై సెకల్ చెమట♦తుంపురులుం గెరలంగ నూర్పు లూ
రక నిగుడంగ గుండె యద♦రంగఁ దరంగదపాంగబాష్పయై.

కం. తడఁబడునడలున్ గడగడ
వడఁకెడిమెడలుం గడంక♦వడుచూపులు ని
ల్కడలుం గడలుకొనం జెలు
లొడికమ్మునఁ దోడితేఁగ ♦ నుపవనసీమన్.

తే. గీ. కాఁక సోఁకినపైఁడిశ♦లాకవలెను
కలఁకఁబాఱిన వెన్నెల♦మొలకవలెను
జిగురుకండెను దగిలిన♦చిలుకవలెను
కోమలి విరాళికిని జిక్కి ♦ గుట్టు దక్కి.

Bound with the Assistance of
Raja Ram Mohun Roy Library Foundation
Calcutta.

కం. బెగడుచుఁ దనమదిఁ దెగడుచు
నగణితమోహమున నుపవనాంతరసీమన్
చిగురుటివాసున జిగి దగి
సొగ సగువిరిసెజ్జఁ బొరలుచుం బలుమాఱున్.

కం. నీరూపు నీవిలాసము
నీరేకయు నీదురతులనేర్పును మదిలో
నూరక తలపోయుచు మది
దీరక చెలు లెల్ల నేడ దేర్చుచునుండన్.

శా. ఇంకా మేలిమితోడ నుండదు సుమీ యేణాక్షి యేణాంకమీ
నాంకాతంకవిశంకటప్రసవపర్యంకస్థలిన్ గంధవా
హాంకూరాహతి సోలి వ్రాలి భవనీయధ్యానసంధానని
శ్శంకప్రక్రియఁ దేలితేలి విరహజ్వాలాకరాళాంగియై.

కం. వగుచు న్మాటికి విధికిం
దెగుచుం జెలి యుండియుండి తెఱవల కెల్లన్
మొగుచుం జేతులు మనమునఁ
దగుచు న్మలుచుట్టు విరహతాపము కతనన్.

సీ. వనమాలి యిదె వచ్చెఁ దనమాలిమి నటించు
ఘనమాలికను జూచి కలువరించుఁ
గనఁజాలు నిలఁదళు క్కనఁ జాలుజిగిమించుఁ
గని జాళువాచేల యని తలంచుఁ
గరవీరములఁ దేటి మొఱ వీరగలిపించు
మురళీరవం బని మోహమొంచు
ముద మూని తెలియ కంగద మూని చలమించు
నెదమానికం బని యిచ్చగించుఁ

తే. గీ. జెలిసి వెఱఁగంది యెదఁ గుంది పలువరించుఁ
దలఁపునను డాసి కను మూసి కలువరించు

For REFERENCE ONLY

మరునిచే నున్నపొన్నపూ ♦ [illegible]
చెనకులకు నోడి ధృతి [illegible] ♦ చిగురు[illegible]

[illegible] [illegible]క్షి గోల యదు ♦ వల్లభ దుర్లభతావకాం[illegible]
[illegible]తానురాగభర ♦ వల్లదనంగదశాకృశాంగి[illegible]
[illegible]మనున్న దింతులను ♦ వంతలఁ బెట్టుట పాడి [illegible]
[illegible] [illegible] [illegible] చెలులఁ ♦ బాయనివైపున నుం[illegible] ద[illegible]

తే. గీ. ఏమి తెల్పితినో యని ♦ యెంచవలదు
బాల యిఁక నొక్కక్షణ మైనఁ ♦ [illegible]
ద్వారకకు నంపఁదగునట్టి ♦ వారి ననిచి
చంచలాక్షిని వడిగ ర ♦ ప్పించవలయు.

[illegible] [illegible] [illegible] కేను దెల్పి తను ♦ మానము సేయక [illegible]
[illegible]తము నాప్రసిద్ధియు జ ♦ గంబున నంద [illegible] [illegible]
[illegible]యక చెందుచున్న వసు ♦ ధారస మొక్కఁడున[illegible], [illegible]
[illegible] తల యారఁచ నట్టిపృథ ♦ వీవరు లెవ్వరు కంస[illegible]సనా.

వ. అని యివ్విధంబున విన్నవించిన పంచ[illegible] [illegible]
[illegible] [illegible] [illegible] వగుడ ననిచి యంతకుమున్న [illegible] [illegible]
[illegible]బులఁ బ్రొద్దుగడపిన సమీర మయూర సారంగ [illegible]
[illegible] [illegible]ంక మకరాంకముఖనిఖిలపరిజనంబులంగాంచి [illegible]
[illegible] వేఱు వాసి యుండక తమ యింగితం [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] చేయులం జూచి నుందలించి కందళించిన[illegible]
[illegible] [illegible]బులు చల్లఁజేయువాఁడు నీఁడెయని [illegible]
[illegible] [illegible] రుక్మిణీకుమారుం గాంచి సకలకళాభిరామయగు [illegible]
[illegible] [illegible] నియోగించి యంభోధితరణంబు నతిత్వర[illegible]
[illegible] [illegible] [illegible]రత్నం బగునొక్క శిరోరత్నంబు నిచ్చి [illegible]
[illegible] [illegible] యమ్మ [illegible]రత్నం బద్భుతంబుగా ననర్ఘ్య[illegible]
[illegible] [illegible] నొక్కదివ్యవిమానంబై పొల్చె. పొల్చిన నంను

పా. 1. [illegible]ంతరా[illegible].

ప్రద్యుమ్నుఁ డాకీరంబుబడి వాగెగా ముందఱ రాఁగ వేవేగ నంభోనిధానంబు తరించి ద్వారకాపురంబు ప్రవేశించి యరదంబు హజారంబుచెంగట నునిచి నిరంతరసమేధమానకల్యాణంబగు దివాణంబునం దగుకక్ష్యాంతరంబులు గడచి యలవడనడఁచి కంసశాసనానురాగసాగరంబు గట్టుపొఱలినవగఁ దగుమానికంపుజిగిచెందిరంబుచేఁ దిరంబగు సత్యభామామందిరంబు దరిసి యచట నేమి యలబలంబు లేమి యరసి యనుకలశిశిరవస్తునికరాదాన సమున్నిద్రగజగామినీజనయాతాయాతగమన సూచితసరణిఁ దదీయోపవ నాంతంబు చేరం జని యచ్చటవేచి యంతటఁ గలయంజూచి వాడినకువల యంబులును, వీడినమృణాలవలయంబులును, చిటిలినరత్నహారమ్ములును, పెటిలినగంధసారమ్ములును, కగ్గినకర్పూరమ్ములును, తగ్గినయుశీరమ్ములును, ఉడిగినసమరసపూరమ్ములును, నుడుకెత్తినతుషారమ్ములును, దొరఁగిన వకుళమ్ములును, సొరగిన కమలముకుళమ్ములును, జడిసిన యాఫ్రజనమ్ము లును, కెడసిన కుసుమవీజనమ్ములును, రిత్తలైనచలువకలువపూసింగాణు లును, గుత్తులువీడి పొడిపొడిగ రాలినసుమాణులును పరికించి యచ్చెరువుగా నెంచి యందు చవిజాతిరాతిచందపొందికల నందగించియున్న కడవన్నెతిన్నె కడల నెన్నెడలఁబెల్లుగ మల్లడిగొని యుల్లలిల్లుపువ్వొళ్లఁజల్లనగు మల్లెపూ సెజ్జఁ బవ్వళించి దిటమ్ము ఘూళించి తనపజ్జ బుజ్జవమ్ముగ నుజ్జగించిన సజ్జగపుగొజ్జంగినీటితుంపరలు పెంపకలుగాఁ జిలుకునలుకుమగులుకునిగనిగని పొగరుతొగరు తొగచిగురువగచిమ్మనఁగ్రోవులదీవుల నింపుజలసూత్రపు ప్రతిమలనుండి దండిగ నిండియుండి జాజివాడాలు జాలువాఱ నిచ్చలపు పచ్చలరవలనిగనిగలు గీలుకొనుకీలునెమ్మిపించంబులఁ గ్రమ్ముతెమ్మెరలనిక టమ్మున న్వాడాడ నాడునేడాకులయనంటికపురపుదుమారమ్ములు ఘుమ్మనఁ దనపయిం గెరలం బొఱలుచు వియోగభరోపప్లవంబునఁ దెరలుచు నంబు జాక్షదిదృక్షాతరంగితాంతరంగయు ననవరతగళదవిరళబాష్పధారాళధారా విరచితాపాంగయు ననుక్షణజాయమానసంతాపయు నాయల్లకదశాతిదీన విలాపయు నాళీజనకృతోపచారయు నలసభారవిలుప్తసంచారయు సంతత వియోగసంజనితసంభ్రమసముద్భ్రామయు నగుసత్యభామను గాంచి నమస్క రించి కృష్ణాభిహితసందేశంబును దదీయవిరహావేశంబు నంతయు నెఱింగించి

యంగనాజనసమేతంబుగా నాయుపమాత నాదివ్యవిమానారూఢం గావించి తోడితెచ్చి నప్పు డాయసమానవిమానవిలసమానకాంతిసంతతి దిగంతంబుల వింతవింతగా నకాలసంధ్యారాగంబుడంబున విడంబింప సొంపునం జూచి యవ్విధంబు కంచుకిజనంబు వచ్చి హెచ్చరించిన నచ్చెరువున నగ్గిరిధరుండు దిగ్గన లేచివచ్చి మచ్చెకంటి యున్నవిమానంబు చూచి యచ్చట నఖిలజనంబులు తొలంగ బరాబరి సేయించి పరిజనంబుల నవల ననిచి యెదురుకొని మదిరలోచనకేలు కేలునం దాటించి యానావరోహంబు సేయించి వదనారవిందమ్మున మందహాసమ్ము గ్రమ్మ వశావశంవద విలాసబంధురం బగుగంధసింధురంబుచందంబున మందమందగమనంబున వచ్చి యనంగసంగరతరంగితాంతరంగంబులు హెచ్చి శశాంకముఖియుం దానును పర్యంకంబున వసియించె నంత.

తే. గీ. తల్లిదండ్రులమనసులు ♦ చల్లఁజేసి
తన యునికి కేఁగె రుక్మిణీ♦తనయుఁడటులు
మఱియు హరివేడ్క చెల్లించి ♦ మమత మించి
యతనిసిగబొందుపైఁ జెంది ♦ యంద మొందె.

ఉ. అంగనవెంట వచ్చినమృ♦గాయతలోచన లందుఁ బొందుగా
నంగజుతండ్రికిన్ జలరు♦హాక్షికి నూడిగముల్ ఘటింపుచున్
చెంగట నిల్చి తత్కరుణ♦చేకొని సైగలు దెల్పి సొంపు మీ
ఱంగఁ గ్రమాన వేశ్మకస♦రాతిమజుంగున కేఁగి రర్మిలిన్.

కం. ఆనాటిఁ గలసి పలుమఱు
నానావిధరతులఁ బ్రియము ♦ నయ మెనయంగా
నానందనందనాగ్రణి
యానందాంభోధి నోల ♦ లాడుచు నుండెన్.

వ. తదనంతరకథావిధానం బెట్టి దనిన.

సీ. ప్రథితప్రాభవ ప్రాభవన్మృదుగుణ♦ప్రాగ్భార ప్రాగ్భారతీ
ప్రథితాచారణ చారణస్తుతయశో♦భారా సభారాసహా

త్పథసేనారవ నారవర్యపటలీ♦పార్థక్య పార్థక్యయో
ధధరాయావళ యావకన్నిజమహో♦దారాంకదారాంకగా.

కం. అంగజసదృశాకారా
సంగరతలనిరుపమాన♦శౌర్యవిహారా
లింగాంబికాకుమారా
శృంగారరసప్రధాన♦శీలోదారా.

కం. హాటకితస్మరగుణపద
పీటంకృతిగీతివిజయ♦వేంకటదేవా
పీటీరససౌరభపరి
పాటీరమ్యగుణచంద్ర ♦ బలినిస్తంద్రా.

మాలినీవృత్తము.

అధరితపరరాజా ♦ హారిచక్షుఃపయోజా
ప్రథితభుజమహౌజా ♦ భవ్యసాహిత్యభోజా
బుధజనసురభూజా ♦ భోగలీలాబిడౌజా
విధుతరిపుసమాజా ♦ వీరసామ్రాట్తనూజా.

పంచచామరవృత్తము.

చరాచరాధిరాజవీర♦జాలవానకేళికా
దరా ధరాధగారిభోగ ♦ ధైర్యధూతమేరుమం
దరా ధరాధరాచకీర్తి ♦ దారదస్యుమీనదీ
వరావరావరాత్మగంధ♦వారణాంచితాంగణా.

గద్యము.

ఇది శ్రీకాళహస్తీశ్వరచరణారవిందమిళిందాయమానాంతరంగ జ్ఞానప్రసూనాంబికా కృపావలంబవిజృంభమాణసారసారస్వతసుధాతరంగ లింగనమఃఖివెంగనామాత్యవంశపావన విరచితవిద్యాధిదేవతాసంభావన దక్షిణసింహా

సనాధ్యక్షతిరుమలకుమాకాంతకరుణాకటాక్షలక్షితస్వచ్ఛముక్తాగుళుచ్ఛ
సితచ్ఛత్ర చామరకళాచికాకనకాందోళికాదిరాజోపచార ధీరజనహృద
యరంజకవచోవిహారవల్లకీవాదనధురీణవర్ణగీతాదిగాం
ధర్వస్వరకల్పనాప్రవీణ కామాక్ష్యంబికానాగనకవి
రాజనందన కలితసకలబాంధవహృదయానందన
శ్రీకర కవితాకర సుకవిజనవిధేయ శ్రీ కామే
శ్వరనామధేయప్రణీతం బైనసత్యభామా
సాంత్వనం బనుమహాప్రబంధంబు
నందుఁ దృతీయాశ్వాసము.



శ్రీరస్తు.



సత్యభామాసాంత్వనము.

చతుర్థాశ్వాసము.

శ్రీజృంభితాంబురుహాకే
ళీజనకకటాక్ష యాది గర్భేశ్వర నా
నాజనసుతవితరణ వి
ద్యాజితరాధేయ ముద్దు లక్ష్మరిరాయా.

తే. గీ. అవధరింపుము జనమేజయక్షితీశ్వ
రునకు నావ్యాసముని శిష్యుఁ డనియె నిట్లు
శౌరి సాత్రాజితిని జేరి చనువుమీఱి
యుబ్బరంబునఁ దనియక యుండువేళ.

ఉ. అయ్య పరాకు సామి నరకాసురుఁ డంపఁగ వచ్చినట్టి పె
ద్దయ్యపువేగరిం బెనఁచి త్రాటను గట్టి గుడారువాకిటం
గుయ్యకు మంచు నో రదిమి గుప్పుచు మీనగరింటిచారు లో
య్యొయ్యన వచ్చినా రని మృదూక్తులఁ బెంపుడుచిల్క పల్కఁగన్.

చ. తనిసినవేళఁ జూచి మఱి ◆ దవ్వులనే పొడకట్టి నిల్చి మీ
కనుఁగొనసన్నమన్ననలు ◆ గన్గొని చిత్త మెఱింగి తెక్కులన్
నినుచుక చిన్నిగ్రొంబసిఁడి ◆ నిద్దపుటందెలు గిల్కుగి ల్కనన్
చనవునఁ జిల్క వచ్చుటలు ◆ సారసనాభ విచిత్ర మయ్యెడిన్.

చ. ఒడికముగాఁగ మై యణఁచి ◆ యోరగఁ జేరఁగ వచ్చివచ్చి యొ
క్కెడ నెడ గల్గ నిల్చి క్రియ◆యేర్పడఁ గార్యము ముక్తకంబుగా
జడియక మేలు గల్గఁగను ◆ సంగతి తప్పక చాల కింపుగాఁ
గడఁక వహించి పల్కుచిలు◆కన్ జిలు కంచు గణింప శక్యమే.

తే. గీ. పలుకుపలు కెల్లఁ జల్లనై ◆ ప్రౌఢి మీఱ
మీకు విజయంబు గోరెడి◆మేలువలన
నవని నీచిల్క హారి యాట ◆ యరుదె నీదు
పేరువా సెందు లేదొకో ◆ బిసరుహాక్షి.

చ. మిము నెడఁబాసి యున్నతఱి ◆ మే లొనగూడఁగ డాసి నాదుహృ
త్కమలము చల్లఁజేసి నయ◆గారవుమాటలఁ దేర్చి నన్ను నీ
సముఖముఁ జేర్చి నీమదికి ◆ సంతసము ల్గలిగించినట్టి కీ
రముఁ జెయివట్ట కేటికిఁ బ◆రా కొనరించెదు కంసశాసనా.

మ. అని సాత్రాజితి పల్కినన్ నగి పయో◆జాక్షుండు మై దువ్వి చి
ల్కను చేపట్టి నవాతు మేపుచును బా◆లారత్నముం దానుఁ గొ
ల్వునకున్ వచ్చి కడానిరేకుపనిబె◆ళ్కుల్ గుల్కుప్రాఁగెంపు త
ళ్కును కాసీపనిపీఁటపైఁ జెలువుతోఁ ◆ గూర్చుండి పిల్పించఁగన్.

ఉ. వేగ సరాతి దాఁటి మఱి ◆ వింతశ్రమంబు తగన్ దివాణపు
న్వోగరులుం జమూపతులు ◆ వీరులు గుంపులు గూడి దయ్యపు
న్వోగరి ముందఱ న్నిలిపి ◆ వేమఱు మ్రొక్కుచు వీఁడు బాళెపున్
బాగులు మాయఁ గన్గొనఁగఁ ◆ బట్టుక వచ్చితిమయ్య నావుడున్.

తే. గీ. శౌరి విస్మయమునఁ జూచె ◆ సారె కతని
చూపు సోఁకిన దయ్యంపు◆రూపు మాని

చొప్పు మార్చినగతి వింత♦సొబగు మీఱఁ
దాల్చె నెప్పటిబాఁపన♦తనువు వాఁడు.

కం. అప్పుడు హరి వెఱఁగందుచుఁ
గప్పురగంధియును దానుఁ ♦ గడు మోదముతో
నప్పాఱుబ్రహ్మవర్చస
మొప్పారుట యోర్చి మదిని ♦ నూహింపంగన్.

ఉ. చిత్త మెఱింగి యి ట్టనియె ♦ శ్రీపతితో వెడవింటిపాదుషా
తత్తడి, సామి వీఁడు ముని♦దయ్యపురూపున వచ్చి యిప్పు డీ
యుత్తమవర్ణలీలఁ దగ♦నుంటకు హేతువు గాఁగఁ దత్పురా
వృత్త మొకం డిలం గలదు ♦ వింతగ నే నది విన్నవించెదన్.

కం. అతులకుతూహలఖని యై
యతులసు గృహమేధిజనుల ♦ కావాసం బై
తతసాధుతపోఽరణి యై
శ్రుతసారణి యనెడియూరు ♦ శోభిలు జగతిన్.

కం. ఆయూర నొక్కవిప్రుఁడు
మాయూరగరున్నిభాంశు♦మంతుఁడు దాంతుం
డాయతమతి యతిశాంతుఁడు
హాయిగ మను నుచితవృత్తి ♦ నచలుం డనఁగన్.

ఉ. ఆయచలాహ్వయుం డెపుడు ♦ నంబురుహోదరపాదపూజనో
పాయము సంఘటిల్ల ముది♦ప్రాయమునందు స్వకీయజాయ యహా
మాయయెడ న్రహి న్వికట♦మారుని శ్రీనలు నీలునిం గజున్
గాయజతుల్యమూర్తుల వి♦కల్మషకీర్తులఁ గాంచె నల్వురన్.

కం. రయమున వా రందఱు న
ధ్యయనాధ్యాపనవిధమ్ము ♦ లన్నియు నేర్చ
న్వయమునకు వన్నె దెచ్చిరి
నయనానందం బెసంగు♦నలువు చెలంగన్.

తే. గీ. అటుల పటుతరపాండిత్య ♦ మమరుసుతులఁ
గాంచి మాయాసమేతుఁడై ♦ ఘనతఁ దండ్రి
పరువము లెఱింగి తగినట్టి♦బంధుజనుల
యిండ్లబాలామణులఁ దెచ్చి ♦ పెండ్లి చేసె.

మ. కృతపాణిగ్రహులై కుమారకులు కూ♦ర్మిం దల్లియుం దండ్రియున్
సతతంబున్ దముఁ బ్రోది సేయఁ బ్రజ మె♦చ్చన్ సర్వకార్యస్వతం
త్రత నిట్లన్ వహియించి కేశవసప♦ర్యాస్నానదానమ్ములన్
శ్రుతిఘోషం బతిభద్రమోదమును నెం♦చు నివ్వేక వర్తింపఁగన్.

తే. గీ. తరువు లన్నియు ననఁబారు♦మురువు దెచ్చు
గచ్చు హెచ్చంగ నామని ♦ వచ్చినటులు
ధరణిసురనందనులకు నం♦దఱికి బాగు
మెయిసొగసు దేరనూనూఁగు♦వయసు వచ్చె.

కం. జవ్వన మిటువలెఁ దమమై
నివ్వటిలం గొన్నినాళ్లు ♦ నెలఁతలుఁ దాముం
బువ్విలుతుకేళి నందఱు
మవ్వంబునఁ దేలి రంత ♦ మరు విధివశతన్.

కం. గార్హస్థ్య ముడిగి పురిలో
నర్హాచారంబు మాని ♦ యంబాజనకుల్
గర్హింప నన్వయోచిత
బర్హిర్విధు లెల్ల మాని ♦ పాపాత్మకులై.

మ. చరియింపంగఁదొడంగి రందుఁ బరిహా♦సశ్రేష్ఠుఁడై జ్యేష్ఠుఁడా
పెరిమెం బట్టి కథ ల్వచింపుచుఁ దనుం ♦ బిల్వంచుఁ బిల్వంగ ని
ద్ధరఁ బెంపొందెఁ ద్వితీయుఁ డోహాటపువిం♦తల్ చూపుచుం గుక్కలన్
మఱఁగెం జేరెఁ జతుర్థుఁ డంత్యకులభా♦మన్ పేరు సార్థంబుగన్.

కం. అందు ద్వితీయుఁడు తా నతి
సౌందర్యము కుశలబుద్ధి ♦ చతురత్వంబున్

గ్రందుకొనువాఁడ నని సం
క్రందనసుతు[1]నట్లు సవతు ♦ గానక జగతిన్.

మ. తిరుగం గోరి భయంబు దీరి తటినీ♦తీరంబునందున్ జలా
హరణార్థంబుగ వచ్చియున్నయెడ స♦య్యాటంబు గాటంబుగా
బెరయం దా నెలయించె మన్మథశరో♦ద్వేగాన్నతున్ఁడై యొక్కతెన్
గరియానం గలవాణిఁ గాంచననిభం ♦ గల్యాణిఁ గంజేక్షణన్.

కం. శ్రీనలుఁ డటు వలయించ
న్మానవతీమణి యడంకు ♦ మాని స్మరధను
ర్జ్యానాదమేదురిత చే
తోనాదితమోహ యగుచుఁ దొడరె న్వానిన్.

చ. తొడరినఁ జూచి పైమడమ♦ద్రొక్కఁగ నవ్వుచు గువ్వ చిక్కరా
విడువ నటంచు నొచ్చుకొని ♦ వేమఱు దానికి మేను జుమ్మనం
దడవుచు వెన్కఁ జూచు చొక♦దారిని నారిని శీతమారుతం
బెడనెడ వీవఁ బూవుపొద♦రింటికిఁ దెచ్చెఁ గరంబు వట్టుచున్.

కం. శుభనాముఁ డైనతాపసుఁ
డిభగామినిచెయ్యి వట్టి ♦ యీడ్చిన జటివ
ల్లభుగాఁ దలంచి సవసా
రభవద్వీటిక గ్రహించె ♦ రసికత మీఱన్.

కం. వీడెము గొను జడముడిదొర
చేడియయధరామృతంబు ♦ చేకొని సురత
క్రీడాపరవశుఁ డయ్యెన్
వేడుక విధుముఖియు నెదురు♦వింతలు చూపన్.

సీ. నునుగుబ్బచనుమొనల్ ♦ మునిపంట మొరముచో
నుల్కు నెమ్మొయితళ్కు ♦ కుల్కు లీనఁ

పా. 1. నటు కన్న♦గానక జగతిన్.

గోమరు మీఱఁగఁ గపో♦లము గ్రమ్మి కఱచుచో
[1]ననుపొందుకనుమోడ్పు ♦ తనుపు లీన
నుక్కుగోరను గొంత ♦ పొక్కిలినొక్కుచో
బ్రొక్కుచేతులకెక్కు ♦ చొక్కు లీన
నింపుగా విడియంపు♦గుంపెనల్ నింపుచోఁ
గల్గులేఁజిఱుమూల్గు ♦ లెల్గు లీన

తే. గీ. వికచపద్మాక్షి సంతరా♦ళికము గాఁగ
జతురగతి నాని చేయూని ♦ చంద్రకాంత
మణిమయశలాక నలచంద♦మామకరణి
వెడవిలుతుకేళిఁ గరఁగించె ♦ విప్రమౌళి.

తే. గీ. అటులు గరఁగించికరఁగించి ♦ యళుకు దీర్చి
హత్తి తొల్లింటిమగనిపై ♦ బత్తి జార్చి
చేర్చి కౌఁగింటఁ గడిదేర్చి ♦ చెలిమి గూర్చి
యతివ తమిఁ దిట్ట నోర్చితా ♦ నిత వోసర్చి.

చ. సకినెలబిళ్లరీతిఁ బలు♦చందపుటందపుపారువాలపో
లిక వగ నిక్కు డక్కి జవ♦లీల జతుల్ వావశించినట్టు కొం
కు కొసరు మీఱఁగా ములుకు♦గ్రుక్కుల మిక్కిలిఁ జిక్కువాఱఁ జి
మ్మికసరు గుట్టు నెమ్మివిడు♦పుల్ మెఱయించె ద్విజుండు తద్రతిన్.

కం. ఇటువలె గలిబిలికళ వే
చ్చుట నట నిర్వ్రరికి మేను ♦ ఝుమ్మన విటునిన్
కుటిలాలక పైకొనియెం
బుట మొగయుకడానికీలు♦బొమ్మయుఁబోలెన్.

సీ. గుదులతోఁ దొడ లాన ♦ నెదురు నాతనిఱొమ్ము
దురుసుగుబ్బలఁ గ్రుమ్మి ♦ త్రోసిత్రోసి
కౌను గొప్పను గేలఁ ♦ గమిచి వాఁ డద రంటఁ
గెళకి సందిలి నొక్క ♦ నులికియులికి

పా. 1. నునుపొందుకనుమోడ్పు.

తివిరి చెల్వుఁడు లోఁబె • దవి కాటు తవిలింపఁ
గ్రుక్కి యు స్సని చెక్కు • గొట్టికొట్టి
యుబికి మో వాని వాఁ • డూకొన కరఁచొక్కుఁ
గెరలి తిట్టుచు నొదు • గఱచికఱచి

తే. గీ. మేను వసియాడఁ దమిఁ గూడ • మెలుపుతోడఁ
గాను జవ్వాడ నవహార • కలిక లాడ
మరుఁడు జళిపించు గేదఁగి • కిరుసుకరణి
మురిపెమునఁ బొంగి నటియించె • మోహనాంగి.

కం. చెవిచెంత నోరసిగపైఁ
దవిలినకడవన్నె మెఱుఁగు • తాయెతు లొరయన్
జవరాలిపాదముల కా
యవనీసురుఁ డెఱఁగె మన్మ • థావేశమునన్.

వ. ఇవ్విధంబునఁ గృతప్రణాముండై భూదేవుండు కిలికించితవతి నొడంబఱచి యిల్లు మఱపించి యెలమినారజపువగలు గఱపించి యిల్లాలి పద్దుల కెడఁబాపి చల్లని చిగురుమెట్టసొక్కించి తనవగకుఁ జిక్కించి వేశవాటంబున డాయించి వెలిపాళెంబు వేయించి వింతగా నొక విడిది సంతరించి విడియైదువులచుట్టరికంబు పొంకించి వెలిదేరవల దని జంకించి యేమియు నెఱుంగనియతనింబలె నిజగృహంబునకు వచ్చి వినీతుండునుంబలె నిత్యకృత్యంబులు హెచ్చి పితృసన్నిధానంబునకు వచ్చి సుగుణనిధానంబునుం బోలె నుండె నంత.

సీ. శ్రీమనోహరునభి • షేకంబు సేయుచో
మగువ మజ్జనమార్చు • వగలు దలఁచుఁ
బూతాత్ముఁడై దేవ • పూజ యొనర్చుచోఁ
బూఁబోఁడి గై సేయు • పొలుపు దలఁచుఁ
వేడ్కతో హరికి నై • వేద్య మర్పించుచోఁ
[1]జెలి కపోసన మిచ్చు • చెలువు దలఁచుఁ

పా. 1. సతికి నొసరనిచ్చు • నక్రులఁ దలఁచుఁ.

దేటయగా హరిపాద♦తీర్థంబు గ్రోలుచోఁ
    జెరవవా తెర నాను♦వెరవు దలఁచు
తే. గీ. దైత్యభేదిపదానుసం♦ధానవేళ
నంగనారతిపారవ♦శ్యంబు దలఁచు
ద్విజుఁ డటులు పాడి మీఁతి క్రొ♦వ్విరి లకోరి
చెనఁటిభూతంబు సోఁకెఁ దా ♦ సిగ్గులేక.

సీ. పారువాపలుకుల♦తీరు వాటిల దంచుఁ
    దొలుపల్కులు గణించు♦తలఁపు మానెఁ
దాళిగోణము గట్టు ♦ బాళి యేర్పడ దంచుఁ
    గావిదోవతి గట్టు♦కడఁక మానె
నేవళంబులు దాల్చు ♦ ఠేవ లలర వంచుఁ
    దులసిపూసలు [1]దాల్చు♦తొడుసు మానె
గందంబుఁ బూసిన♦యందంబు లే దంచు
    బూది మేనునఁ బూయు♦పొల్పు మానెఁ
తే. గీ. గుంటెనలు సేయువారితోఁ ♦ గూడి యుండు
కులుకు చన దంచు సజ్జన♦గోష్ఠి దక్కె
చెనఁటియై పాఱుఁ డీరీతిఁ ♦ దనువు మఱచి
తరళలోచనపై మించు♦తలఁపు లెంచు.

సీ. మారుబీరముచేత ♦ బారుబీరము చిక్కె
    లెడలించుపెట్టెలో ♦ ముడుపు లాగుఁ
బూఁతసొమ్ములు కొన్ని ♦ పోసగించి పూసబొ
    ట్టును నింటఁ గలయంతె♦యును హరించు
భరతంబు పేరా తం♦బుర నేర్చవలె నంచు
    సానికూఁతులయిండ్ల♦చాయఁ బోవుఁ
బొన్నూరికిఁ జదువఁ♦బోదు నను నెపానఁ
    దా నున్నపురవీథి ♦ దాఁటి పోవు

పా. 1. దాల్చు♦తొడుకు మానె.

తే. గీ. వెడలి వెలయింతికడ కేఁగు♦వేళ మేనఁ
జెలువుగాఁ బూనుపికిలివ♦న్నెలు సడల్చి
యేమి యెఱుఁగనియట్ల తా ♦ నింటఁ జేరుఁ
గొన్నినాళ్లిట్లు నెమ్మదిఁ ♦ గొంకకొంకి.

కం. చక్కెరవిల్తునిచిక్కులఁ
గక్కసిలం దనదుమనసు♦కాఁకలు దీర్పన్
జక్కనిగుబ్బలమక్కువ
యుక్కలపున్ మనసుతపసి ♦ యుపిద కలిగియున్.

శా. ప్రాతస్స్నానముఁ జేతు నన్నెపము మీ♦ఱన్ వేగుజామైనచో
స్వాతంత్ర్యమ్ముగ నిద్రలేచి వెలిత్రో♦వల్గాచి యచ్చోట సం
కేతంబు ల్వెలయంగ జారిణుల గ్రు♦క్కించున్ తమిం గూడి యెం
త్రేతృష్ణం డయి యంత యేటి కరుగున్ ♦ నిష్ఠాగరిష్ఠాకృతిన్.

సీ. కలశభవశ్రీలఁ ♦ దలఁచి ప్రసంగించుఁ
గువలయాక్షులచన్నుఁ♦గవలు చూచి
నవనదీయాఖ్యాన♦నటనము ల్మెఱయించుఁ
బడఁతులనెఱికప్పు♦జడలు చూచి
శంఖస్మృతిమహాత్ర్వ♦శంసలు గావించు
రమణులమేలికం♦ఠములు చూచి
శుకవాక్యమహిమవి♦స్ఫురణంబు మెఱయించుఁ
దరుణులరహిపల్కు ♦ తెఱఁగు చూచి

తే. గీ. తలిరుఁబోఁడులు నీరాట ♦ సలుపునెడల
మందులను జేసి యచటిబ్రా♦హ్మణుల నెల్ల
స్నానములు చేయుకై వడిఁ ♦ దాను నచటి
విప్రులనుబోలె నాథూర్త♦విప్రవరాళి

కం. గాయత్రి నొడివి ద్విజవరు
లాయెడ మానంబునన్ స♦హస్రా

సేయునెడఁ దాను మన్మథ
గాయత్రీజపము సేయుఁ ♦ గలుషాత్మకుఁడై.

చ. అల జవరాలిపెందొడల ♦ నంటినక్రొంబసపుంబిసాళిని
గ్గులు తెలిచల్లడంబుతుదఁ ♦ గుట్టినబంగరుసీలికంచెతీ
వెల కెనయై చెలంగుపది ♦ వేలవిధమ్ములకోడెగాండ్రతోఁ
గలిసి చరించె వాఁడు నడ ♦ కాకి యనన్ నడువీథులోపలన్.

మ. బురుసాకుచ్చులతాళిగోళము కళల్ ♦ పొల్పొందనెత్తావిక
ప్పురవీడెంబును మోవికెంపుఁజిగిపెం ♦ పున్ జెంపగోరొత్తులున్
మెఱుఁగుంగస్తురిగీరునామములయే ♦ మ్మెల్ మీఱఁగా మించె న
ప్పురి లేఁబ్రాయపుఁగోడెకాండ్రు తను గుం ♦ పుల్గూడి వెన్నాఁడఁగన్.

చ. చెకుముకిరాయి దూదియును ♦ చిన్నపుపోఁగర కోవిచెంబు ల
త్తుకజిగిపోఁకపాళె యొరఁ ♦ దోఁపినగంటము సూరకత్తి మ
ల్కకోలికి వట్రువంబుపొర ♦ లోపలిసంబెళ సున్నమాకు లి
చ్చకముగఁ బూని బోడిగలు ♦ సారెకు మడ్పులు చుట్టి యియ్యఁగన్.

సీ. రదనాగ్రమున మించు ♦ నుదిరిబంగరుమొలల్
కసిగాటుమోవిపైఁ ♦ బసిమి నించ
నునుజిగిమించునూ ♦ నూఁగుమీసపురేఖ
మోముపై నొకవింత ♦ గోము నెఱప
సికమీఁదఁ జుట్టిన ♦ చెంగల్వవిరిదండ
జిల్గురుమాలపై ♦ జీరువారఁ
దోఁడెంపునవ్వుల ♦ తులకించువెన్నెలల్
ముత్యపుసరులపై ♦ ముద్దుగురియ
తే. గీ. మించుమించులమించుగ్రొ ♦ మ్మించునెఱయఁ
బదములను గుల్కుబిరుడల ♦ పావ లమరఁ
బంత మెద హెచ్చు సేమంతి ♦ బంతి పూని
ప్రోడయై క్రుమ్మరుచునుండు ♦ భూసురుండు.

సీ. వీథిలోఁ దిరుగాడు ♦ వేషకకాండ్రకు
స్త్రీలకుఁ గలహముల్ ♦ తీర్చితీర్చి
యేకాంతమున నున్న ♦ యించుఁబోఁడుల కెల్లఁ
దీరుగా నామముల్ ♦ దిద్దిదిద్ది
సూ[illegible]గిరులచాయ ♦ వాలాయముఁ జరించు
చెలులకుఁ బ్రియములు ♦ చెప్పిచెప్పి
తరితీపుచేసి యెం ♦ తయు సూకఁ జెల్లించు
దూతికుటీరంబు ♦ దూఱితూఱి

తే. గీ. చదువు లెగనాడె నీతులు ♦ పదటఁ బుచ్చె
గురుజనముమాట నిరసించెఁ ♦ గులము ముంచెఁ
బురజనము చూచి నవ్విన ♦ సరకుగొనక
యెగ్గు విడనాఁడు బాఁపన ♦ యెక్కుటీఁడు.

సీ. పూఁబోఁడికోలచేఁ ♦ బొదలబయల్ చిమ్మఁ
జిమ్మి యంతనిలాక ♦ చేయి మార్చు
మార్చి యెదుట వచ్చు ♦ మగువపైఁ దూఱు
తూఱి వెన్కకు వచ్చి ♦ సారె నవ్వు
నవ్వి రుమాల్వీడ ♦ నవ్వలివ్వలఁ జూచుఁ
జూచి చొక్కునఁ దానె ♦ సొంపు మెఱయు
మెఱసి చెంగట వచ్చు ♦ నరదికాండ్రను రేఁచు
రేఁచి వారిని కూక ♦ రించి పోవుఁ

తే. గీ. బోయి తమి హెచ్చి వస్త్రవు ♦ పొందుఁ గోరి
యపుడె యడపంబు బుడుతచే ♦ నడగ నంప
నంపి యది గొప్పకుండిన ♦ నదరుపెట్టు
మరలి యానీచుఁ డెప్పటి ♦ [1]తెరువు గాంచు.

ఉ. గాయకుఁ డమ్మహీసురుఁడు ♦ గ్రాంధికుఁడో యని లోకు
లాయము శాస్త్రముల్ చదువు ♦ లాగున నొక్కయెడన్ గోఁ

పా. 1. తెరువు వట్టు.

సత్యభామాసాంత్వనము.

[illegible] కళలు ♦ నాయకజాతియు [illegible]
[illegible] త్రములు రతిర♦హస్యముం [illegible]
[illegible] వచ్చునెడ ♦ నిక్క ముచు [illegible]
[illegible] వరు♦పాటున నూరక [illegible]
[illegible] గని ♦ మాటికి [illegible]
[illegible] వాఁడు ద్విజు♦లంద [illegible]
[illegible] యును మాహురియు బి
[illegible] యును వాడికొని కి♦లార్చుచు [illegible]
[illegible] చిమ్ముచు
[illegible] తగఁ దిరుగు నతఁడు ♦ లంచయుఁ [illegible]
[illegible] టులు విడివడి తిరుగాడు♦[illegible]
[illegible] శుభనామముఁ దగుజన♦[illegible]
[illegible] గ్రహించిన♦[illegible]
[illegible] శపియించె రక్కసి ♦ గాఁగ [illegible].
[illegible] మొంది వేఁడుచు
[illegible] కంగ నతనిఁ ♦ గరుణను [illegible]
[illegible] రక్కసి
[illegible] వనుము కృష్ణుఁ జూడు ♦ వెల [illegible]
[illegible] దీర్చిన దాపసి♦విభుని [illegible]
[illegible] లకు మొక్కి రక్కసి♦తనయుఁ [illegible]
[illegible] [1]నరకాసురుని జేరి ♦ తిరుగు, [illegible]
[illegible] శాపవిమోక్షణం ♦ బతఁ [illegible]
[illegible] చిలుక వివరిం
[illegible] చేసి ♦ శ్రీసలుఁ [illegible]
[illegible] సమ్మొద మొసరఁగ
[illegible] విన్నవించె ♦ విభుఁడు వినంగ [illegible].

[illegible] పాడి♦[illegible].

కం॰ నీపాదదర్శనంబునఁ
దాపముఁ బాపంబు నెడలె ◆ ధన్యుఁడ నైతిన్
శాపవిమోక్షణ మయ్యెను
గోపాలవతంస దైత్య◆కులవిధ్వంసా.

కం. నెరసంజఁదొట్టి యొంటరి
ధరణిం దమిఁ గూఁడుకతన ◆ దైత్యుండై యా
నరకాసురుండు పుట్టిన
మొరపరికపుగాథ యెఱుక ◆ నెఱుఁగుదువె కదా.

కం॰ స్థల జల వన గిరిదుర్గం
బులఁ జను ప్రాగ్జ్యోతిషాఖ్య◆పురమున సురకాం
తల నరకాంతలఁ జెఱఁగొని
వెలయున్ నరకాసురుండు ◆విభవోన్నతుఁడై.

మ. జగముల్ బెగ్గడిలన్ నభంబు వగులన్ ◆ శైలంబు లూటాడ మెం
డుగ బ్రహ్మాండము నిండ నుద్భటభటా◆టోపంబు మీఱన్ సురో
రగ విద్యాధర సిద్ధ సాధ్యబలము◆ర్వారప్రతాపోన్నతిన్
తగు నెంతే నరకాసురుండు రణవి◆ద్యాచండపాండిత్యుఁడై.

సీ. పరిచారకులు గాని◆సురనాయకులు లేరు
చెఱఁ బడకున్నయ◆చ్చరలు లేరు
హుజురుపాటకు రాక◆యున్నజక్కులు లేరు
మణుల నియ్యనియేటి◆మగలు లేరు
వేళఁ గావకయున్న◆విద్యాధరులు లేరు
వరుసలు గొననికి◆న్నరులు లేరు
యుద్ధాలు చే నెత్త◆కుండుసాధ్యులు లేరు
మోపులు మోయని◆మునులు లేరు
తే. గీ. అక్షయపరీకృతాఘూర్ణి◆తాక్షియుగళ
గండమండలుఁ డగు నర◆కాసురుండు

హాలహాలలీలఁ జెందు బెం◆డాడు వేళఁ
దరళగతిఁ జెందు నీచరా◆చరమునందు.

కం. అకృతకరగ్రహాలు తటి
త్ప్రకరోపమవిగ్రహాలు చె◆ఱంబడి యున్నా
రకలంకచరిత రాజ
న్యకసుతలు పదాఱువేవు ◆ రసురపురమునన్.

సీ. ఆరమణీలలామము ల◆హర్నిశమున్ నినుఁ గోరుకొర్చు- లీ
చేరఁగ దానవేశ్వరు వ◆డిన్ బవరమ్మునఁ గొట్టి వారల
న్నారకయందుఁ జేర్చుకొని ◆ వైభవ మొప్పఁగ నిచ్చ గెల్చు
నీకము తోరమై పొసఁగఁ ◆ బెండ్లి యొసంగఁ దలంచు శ్రీసతీ.

తే. గీ. నిశిచరుఁడు గాన తద్భట◆నివహ మెల్లఁ
గొలువ రే యెల్లఁ గొలువుండి ◆ కొంతు గగ
నసుర వేగిన నిదురించు ◆ నందువలనఁ
గలుగుఁ బగలింటిపోరున ◆ గెలుపు నీకు.

తే. గీ. అనిన శ్రీనలుఁ గరుణించి ◆ యాదరించి
నవ్యకాంచనపటభూష◆ణము లొసంగి
ముందుగా వాని నుక్కళం◆బున వసింప
ననిచె విజయంబు గోరి య◆య్యసురవైరి.

శా. ప్రాక్కైన్ నిజసోదరేందుసుభగం◆భావక్రియాపేక్షనొ
న్నాహారాముకుందదారకృతలీ◆లాలాస్యసారస్యభృం
గసంకేతతరంగితాబ్జరుచిభం◆గీజాతరంగోల్లస
త్పానారాబ్ధితరంగజాలము శర◆త్కాలం బవేలంబుగన్.

సీ. జలదయాతాయాత◆సరణు లన్ని యడంగఁ
గలహంసకులమంద◆గతు లెసంగఁ
దరలి జోడునెమిళ్లు ◆ కేకలు చాలించ
రాచిల్కపల్కుల◆రాణ మించ

బెడబెడ మను గొప్ప♦వడగండ్లజడి నిల్చె
రసదాడిముత్యపు♦ముసురు పొల్చె
గూడకొంగలబారు♦కూఁతరాయిడి విచ్చె
క్షితి శాలిపాలికా♦గీతి హెచ్చెఁ
తే. గీ. కడఁగి సడలుచు మొగిలిపు♦ష్పములు వీఁగెఁ
గమ్మనెత్తమ్మికలువపూ♦దుమ్ము రేఁగె
వింత యిది యెంచ ననెడిని♦ర్వైర నటించ
మొనసి నానాఁట వెలుతురు ♦ మొగులుపూఁట.

కం. మీసరములు సమలలితాం
గీసరములు సురభికుంద♦కేసరములు స
త్కాసరములు తతజలదని
రాసరములు భాసిలెన్ శ♦రద్వాసరముల్.

కం. మెఱుఁగులపేరిటిప్రాయపుఁ
దరుణుల నెడఁబాసి విరహ♦ధవళిమ గొని త
త్తరమున నడరెడివసువున
బెరయుచు నీరదకులంబు ♦ వెల్వెలఁబాఱెన్.

సీ. హృద్యతరోద్యాన♦పద్యలఁ జెలు వొందు
కుందబృందంబులఁ ♦ గొంతసేపు
హరువుగా నొండొంటి ♦ నంటి ఘుమ్మన జంట
గోరంటగుత్తులఁ ♦ గొంతసేపు
నవనీయకాసార♦నవసారభోదార
కువలయవనసీమఁ ♦ గొంతసేపు
పొంగారుమస్తకే♦నుంగుకస్తురిగబ్బు
గుబ్బతిల్లెడిచెంతఁ ♦ గొంతసేపు
తే. గీ. కొలువు సేయుచు విహరించు♦కోడెతేఁటి
గుమురు కొమెరలతో వేడ్కఁ ♦ గూడియాడె

సమ్మదమ్మునఁ గమ్మనె♦ త్రిమ్మితేనె
గ్రోలి యవ్వేళఁ జొక్కున ♦ వ్రాలివ్రాలి.

ఉ. కన్నులడాలు కుంతముల♦కై వడి వింతలు చూపుకాపులే
యన్నులమోవి బింబఫల♦మంచును చేరఁ దలంచి మించి పై
రెన్నుల ముక్కులం గమిచి♦యింపుగఁ బెంటుల నంటి చూడికన్
గ్రన్నన నేఁగురామచిలు♦కల్ రహిఁ నఱ్ఱులు సాఁచుఁ జెంగటన్.

ఉ. ఆతఱి మందయందుఁ బడు♦నట్టుగఁ గొమ్ముల గట్లఁ గ్రుమ్మి లోఁ
బోతర మొప్పఁగా మరుని♦పోరున కై గమకించి పైపయిన్
మ్రోఁతకు హుంకరించి మెయి♦మూర్కొని మూతుల నెత్తిహత్తి యాఁ
బోతులు అంకె వేయుచును ♦ బోరనఁ జేరె సమాంసమీనలన్.

కం. కమలములు పాకవినతం
బులు నగుకల్హారచయము ♦ మూర్కొని క్రిందన్
వలపునకుఁ జొక్కుకై వడిఁ
దల లూఁచున్ పైఁడి నుక్కు ♦ తళతళ మీఱన్.

సీ. కలువలసంగాతి ♦ చెలువులమజ్జాతి
యువముపుట్టువిఖ్యాతి ♦ యింపుజోతి
[1]తొలిజోగిముడిపూవు ♦ బలుజక్కవలగావు
నెలరేవలపుప్రోవు ♦ నింగితావు
ఒజ్జనెచ్చెలిమేలు ♦ యొరపువెన్నెలచాలు
కడలిరాయలచూలు ♦ కళలప్రోలు
మరునివజ్రపుతాళి ♦ మలయురిక్కలబాళి
యెడయుజోడువిరాళి ♦ యిరులజాలి

తే. గీ. చురుకుడాల్ జంట తపసిరా ♦ చూపుపంట
సోయగపుకేవ కనుచాటు ♦ చోటియావ
తామరలబంది కఱిమేను♦రామబంది
తేటఁ బాటిల్లె జాబిల్లి ♦ తేజరిల్లి.

పా. 1. తొలిజోగిముడుపురా♦వలజక్క.

ఉ. నీరధరాళిపేరఁ జగు ♦ నీలపుబిందెల వ్యోమలక్ష్మి యు
ద్వారిజనేత్రు నెయ్యమున ♦ వంచినముత్తెపుతేటనీటఁ బ
ల్మాఱును రాజు రాకకయి ♦ మజ్జనమాడి దిగంగనామణుల్
వారకతాల్చుచల్వవలు ♦ వల్వలె నిండెను పండువెన్నెలల్.

కం. శైవలమై మదిఁ బొగరట
తావలమై నిలువఁ జలువ ♦ దనువుననువురా
క్రేవలమై పొలయుచెలుల్
కేవలమైరేయపాన ♦ కృతనిశ్చయలై.

రగడ. అటువలె వెన్నెల ♦ లంతట నిండఁగ
విటులును దామును ♦ వేడుక నుండఁగ
వితమురులై యా ♦ వెన్నెలలోపల
రతులకు నితవగు ♦ రచనపుఁదావుల
కొమరుగఁ బండిన ♦ కుంకుమబైళ్లను
ప్రమద మెసఁగ మ ♦ ర్వపుఁబందిళ్లను
పలకలఁ దగునడ ♦ బంగరుసజ్జల
దళమగుఁ గువలయ ♦ దళములసజ్జల
నెఱిసరిగెంపుల ♦ నెలవుందాపల
చిఱుపనిమిసమిస ♦ జీనపుఁజాపల
నలరులఁ గడు ఘు ♦ మ్మనునెలఁదోఁటల
తళతళమనియొడి ♦ దంతపుపీఁటల
నొండొరు లుండఁగ ♦ నోరపులు మీఱుచు
నండజయానల ♦ హాళహాళిఁ గేరుచుఁ
బలికినసురవలు ♦ వలు ధరియింపుచుఁ
బులుపులు తగఁ దోడ ♦ పులు మెఱయింపుచుఁ
గలకలఘుమ్మను ♦ కలపముఁ బూయుచు
మలఁగక మఱిమఱి ♦ మైఁగైసేయుచు
దళసంచునుతవ ♦ తంబుర ఘుమ్మన
దళవుగ ధక్కలు ♦ దగ ధింధిమ్మన

సొగసుగఁ గాముని◆జోలలఁ బాడుచు
మొగమోటపురత◆ముల నోలాడుచు
నిగరపుజిగిచిఱు◆నగవులఁ దక్కుచు
సగము గొఱికి ఫల◆చయముల మెక్కుచు
మెఱుఁగులు దేరఁగ ◆ మిరియపుగాలికి
బురబురమని నిలఁ ◆ బొగచినయాలికి
పొలుపులఁ దగ మెక◆ములమూలుగులును
తలకొని జగదాం◆తులవాలుగలును
కొలఁది యెఱుంగని◆కోర్కుల నంజుచు
నలువగు రుచులకు ◆ నాలుక గుంజుచు
రహి మీఱిన నును◆రజతపుదొన్నెల
మిహిపైఁడిజగా◆మేలిమిగిన్నెల
జిగిదగుముత్తెపుఁ◆జిప్పలచెంబుల
పొగరు నింపు కెం◆పులకలశంబుల
పలువగపగడపు◆పాణిద్రోణుల
నెలరాతెలివె◆న్నెలసింగాణుల
నెఱకటిజిగిఁ దగు◆నీలపుజారుల
పరిగొనువిడిజిగి◆పచ్చలకోరల
వినుత మైనతా◆విని దగి యుత్తమ
యనఁ దగు కెంజా◆యలగంధోత్తమ
తగియనివెడజిగి◆ధిగధిగ నిండుగ
పొగరున నగుజగ◆భుగభుగ సందుగ
నించినించి నెఱనీటులఁ దేలుచు
మించిమించి కడు ◆ ముదమునఁ గ్రోలుచు
మానమతంగజ◆మదపూరమె యిది
సూనాశుగనృప◆సుఖసారమె యిది
గానాంభోనిధి◆కల్లోలమె యిది
తానామృతకం◆దళజాలమె యిది

యనుచు ననుచుతమి ♦ నతిశయిలంగను
కొనుచుఁగొనుచు మది♦కోరిక పొంగను
తనిసితనిసి మది♦తహాతహ మించను
కినిసికినిసి ప్రియు♦కిలకిల పెంచను
గునిసిగునిసి మది♦గుజగుజ హెచ్చఁగ
నెనసియెనసి మరు♦హిజుగులు విచ్చఁగ
పదరిపదరి విటు♦నైపులు నవ్వుచు
పదరిపదరి విరి♦బంతులు రువ్వుచు
నదరియదరి భువి ♦ నలయక వ్రాలుచు
నుదరియుదరి తమ♦మూరట దేలుచు
కొదిగికొదిగి పలు♦కులు వచియింపుచు
పొదలిపొదలి వెఱ♦బూమె నటింపుచు
పెదవి కెంపు చనఁ ♦ బ్రియులను దిట్టుచు
నొదిఁగినవారల ♦ నుదుటనఁ గొట్టుచు
నిందింపుచు మఱి ♦ నేరము లెన్నుచు
నందెలు ఘల్లన ♦ నడుగులఁ దన్నుచు
మోహపువగలో ♦ మునుఁగుచుఁ దేలుచు
నూహ లెఱుంగని♦యువిదలఁ బోలుచు
మీటగుముదమున ♦ మేలిమిఁ జెందిరి
నీటుగ వెంబడి ♦ నిదురను బొందిరి
తేఁకువ నందఱు ♦ తెల్వి యొసంగను
వేఁకువ మేల్కని ♦ విలసిల్లంగను
కుక్కుటకులముల♦కూఁతలు మీఱెను
దిక్కు లన్నియును ♦ దెలతెలవాఱెను
కొలకొలమని పులుఁ♦గులు నెలుఁగించెను
వలపులఁ దగి కలు♦వలు ముకుళించెను
సారసములు ని♦చ్చలు వికసించెను
వారిజనీపతి ♦ వడి నుదయించెను.

మ. అప్డు డావేగరి వేళఁ డెల్వ నెలగో♦లంటంగ గీర్వాణరా
ట్రిపుసేనావిసరమ్ము గ్రమ్ముకొని పే♦ర్మి న్లులసిల్లంగ గో
రప్పువేరమ్మునఁ దూలి తా మని యెన♦ర్చం బేర్చి రాశౌనట
ద్వ్యపదేశుల్ యదువృష్ణిభోజకుకురా♦వంతీశ్వరుల్ వింతగన్.

కం. వారలసేనల్పై దుము
దారుగను మురాసురుండు ♦ తనయులుఁ దానున్
బోరన పో రొనరించెను
ఘోరనరాశనకులంబు ♦ కో యని యార్చెన్.

కం. పురు డింత లేక యురవడి
మురుఁ డంభోనరణమధ్య♦మునసుండి యనిం
జిరజిరలు నెఱయ దరిసిన
వెఱపున నలరాచసేన ♦ విఱిగెన్ విఱుగన్.

కం. భూదేవమంగళాశీ
ర్వాదంబులు నిండఁ బైఁడి♦పావడలరుచుల్
సౌదామినులవలెను నా
నాదిశల న్మెఱయఁ దా ఘ♦నస్థితి బెరయన్.

సీ. కోదండటంకృతుల్ ♦ వేదండఘీంకృతుల్
హేషితంబులు నాట♦భాషితములు
స్యందనారవములు ♦ వందిసంస్తవములు
కుంతఘుంటలయులి ♦ గొరకరవలి
పటహానినాదముల్ ♦ భటసింహనాదము
లొంటరినుడిపద్దు ♦ లొంటెనద్దు
విజిగీషుహుంకృతుల్ ♦ వేత్రులహుంకృతుల్
దళములకూఁత వా♦ద్యములమ్రోఁత
తే. గీ. యేకమయి లోక మగలించు♦ఛాక మించ
మేచకాపాంగతోఁ బాప♦మేఁతపక్కి

జక్కిపై నెక్కి గోపాల ♦ చక్రవర్తి
వెడలె నరిపైని నెడలేని ♦ కడఁక పూని.

వ. ఇవ్విధంబున గుడారు వెడలి కడలిపొంగినవగ నడచు నిజబలం
బులఁ బురికొల్పి పరబలంబుల నరికట్ట నిల్పి శైలశస్త్రజలజ్వలనపరిధినం
సర్గంబున దుర్గమంబై నిసర్గక్రూరతాధారదనుజవీరపరివారవేష్టితా శావ
కాశంబగుమురపాశంబు గదాకుంతసౌరవారణనాగాస్త్రంబుల విదళించి
గరుడని కదలించి మించినతత్పక్షవిక్షేపణక్షమాంతరిక్షానుకణలక్షిత రూక్ష
రూక్షాశుశుక్షణిసఖరయవ్యతికరజనితనినదాభిఘాతంబుల విశీర్యమాణనిశిత
విశిఖసంఘాతంబులమెరమెర బెరయ బిరబిర దొరయ నరిమురి గెరలి బిర
బిర దరలి కఠినతరగదావిదారితఫణిపతగసురధరాసురుండగు మురాసురుండు
వచ్చి హెచ్చినకినుక నపు డవుడు గఱచి నిద్దురమబ్బున మెయి మఱచి
భుజమ్ములఁ జఱచి కరచిరత్నరత్నరుచులు నెఱయ నఱచి యెఱచిదిండితం
డంబులనెచ్చరించి మిగుల మచ్చరించి యిరుగడల నెక్కిరింతలు నెలయఁ
జిడిముడిగొరంతలు-యిడుముల నడరునావులింతలు సూప నలంత యొకిం
తయు లేక యయ్యసురాంతకుండు సూ డెనయ వేఁడిదశనవేటుపాటిల్ల
నిరాఘాటపాటవమ్మున శిఖరిశిఖర పంచకంబగు తదీయశీర్షపంచకంబు
ద్రుంచె ద్రుంచిన నుదంచితసోత్సేకాయత్తచిత్తులై తత్తనూజాతు లేష్గురు
రుద్గరిమ హెచ్చి విచ్చలవిడి పెచ్చుపెరిఁగి పంతంబులు మెఱయఁ గుంతంబు
లొరయఁ గంఖాణమ్ముల నదలించి బాణమ్ములొదాలించి శరాసనంబులు
మెఱయఁ బ్రాసమ్ములు ధళధళ దొరయ శూలమ్ము లెనయ భిండి
వాలమ్ములు మొనయ వాలంబు లొంకొంటి నగ్నులంటి మండ శైలశిలా
జాలమ్ములు నిండ సంస్ఫోటచటులభటపటలవిస్ఫోటితంబులు విలయసమయ
విజృంభమాణకుంభీనసకులజంభరిపు పదకటకసముత్తంభితకరతటరటితపటు
తరడమరుఢిమఢిమ ఢ్రఢిమవిడంబంబునఁ గృతాడంబరంబులు చూపఁ గినిసి
వినిశితవిశిఖపరంపరలాడు విజయుసైనేయమాద్రేయులం బొగడి బీరమ్మున
నెగడి యరికుమారవీరపరివారమ్ము సమరప్రకారమ్ము దెగఢితెగడి కబ్బిత
గదబ్బిరవగల గెబ్బునల్లనల్లత్రావుడుచెలులపెదబొబ్బలు గుబ్బతిల్ల నబ్బ

రంబున పైనొరఁగి పోరుచు బిబ్బోకవతిగబ్బిగుబ్బమొనలసోఁకులతబ్బిబ్బు లేనితమి యుబ్బరంబున మబ్బుదేరి యని నిబ్బరంబున తొలిగిబ్బరౌతుగబ్బితనముమీఱి యబ్బలిబంధనుండు చిందనశిఖిశిఖాసహస్రంబులు నహర్మధ్యనయనదురారాధ్యతమందితమందేహారపుసహస్రంబు లనువొందుచందంబున దళితామిత్రతనుత్రశిరస్త్రంబులగు నస్త్రంబు లేసి రేసి డొక్కలుచించి ముక్కులు భంజించి కాళ్లు గోరించి వ్రేళ్ళు గారించి తొడలు తుండించి మెడలు ఖండించి శిరంబులు డించి కరంబులు ద్రుంచి యురమ్ములు వ్రక్కలించి యుదుటున నగ్గలించి కుమ్ములు పరఁగ నెమ్ములు విఱుగ నాయమ్ములు సొరఁగ రక్తధారానికాయమ్ములు దొరఁగ కన్నులు దిరుగఁ గబంధంబులవనిం దొరుగ నొక్కమొగి నక్కటిలారిమురకుమారుల నుక్కుమిగులం జక్కాడి ప్రశాంతపరరాజన్యంబును ప్రక్షిప్తనిఖిలరక్షోదనుజ దౌర్జన్యంబును ప్రశమితదైతేయజన్యంబును ప్రపంచితవందారుబృందారక సౌజన్యంబును నగుపాంచజన్యంబు నొత్తిన యుగెత్తుగ నత్తమిల్లుతత్తరంబునఁ గులాచలంబులు కూలె, కుంజరంబులు వీలె-ధరణి చీలె-తరణి తూలె-నభంబు వ్రాలె-నక్షత్రంబులు రాలె-సాగరంబులు శోషిల్లె-సకలదిక్కుంజరంబులు ఘోషిల్లె-భువనంబు లన్నియు నోహటిల్లె-బోరునను రోదసి నివ్వటిల్లె నంత నావృత్తాంతం బంతయు నాకర్ణించి మురాపదానము లభివర్ణించి కల్పాంతదుర్దాంతచండిమ మెండుకొనం దగుదండధరుండునుంబోలె మండిపడి మచ్చరంబున నుండియుండి నానావయవఘటితనవమణిభూషణకిరీటవరకుండలుండైన నరకుండు కోదండంబు కేలఁ గొని వేదండంబుపై నెక్కి తనయిరుచక్కిఁ గ్రిక్కిఱిసి యనేకవేదండంబులపై నుండి చెండివేనెలవరెతండంబులు నిండి రా నెదుట నరదంబునందుండి తనతనయుండైన భగదత్తుండు ముందు నడువఁ బడవకై వచ్చె నంత.

కం. అయ్యసురేంద్రతనూజుఁడు
దయ్యపుమూఁకలను గూడి ♦ దళములఁ గవియన్
కయ్యంబునకు న్వడముడి
యయ్యెడ నెదిరించెఁ బంక♦జాక్షుఁడు చూడన్.

కం. ఎదిరించిన భీమునికై
బెదరించుక లే కెదిర్చి ♦ పెళపెళ నార్చున్
ముదమున నలభగదత్తుండు
గుదిగొనునునుగన్నె రాకు♦కోలల నేసెన్.

ఉ. ఏసినబాణపాతముల ♦ కెంతయు రేసి రణంబుఁ జేసి హా
వాసికి వచ్చినావొ యదు♦వల్లభు డాసి తలంపు మాసి రా
కాసిపిసాచిగా యనితి♦గాశిరుధాత్రి హిడింబికారత్రా
భ్యాసి నకాసిచాయలక♦రాసిని దూసి కిలార్చి పేర్చినన్.

కం. గద చేకొని యరదము డిగి
మదమున భగదత్తుఁ డపుడు ♦ మార్కొనెఁ దానన్
గుదియ గొని రథము డిగ్గుచు
నదలించె బకారి భృత్యుఁ ♦ డసి నొర వేయన్.

కం. అప్పు డని డెప్పరమ్మున
ముప్పిరిగొనుకినుక నిగుడ ♦ మొనసి గుదియపెం
జిప్పల్లగుప్పుగుప్పున
నిప్పుక లొగి నుప్పతిల్ల ♦ నిలిచెం బెలుచన్.

ఉ. బాహువు లప్పళించి బహు♦భంగుల మించి గ్రహంబు వెన్కగా
నూహ లొనర్చి నిల్చి విజ♦యోన్నతిఁ గోరుచుఁ బొల్చి జన్యస
న్నాహము దేహచేష్టలఁ గ♦నంబడఁగాఁ బరవళ్లు చుట్టుచున్
శ్రీహరిసేనలున్ దనుజ♦సేనలు చూడఁ గడంక పేడఁగన్.

మ. మొనసోఁకుల్ మెరయింపుగుండ్లు మొరయిం♦పున్ రేక దోకింపఁ
ట్టునపుట్టున్ బెడఁగొట్టుగుట్టుపరివ♦ట్టుం గొట్టి నవ్వేటిగొ
ట్టును ముక్కాఁకయు గొక్కెసాపెణకపో♦టున్ మీటు పాటిం
క్కన నొక్కుమ్మడి పోరసాగి రిరువు♦ర్గోట్లాని బిట్టార్చుచున్

సీ. పూసపోఁకులఁ బెట్టు♦పుట్టుమిణ్గురులందుఁ .
బోరిపోరి భూనభోం♦తరము నిండె

ఘనదండమున ద్రోయు♦కంచుటందియ లెంచ
స్థిరదిక్కరిశ్రుతుల్ ♦ చెవుడు నింపఁ
గరిదిగుంజునఁ జుట్టు♦గజ్జనాదు దెమల్ప
గల్పాంతనిర్ఘాత♦గరిమ దెల్ప
లగుడవిభ్రమణంబు ♦ జగతిఁ దేపకుఁదేప
స్ఫుటకాలదండవి♦స్ఫూర్తిఁ జూప
తే. గీ. నదను దాపల వలపల ♦ నెదుట వెనుకఁ
గదిసి యిదె యిదె పోదు పోదు ♦ విడె యట
బవనజపలాశసంభవుల్ ♦ బలిమిమీఱ
వెనుకఁ దియ్యక పెనఁగి రా♦కినుక దోనుక.

సీ. కాలసర్పమ్ములు♦గతి మింట ద్రేయుచో
స్వర్గాదిలోకముల్ ♦ జలదరించు
నురువడి చేకొద్ది ♦ దిరబిరఁ ద్రిప్పుచో
మొగి నవాంతరలోక♦ములు చలించు
చే దట్టి బెట్టుగా ♦ క్షితిచేతఁ బెట్టుచోఁ
బాతాళలోకంబు ♦ బబ్బరించు
ఢాక మీఱంగ న♦డ్డము చేసి చిమ్ముచో
ధరణిలోకం బెల్ల ♦ దల్లడించు
తే. గీ. ననుచు నందఱు వెఱఁగంద ♦ నణఁగి యుడఁగి
నిలవరంబుగ వెగటాని ♦ నిగిడి నిగిడి
బెట్టు గుదియల నొండొంటఁ ♦ జుట్టుముట్టి
భీమభగదత్తులు తమంతఁ ♦ బెనఁగి రంత.

సీ. పాండవేయవతంస♦పదనిపారణమేలు
యమరారితనయభా♦రముభళీర
సరిబిత్తరము చూపు♦చంద్రవంశలలామ
క్షణదాచరసెబాసు♦కళహాళంబు

భీమసేన కడిందిఁ ♦ బెట్లాడు మఱుమారె
మమ్మారె దనుజేంద్ర ♦ కుమ్మరింపు
ఉత్తరుం డొక్కరుం ♦ డోహోహో బకవైరి
వింతదైత్యాధీశ ♦ కొంతమాఱు

తే. గీ. లనుచు నిరుగడఁ దమవార ♦ లభినుతింప
హెచ్చరిచ్చంగఁబడి లేచి ♦ వచ్చి హెచ్చి
పోరి రిరువురు గద లని ♦ భూమి కదల
ననిలతనయుండు నరకదై ♦ త్యాత్మజుండు.

చ. అటువలె గంధసింధురము ♦ లట్లు గదారణ మిర్వురున్ సము
త్కటగతి సల్ప దానవుఁడు ♦ తగ్గి ధరాస్థలి మ్రొగ్గి లేచి సం
కటమున నాచి చేగుదియ ♦ గ్రక్కున నొక్కెడఁ బాఱవైచి మొఁ
గటమున రక్తధార దొరు ♦ గన్ నరుగన్ పరుగెత్తె వీటికిన్.

శా. ఆలా గాత్మజుఁ డేఁగ జిత్తమున గో ♦ పావేశ మేపార న
ద్వేలద్వేషము మీఱఁగా నరకదై ♦ తేయుండు మత్తేభముం
గా లాడింపుచు నొత్తి మిత్తి బలుఘా ♦ కన్ హత్తి చేయెత్తి యా
భీలస్ఫూర్తిని దైత్యసేనఁ బురికొ ♦ ల్పెం గృష్ణు నీక్షింపుచున్.

వ. అంత.

శా. శాణోత్తేజితనీలజాలముల ర ♦ చ్చుం బెట్టునేత్రద్యుతుల్
రాణించన్ దరహాసచంద్రికలు మీ ♦ ఱన్ గండభాగంబులన్
మాణిక్యోజ్జ్వలకుండలప్రభలు గ్ర ♦ మ్మం బైఁట సారించి సు
శ్రోణీరత్నము లేచి నిల్చె సమర ♦ క్షోణిం బ్రియాగ్రమ్మునన్.

కం. హరిణాయతాక్షి లేచిన
దరహాసము చిగురుమోవిఁ ♦ దళతళ మనఁగా
హరి వలికె విస్మయంబున
స్మరపుండ్రధనుర్విముక్త ♦ మౌక్తికలీలన్.

కం. ఆలంబునకై యిటువలె
మేలంబున లేవఁ దగవె ♦ మొలఁతలు చేసే
జాలమ్ము లేమి చెప్పదు
వాలమ్ములయేట్లు విరులె ♦ వనజదళాక్షీ.

సీ. కేళీగృహాకపోత♦కివకివారవములా
యమరారిఘోరకా♦హళరవంబు
సహచరీసాకూత♦సల్లాపసరణులా
నాసీరదరిసింహ♦నాదసరణి
బాలికాపరిచిత♦డోలికావిహృతులా
సమరయాతాయాత♦గమనవిహృతి
భర్మపాంచాలికా♦పరిణయరీతులా
రిపుసారకాంతాప♦రిణయరీతి

తే. గీ. యకట యే మందు నిందీవ♦రాక్షి వికట
సురవిమతసేనలను దేఁకె ♦ చూడవశమె
తెలిసినను కన్నకార్యంబు ♦ తెలియ కున్నఁ
జానలకు నెందు సహజంబు ♦ సాహసంబు.

కం. [1]రామా మే మానిక కిట
[2]రామా రా మాటవాసి ♦ రా మానవుఁడా
[3]రా మానునె రణమున గా
రామా యని చెలికి రామ♦రామా తగునే.

కం. అనిన విని మత్తకాశిని
తననాయకుచేతిధనువు ♦ దాఁ జేకొనెఁ గా
మునియంపఁ బూనురతిరే
కను మృదుచే నొడియునల్ల♦గౌరెయుఁబోలెక్.

పా. 1. రామా వేమారక కిట. పా. 2. రామా నా మాటవాసి.
పా. 3. రా మానునె రణ మన గా.

కం. విల్లందుక శరధారలు
మల్లడిగొనఁ బల్లవోష్ఠి ♦ మార్తురసేనల్
చెల్లాచెదరుగఁ జేసెను
భల్లా [1]బడేసాయ బనుచుఁ ♦ బతి నుతియింపన్.

సీ. కంకణక్రేంక్రియల్ ♦ కటుచాపటంక్రియల్
చిఱునవ్వుమెఱయింపు ♦ జేవురింపు
కలవాగ్విరావముల్ ♦ కహకహారావముల్
గొల్లన నగుముద్దు ♦ గొరకసద్దు
సరససల్లాపంబు ♦ సంగ్రామకోపంబు
వింతసొగసుఠాక ♦ వెగటుకేక
సొంపుమీఱినవైపు ♦ చుఱచుఱ మనుచూపు
బులుపులు తగునంగు ♦ పొగరుపొంగు

తే. గీ. సరసశృంగారవీరర♦సంబు లమరు
కొమరు తగి యుండ మెయిఁ జిఱు♦చెమట నిండఁ
బోరు గావించె రిపుసేన ♦ బో రనంగఁ
గల్లవగగొల్లదేవేరి ♦ కడఁక మీఱి.

వ. అపుడు.

కం. గొనయమ్ము దివిచి కోమలి
గనయముఁ జిమ్మఁగ నురోజ♦కలశమ్ములత
గ్గను హెచ్చుఁ జూచి కుతుక
మ్మున హరిహృదయమ్ము వెనుక♦ముందై యుండెన్.

సీ. సంవర్తకీలియై ♦ చంద్రికాపాళియై
కనుగెంపు నగుపెంపు ♦ గ్రక్కతిల్లఁ
బటుకాలదూతియై ♦ పంచాస్త్రహేతియై
చాపంబు రూపంబు ♦ సంఘటిల్ల

పా. 1 బడేసాహె బనుచు.

నశనిదుర్ధర్షమై ♦ యతిసుధావర్షమై
విడిసద్దు నుడిముద్దు ♦ విస్తరిల్ల
నుల్లాసనాభిమై ♦ యురుమోహశోభిమై
శరవృష్టి కచవృష్టి ♦ పరిఢవిల్ల
తే. గీ. దితిజదితిజాంతకులకు ను♦ద్వేగరాగ
సంగతులు పొంగ నంగనా♦జనమతల్లి
కినిసి యనిఁ జేసె ధీచమ♦త్కృతి వినిద్ర
రౌద్రశృంగారరసము లౌ♦రా యనంగ.

మ. స్ఫురితాంగద్యుతి చంచలాలతికగా ♦ భ్రూవల్లరీవేల్లనల్
పరుషేంద్రాయుధలీలఁ జూపఁ గచశో♦భ ల్కాందబృందంబుగాఁ
గరజశ్రీల్ కరకాళిగా దితిజసం♦ఘాతాబ్జదుర్ధర్ష మౌ
శరవర్షంబులు నించెఁ జంద్రముఖి వ♦ర్షాలక్ష్మిచందంబునన్.

కం. ఎడనెడ వెన్నుం డొసఁగెడు
మడుపులు గొని యనికి మగుడ ♦ మదవతి ముఖము
య్యెడఁ దగెఁ గచఘనకలనల
బెడసి బెడసి తిరుగుచంద్ర♦బింబమువోలెన్.

సీ. ప్రియునిపై బొమముడి ♦ పెట్టనేరనిగోల
గసుసుసింగిణి నెట్లు ♦ గుడుసుచేసె?
చెలులతో ముద్దుగాఁ ♦ బలుకనేరనిబాల
గద్దించి రిపు నెట్లు ♦ ఘాతచేసె?
స్వీయసైరంధ్రికై ♦ సేయ నోడుఁగుతన్వి
శితబాణతతి కెట్లు ♦ చెంగలించె?
అలరుపాద ల్దూఱఁ ♦ దలఁకెడితరళాక్షి
దళములపై నెట్లు ♦ తారసిల్లె?
తే. గీ. కుంకుమవసంతముల నాడఁ ♦ గొంకుకాంత
యరులమెయి రక్తధార లే♦కరణి నించె?

కం. అని నగి నగించి తాఁ గ్ర
క్కున హరి యని యుక్కు మిగులఁ ♦ గొమచేబా
సనము గొని యెక్కు దీర్చెన్
గొనకొనుగుణరవభరంబు ♦ ఘుమఘుమ మనఁగ

వ. ధను వక్కైవడి నెక్కు దీర్చి గుణసం♦ధానంబు గావించి
ఘనటభ్రూకుటియై ఛటచ్ఛటలు హె♦చ్చన్ గుంపు విప్ర
త్యనికాయంబులపై రమాపతి స్ఫులిం♦గాటోప ముప్పొంగ
గ నెసంగన్ శరధార నించె సమర♦క్రీడామహోదారుఁడై.

కం. జగదీశుఁ డవ్విధంబున
మగఁటిమిఁ జూపంగ మూఁలు♦ములయుచుఁ గిన్క
దిగదిగ మనుచూపులతో
నిగుడ రెత్తెడివగను దైత్యుఁ ♦ డిట్లని పలికెన్.

కం. ఉవిదలమఱుఁగున నుండియు
జవరం బొనరించునట్టి ♦ పౌఢుఁడ వీవే
భువిలోన నిట్టిశౌర్యం
బవురా నే నెందుఁ గాన ♦ నాభీరమణీ.

సీ. నాపేట బందిఖా♦నాఁ బడి యున్నట్టి
యఖిలభూపాలక♦న్యకలకన్న
నాదివాణంబులో♦నను బత్తిఁ బని సేయు
గంధర్వరాట్కులాం♦గనలకన్న
నెక్కు డౌ ప్రేముడి ♦ నింపుటారతు లెత్తు
జగపాఁపరాణివా♦సములకన్న
నాచెంతఁ జేరి మ♦న్నన నూడిగము సేయు
తెలిగంటికోడెబి♦త్తరులకన్న
తే. గీ. మిన్నగా నున్న దేమి యీ♦యన్ను మిగులఁ
నిటుల నియ్యాఁటదానిఁ దె♦చ్చుట గొఱంత

మగువశౌర్యంబు నమ్ముట • మగతనంబె
వర్తమానప్రథాటోప • ధూర్తగోప.

చ. అని నరకాసురుండు సము • దగ్రదురాగ్రహుఁడై యుపగ్రహం
బున మఱి చేకొలంది మును • మున్నుగఁ గుంభము లప్పళించి హా
స్తిని గదియించి శౌరికడఁ • జేరి శరాసననిర్గళన్నిన
ద్గనిశితఘోరమార్గణప • రంపరఁ బెంపరలాడె నయ్యెడన్.

సీ. కరి ఘీంకృతులు చేసి • కవిసి కొమ్ములఁ గ్రుమ్మఁ
గో యని శితనఖ • కోటిఁ గొట్టి
గజము కర్ణములచే • గజిబిజి సేయంగఁ
గక్కతిలంగ ఱె • క్కలను గొట్టి
కినుక మత్తేభంబు • పెనుబాఱి వేయంగఁ
జిల్వతావళమునఁ • జెదరఁగొట్టి
వారణం బతిఘోర • వమథువుల్ చిమ్మిన
నగుఁజూపుమంటచే • నిగురఁగొట్టి

తే. గీ. తాను నాగారి గావునఁ • దార్క్ష్యుఁ డధిక
రోషభీషణతరమహా • వేష మమర
వెనుకఁ గదియించె ననుపమా • విజయ మెసఁగ
వైరినాగంబు నవ్వేళ • శౌరి మ్రోల.

చ. గరుడనిఘాతకర్ణ వదన • కంజ మొకించుక చెంగలించఁగా
శరముల నించు దైత్యబల • శాసనువేఁకకుఁ గిన్క హెచ్చఁగా
సరసత వెన్కనుండి కొమ • చన్మొనగుబ్బల నెచ్చరించఁగా
దుర మొనరించె బిరమునఁ • దోయరుహాక్షుఁడు యోఁతాస్త్రుఁడై.

తే. గీ. అటులు సత్యాధిపతి యేయు • నస్త్రములకు
నసుర ప్రత్యస్త్రముల నేసి • యఱచి శక్తి
వైనతేయునిపై వైచె • వైవ నతఁడు.
దానిఁ దాల్చెను కలువల • దండరీతి.

సత్యభామాసాంత్వనము.

సీ. అమరారాతి శక్తి యటు • లైన విరించినుడీ గుఱించి మిం
చి మఱియు నాగ్రహించి యని•సేయుచు డాయుచుఁ దోమరం
బము ముసలంబు పాశ మసి•దండ మఖండపరశ్వథంబు టం
కము గద ముద్గరంబు పరి•ఘంబు నగెత్తుగఁ బేర్చి యేసినన్.

ఉ. పేసిన నస్త్రశస్త్రముల • నెంతవడిన్ బరిగోల వ్రేసి పోఁ
ద్రోచి మహాద్భుతం బపుడు•తోఁపఁగ బెట్టుగఁ గేకవేసి యు
గ్రాసము మీఱ సంగరవి•లాసము నెయ్యురు మేలుమే లనన్
వాకిగఁ బైఁడిచేల వలె•వాటులు మీఱఁగ నేపు మీఱఁగన్.

కం. చక్రి సమరక్రమంబును
విక్రమమును బాహుబలము • విజయం బెసఁగన్
శక్రాదిసురలు పొగడఁగఁ
జక్రంబున నసురశిరము • చక్కఁగఁ ద్రుంచెన్.

కం. ఒకయరిఁ జేపట్టక యరిఁ
దెకటార్చెను శౌరి యనుచు • దితిజునితల త
ల్లికిఁ జెప్ప యెచ్చటికిఁ బో
వక పుడమిని కమపుచొచ్చు•వగ ధరఁ గ్రుంగెన్.

లయ. అమ్మురహరుండు బవ•రమ్మున నయారె విజ
యమ్ముటులు కైకొనఁగఁ • గొమ్మ కడు సంతో
షమ్మునను కౌఁగిటను • బమ్మి హరిమేనఁ జిటుల
చెమ్మటల నొత్తె జిలుఁ•గుమ్మొఱుఁగుపైఁటన్
గ్రమ్మమృదుమందపవ•నమ్ములను గంధమున
నిమ్ముకొనె నెంతయును • కమ్మవిరిసోనల్
ధిమ్మనియె సారె పట•హమ్ము లమరీసునట
నమ్ములవిధమ్ములను • ముమ్మడిలె నంతన్.

వ. అట్టువలె విజయమ్ము గైకొని యమ్మదనజనకుండును
యమ్మునులం జూచి యచ్చెరువునం దల యూఁచి యవనీనతి వచ్చి

కన్నుల నీరు గ్రుక్కినవై జయంతియు వనమాలికయు వరుణచ్ఛత్రంబును వాసవజననీకుండలంబులు నొసంగినం గైకొని యామెమనవిచేకొని జనక వియోగజనితఖేదాయత్తుం డైనభగదత్తునిం బట్టాభిషిక్తునిం జేసి యేటి యెలనాగల నెదుర్కొనుమేటిమున్నీటినీటునఁ బదాఱువేలరాచకన్నియల నెదుర్కొని వేఱువేఱ పేర్కొని యన్యోన్యవీక్షాతరంగితహావభావుండును ననుపమవిభావుండునగుచు నవ్వధూమణులం దోడ్కొని యప్పురంబు వీడ్కొని యఖిలబలంబులుఁ దాను నండజకులాఖండల స్కంధారోహణంబు చేసి యక్కనకమహాశైలంబు నెడఁబాసి యతిరయంబున ద్వారకానగరంబుఁ బ్రవేశించి గరుడావరోహణమ్ము గావించి యాత్మవిజయంబు నభివర్ణింప వచ్చినయమరేంద్రునకు నదితికుండలంబులును నవరత్నకనకధారావిచిత్రం బగువరుణచ్ఛత్రంబును సమర్పించి యతని నమరావతికిం బంచి వైనతేయుని నగ్గించి విజయసైనేయమాద్రేయుల విడిదలకుఁ బోవ నియోగించి సత్య భామయుఁ దానును సరససల్లాపంబు లాడుచు నగరు ప్రవేశించి యలసిన యలంత దీర్చుక రమ్మని యమ్మగువను నిజగృహంబునకుఁ బుత్తెంచి తమ్ము నెదుర్కొనుభోజకన్యాముఖాంభోజముఖుల నాదరించి యయ్యైరుదచ్చివేయి మచ్చెకంటులయందుఁ దమి పుట్టినయందఱిని శుభముహూర్తంబునఁ జేపట్టి వారలకు వేఱువేఱ లీలాగృహంబులు హవణించి శృంగారవనంబున రంగారు చిన్నిలతకూనలం బొదవుసోమరిగాలిచందంబునఁ జక్కఁదనంబున కెక్కు లగుచుక్కవెలఁదులఁ జొక్కించుచక్కెరవిల్తుమామయందంబున నిఖిలతరు శాఖ లిగురొత్తహత్తి సంతసిల్లువసంతునిభాతిఁ బ్రకృతుల నన్నింటి నలంచు పరమాత్మరీతి నానందసంధానితహృదయారవిందుండై యిందుముఖుల నందఱిం గందర్పసామ్రాజ్య మేలింపుచుండె నయ్యెడ నంత మంతయు నెయ్యం పుటెంతులవలన వినంబడ నయ్యవసరంబున.

చ. కొఱకొఱ మించె రుక్మిణికి ♦ ఘూర్ణిలె లక్షణ యెంతయేని చు
క్కరమనె భద్ర జాంబవతి♦కుందెఁ గళిందజ గందెఁ జాల వే
సరుకొనె మిత్రవింద నగ్నె♦జాలఁ దపించె సుదంత వారిలో
నరయఁగ సత్య తా సరసు♦రా లగుటన్ మదికిన్క మాటుచున్.

చ. వారల నారడించి యదు♦వల్లభుని న్వినుతించి ముందుగా
నేరికి నెందమును దెలియ♦నియ్యక కయ్యపుగెల్పుసుద్దులున్
సారెకు నుగ్గడించి యల ♦ చానల వీడ్కొని పాదకంజమం
జీరఝుళంఝుళం బెసఁగఁ ♦ జిత్తము కగ్గఁగ వచ్చె నింటికిన్.

కం. వచ్చినరాక గనుంగొని
యచ్చెలినెచ్చెలులు కోప ♦ మగ్గల మని తా
మిచ్చట నచ్చట నొదుఁగుచు
నచ్చికముగ నమగరాఁగ ♦ నంతఁ దనంతన్.

చ. కనుగలవింటిదంట కడ♦కంట నునుంజిగిమంట లంట నె
మ్మనమున నిచ్చరచ్చ గొను ♦ మచ్చర మెచ్చఁ బటానిచిల్కతే
జిని వడి నూకి కేక లిడి ♦ చేకొలఁది న్మొల నున్న నున్నక్రొ
న్ననపిడియమ్ము రెమ్మ జత♦నమ్మగఁ గొమ్మయురమ్ము గ్రుమ్మినన్.

కం. మోహము భయసన్నాహము
నోహరిసాహరిఁ బెనంగ ♦ నులికి యులికి లో
నూహించి నెచ్చెలులతో
నాహిమకరవదన కోప ♦ మాఁపక పలికెన్.

శా. మోమోటమ్మనఁ జేరఁగా నరిగి మి♦మ్మొం జేక గావింతునా
యేమీ గొంకెద రమ్మలార దయతో ♦ నిన్నాళ్లు మన్నించునా
సామిన్ రచ్చలఁ బెట్టఁగావలసె నా♦చందంబు మీతో నయో
యే మంచున్ వచియింతు నూరకె వితా♦యీవేళ సిగ్గయ్యెడిన్.

కం. మగఁడే దైవ మటంచును
మగువలు మతి నమ్మి యుండు♦మమత కలదుగా
మగఁ డెడసి చౌక చేసిన
మగువకుఁ గా దనఁ దరంబె ♦ మదవతులారా.

కం. సుర్రవై రిపీట నొక్కెడఁ
జెఱఁబడి విడఁబడిన మిఱుము♦చెలువలతో నా

హరివంటిరసికుఁ డెనయుట
మరునిప్రతాపంబొ కాక ♦ మాభాగ్యంబో.

కం. దిటమునఁ బదాఱువేవురు
కుటిలాక్షులమాయఁ దగిలె ♦ గోపాలుఁడు నే
నెట్టువలె సైరింతు నయో
కటకట యెడ లేనిసవతి♦కాపుర మయ్యెన్.

సీ. తేరకుఁదేరగాఁ ♦ జేరినరాధతోఁ
గూడి యాడి సుఖించుఁ ♦ గొన్నినాళ్లు
నేటుగాఁ దనచేతి♦తాటికి లోనైన
కోమలులకుఁ దక్కుఁ ♦ గొన్నినాళ్లు
చెల్లఁగా మును గొల్ల♦పల్లెల నగపడు
కొమెరలనుడిఁ జిక్కుఁ ♦ గొన్నినాళ్లు
యోగంబు దెచ్చుమే♦యాగంబు పచరించు
గుబ్బెతలకు నబ్బుఁ ♦ గొన్నినాళ్లు
తే. గీ. వాని నొకనోట మగఁ డన ♦ వశమె యట్టి
బ్రదుకునకు నెల్లఁ జాలని♦కొదవ యేడ
వానికిఁ బదాఱువేలపై ♦ వలపు పాఱి
ముమ్మరం బయ్యె నీవేళ ♦ నమ్మలార.

కం. మును దనకు మేను దాఁచక
పెనఁగినపౌరుషము జనులు ♦ పృథివి నెఱుఁగరా
వనజాక్షులార యెవ్వరి
నెన రెవ్వరికిన్ సతంబు ♦ నిజ మిటు లయ్యెన్.

కం. వగ దప్పి నలంగినా
దగదప్పులఁ దీర్చి నన్నుఁ ♦ దనియించక యా
మగువల హరి సేరెఁ గదా
తగ వేడది పతికి గుబ్బె♦తలు తఱచైనన్.

క౦. మొదల నొకరాధ చాలును
పిదపఁ జతచెలులె చాలుఁ ♦ బ్రియునాసను నేఁ
గదిసి సుఖించఁగ సవతులు
పదియార్వేలైన నెట్లు ♦ బ్రదుకఁగవచ్చున్.

క౦. ఎల్లరు లోకంబున మగఁ
డొల్లనిప్రోయాలి జముఁడు ♦ నొల్లఁ డనంగా
నుల్లాస మేది యిటువలెఁ
దెల్లముగాఁ బరువు దప్పి♦తిం జెలులారా.

క౦. అని యీ కైవడి నారీ
జనములతోఁ బలికి కోప♦ ఘూర్ఘురితమున
న్సన నసమాయుధబాణా
సనఝంకృతు లనఁగ నూర్చి ♦ చపలాశయ గనుచు

సీ. మోవితావికి డాయ ♦ మొనయుఁగా నెదురించు
మొకరితేఁటులనాదు ♦ మోహరింప
వెడఁదచన్నులయందు ♦ వెలయు కెంజిగిలీల
నంగజశరకేళి ♦ లంకురింప
జంత్రంబుల రతంబు ♦ సలుపుకూకిరుతంబు
దిటము నైనవిధంబు ♦ ధిక్కరింప
ప్రేమ గూఢగయాళి ♦ రామతమ్ములయాళి
యదరుగుండియజాలి ♦ యాదరింపఁ

తే. గీ. జెలులచేమంతి సవలరే♦కులబవంతిఁ
బరఁగుమెఱుఁగారుచిగురాకు♦పాన్పుమీఁదఁ
బదనుకత్తులబోనుపైఁ ♦ బడినరీతి
వ్రాలె నెలనాగ యలరుచు♦వలపు రేఁగ.

క౦. అటువలెఁ బాన్పునఁ బడి తా
నటు నిటుఁ బొరలుచును గుండె ♦ యదరిపడంగాఁ

జిటచిట యంతట నెఱయఁగఁ
గుటిలాక్షి మహార్ద్రరాప♦కోపాకుల యై.

చ. వికవిక నవ్వు నుస్సు రను ♦ బ్రీలిపడుక విధి దూఱుఁ జింత నూ
రక తలపోయు బొంట్ల నడ♦రక గమకించుఁ దపించుఁ దాళఁజా
లక విలపించు నౌనవు బళా యను హా యను దూతి పోరి యి
చ్చకములు సేతునా యనును ♦ జంకును గొంకుఁ దలంకు నెంతయుక.

కం. ఈరీతి వగలఁ బొగిలెడి
నారీతిలకంబుఖబురు ♦ నర్మసఖు ల్వే
ర్వేఱ వివరించ విని శ్రీరం
గారభయాద్భుతదయావ♦గాఢహృదయుఁడై.

ఆ. వె. కట్టుకొన్న చెలులఁ ♦ గా దనవచ్చునో
మహిని గా దటన్న ♦ మాట రాదో
యిట్టిపట్ల సత్య ♦ కేల కోపము వచ్చె
నేమి సేతు నంచు ♦ నెంచియెంచి.

సీ. మెలిగొన్న హారముల్ ♦ మెల్ల మెల్లనఁ జేరి
యింతి యొక్కతె దిద్ద ♦ నియ్యకొనక
సరగున వచ్చుచో ♦ జాఱినవలెవాటు
చాన యొక్కతె యాన ♦ సరకుగొనక
మెడఁబొయలేనురా ♦ యే వత్తునా యని
మగువ యొక్కతె దెల్పు♦మనవి వినక
సైగగా నొకకడ ♦ సవతునూతనరాక
బాల యొక్కతె నిల్వ ♦ నేల యనక

తే. గీ. పచ్చవిల్తునిబవరంబు♦రచ్చ నిచ్చ
వేలుకల హెచ్చుదగదచ్చి♦వేలసతుల
విడిదలబవంతి దగ కేరి ♦ వెడలి వచ్చెఁ
గామినీసాంత్వనము గోరి ♦ కంసవైరి.

ఉ. వచ్చి మురారి రచ్చఁ బడి ♦ వారిజలోచన యుండుచందమున్
నెచ్చెలు లుండునందమును ♦ నెమ్మిఁ గనుంగొని సారె పైపయిన్
వెచ్చఁగ నూర్చియూర్చి యిది ♦ వింతవు నంచుఁ దలంచు నెమ్మదిన్
హెచ్చినమోహసాగరము ♦ నెంచుచుఁ జెక్కిటఁ జెయ్యి చేర్చుచున్.

సీ. అంతటింతటఁ జేరి ♦ యారతిపళ్లెంబు
లెత్తరారె రిగా ♦ యిందుముఖులు
అయ్యవారా సత్య ♦ యదిగో యున్న దటంచు
రాకొట్టదాయెఁగా ♦ రామచిలుక
మెచ్చుగా నిటకు నేఁ ♦ దెచ్చినచేకాన్క
లందుకోరె రిగా ♦ యనుఁగుఁజెలులు
కంకణా లందెలు ♦ ఘల్లనఁగా వచ్చి
చెయ్యియ్యదాయెఁగా ♦ చిగురుబోఁడి

తే. గీ. యిటువలెనె మేర దప్పి యీ♦యింతి సేయు
చలము దెలిసియు నాపాప♦జాతిమనసు
దీనిపదములఁ జుట్టుక ♦ రా నటన్నఁ
దాళఁగూడునె యని యెంచి ♦ తల్లడించి.

సీ. పంచదారయు నించి ♦ పండ్లు మేపితిఁ గాని
చిలుకకు నే నేమి ♦ చేసినానొ
యాటలు దిద్దించి ♦ హావణించితిని గాని
శిఖిడింభముల కేమి ♦ చేసినానొ
పేర్పేర మన్నించి ♦ ప్రియము చేసితిఁ గాని
చెలులకు నే నేమి ♦ చేసినానొ
కని పెంచి ఘనునిగా ♦ గారవించితిఁ గాని
చెఱకువిల్తుని కేమి ♦ చేసినానొ

తే. గీ. కటకటా ప్రాణనాయకి♦కరుణ లేమి
నెవరికంటెకి దెసనుండ ♦ కిట్టు లైతి

నెనరు కన రైన నిం కెట్లు ♦ కనరువాఁడ
ననుచు వివరించి వివరించి ♦ యాత్మ నెంచి.

సీ. గరితయే యిట్టులు ♦ కలహించ నోడికట్టఁ
గా దనఁ జూచునే ♦ కలువకంటి
సతియె యీకై వడిఁ ♦ జలపదంబున నుండఁ
గినిసి వాదించునే ♦ కీరవాణి
దేవేరియే యిట్లు ♦ భావంబు దాఁచిన
నటు పోవ నెంచునే ♦ హంసగమన
యిల్లాలె యీరీతి ♦ నెనసి కోపించినఁ
జల్లార్చి తేర్చునే ♦ చంద్రవదన

తే. గీ. వనిత తనుఁ దానె తెలిసికో♦వలెను గాని
పరులు నా కొదురా యయో ♦మరులు కెరలి
యిరులుకొన్నట్టు లున్నది ♦ యీజగంబు
పాపు విధి యంచుఁ జింతించి ♦ బాళి మించి.

మ. ఎదుటన్ లేఁజిగురాకుపానుపుపయిన్ ♦ హేరాళ మౌవంతచేఁ
గుది నంతంతకు వింత లీనుహాయలుం ♦ గోపంబు తాపంబు లోఁ
బొదలం గన్నులు మోడ్చి మై మఱచి పూ♦బోం ట్లూరడించంగ ను
న్మదయై పొర్లుచు నుండుసత్యఁ గనె శుం♦భద్దాస్యసంరంభుఁడై.

కం. కని తాఁ జేరంబోయిన
వనితలు తొలఁగంగ, వలదు ♦ వల దను యాఁక్రో
న్ననబోఁడులమఱుఁగున నొక
ననసురటిని విసరె శౌరి ♦ నారీమణికిన్.

చ. విసరఁగఁ గమ్మఁదెమ్మెరలు ♦ వీచుదువాళికిఁ బైఁట జాఱఁ గ
క్కసపుమెఱుంగుగట్టువగ♦గబ్బిచనుంగవ బైలుదేఱఁగా
దుసుకిలి నీవి పోవ నల ♦ తోయరుహానన యుల్కి యుల్కి లో
మసలి చెఱంగు గప్పకొని ♦ మంపును కోపముఁ బెంపుమీఱఁగన్.

కం. ఉదరిపడి చూచి యధరం
బదరఁగఁ గన్గొనలఁ గ్రమ్మ ♦ నశ్రుకణంబుల్
పొదలంగ నేడ్చుచును గ
ద్గదవాగ్వైఖరిని హరిని ♦ కసరుచుఁ బల్కెన్.

ఉ. ముచ్చుతనమ్ము లేల కను ♦ మూసుక నేను కలంగియుండఁగా
నెచ్చెలిమాటునన్ నిలిచి ♦ నిక్కముగా దయగల్గినట్టుగా
నిచ్చట వీవన న్విసర ♦ నేటికి నేఁటికిఁ జాలుఁజాలు నీ
గచ్చు లవే మురారి కల ♦ కాలము నీవగ లే నెఱుంగనా.

కం. వగవగగ నీవు విసరే
వగ చేతోజప్రతాప ♦ వహ్నిజ్వాలల్
తగిలించుటో యటునిటు నను
నొగిలించుటో తెల్పు నీదు ♦ నుడి వినవలెరా.

కం. నీ వేమి సేతు వింతలు
కావరమునఁ బిల్చి రేమొ ♦ కా నాప్రాణం
బీవగ నుండఁగ సామీ
రావలెనా నీతి గాదు ♦ రా నళినాక్షా.

కం. హంసీగమనలు చాలా
శంసింపఁగ మారవంబు ♦ చాలించి కడున్
సంసారి వైతి విప్పుడు
కంసారీ మేలు మంచి ♦ కాపుర మయ్యెన్.

కం. కలకాల మిట్టిచెలువల
కలహములకె కాలుద్రవ్వు ♦ ఘనుఁడవు గావా
తెలియకను మోసపోయిన
నెలఁతలతో గొడవ యింక ♦ నీ కేటికిరా.

ఉ. గుట్టున నున్నకోమలుల ♦ కోపము రేచి యెఱుంగనట్టుగాఁ
జుట్టుక కల్లచూపులను ♦ జూచుచు వారలు సేవసేయుచో

నిట్టటు గుక్కమిక్కి మన♦నియ్యక తక్కుచు మొక్కళంబుగా
దిట్టతనంబు చూపునిను ♦ దేవరగాఁ దలపోయఁగావలెన్.

కం. మన నీవు పరుల, కందతి
మనసులు నీ వైతె తెలిసి ♦ మాట్లాడెద వా
వనిత లిటువంటివేనీతో
ఘనతలు పచరించఁదగునె ♦ కంజదళాక్షా.

ఉ. పూవును తావి యుంపెనఁగు ♦ పొంకముగాఁగ సతీపతుల్ మనో
భావన నిద్ద ప్రేక మయి ♦ పంతును రంతును మీఱ నుండుచో
నేవగ నైన ముచ్చటలు ♦ హెచ్చునుగాని మగండు చూడఁగా
నీవగఁ బూనె నేని తను♦వేటికి సిగ్గరి యైనబోటికిన్.

సీ. పోరు చేసినదాని♦పోరామి నాయమా
చెఱ నున్న చెలులము♦చ్చికలకన్న.
నీచేతఁ బడుబోంట్ల ♦ నెన రెన్న మంచిదా
వైరిచేఁ బడుబోంట్ల♦వలపుకన్న
నెనమంద్రతో నున్న♦యింతిమేలు ఘనంబె
వేవేలు గలబోంట్ల♦వింతకన్న
వేర్వేఱ పెండ్లాడు♦వెలఁదిచిన్నె సతంబె
గుంపుపెండ్లి సతుల♦కులుకున్న
తే. గీ. రసికుఁడవు నీవు నీవంటి♦ప్రౌఢుఁ డిందుఁ
జేర నుచితంబె యిటువంటి♦చెలిమి గలుగఁ
దెలిసి విహరించునీకు నేఁ ♦ దెలుపఁగలనె
వల్లపీదాస యిఁక నేల ♦ వట్టియాస.

వ. అని పలికినసత్యభామకుఁ జెలికత్తియ లిట్లనిరి.

కం. ఎత్తిఁ గెఱుఁగనివగ నీసరి
గరితలు నీవలెనె పతిని ♦ గరిసింతురకో
వెఱవక జగదీశ్వరుతోఁ
బరుసపుమాటాడఁదగవె ♦ పద్మదళాక్షి.

కం. నాగ పాతాళికిం దమ్మోద
జగతిని వేవేల లతలఁ ♦ జరియించదొకో
మగవాఁడు నటులె కాదా
మగువలయెడ నీకు నకట ♦ మచ్చర మేలేం.

కం. ఒకసతి యైనను నరునకు
వెకటుగ గరగరిక పుట్టు ♦ వింత గలిగినన్
శుకవాణి లెంద ఱైనను
ప్రకటంబుగ నేలుదొరకు ♦ భయ మేలె చెలీ.

ఉ. పట్టివళావళుల్ సలుపు♦వారలె కాని ముకుందునిన్ మిటా
రిట్టటు నీవలెన్ బెళుక♦నియ్యనివారలు లేరు వాఁడు లా
నెట్టివెలంది నైన మది♦నెంచఁడు నీదయవాఁడు గావునన్
రట్టున కిట్టిపట్టునను ♦ రామ యయో మన సెట్టు లొగ్గనో.

సీ. వగలచేఁ బొగులుచు ♦ బిగిసి యుంటివిగాని
హరిని నెదుర్కొన♦వైతి వేల
కుములుచు పట్టినే♦రము లెంచితివి గాని
యబ్జాక్షు నలరించ♦వైతి వేల
కాఁక దెచ్చుకొని హా ♦ గద్దించితివి గాని
ప్రాణేశు ర మ్మన♦వైతి వేల
పీద రెత్తినయట్లు ♦ సెలసి కొట్టితి గాని
యసురారి మన్నించ♦వైతి వేల
తే. గీ. అన్నియును కిన్క దీఱిన ♦ వైనఁగాని
యతఁడు దెచ్చినరత్నభూ♦షాంబరాదు
లందుకొన హెగ్గడీలతో ♦ నానతిమ్మ
వలదు వల దమ్మ యీజోలి ♦ వట్టిజాలి.

కం. అనిన విని కసరి యురగాం
గనవలెఁ దల మెత్తి బెట్టు♦గానూర్చి రయం

బున నో రగపడఁ బెట్టుచుఁ
గనకాంగుల నుబికి చూచి ♦ కామిని యనియెన్.

కం. ఎంచక మాటాడెద రీ
మంచితనమ్ములకు నేమి ♦ మంచిది చాలా
వంచకుఁడు మీ కొసంగెడు
లంచంబులు కొంచెగత్తె♦లా చెలులారా.

కం. అనువుగఁ గనుగీటుచు నే
విన మి మ్మెనరేచి తాను ♦ వెఱచినయట్లన్
ఘనుఁ డితఁ డావలిమొగమై
వినివినమిగ నుండు నిట్టి♦వితము లెఱుంగన్.

ఉ. వీనియుపేక్షయు న్త్రఱియు ♦ వీనిపరాఙ్ముఖభావమున్ బళా
మానినులార మీఁద నిట ♦ మ మ్మిఁక నేమి యొనర్చు వీనికిన్
వీనియనుంగుఁగొమ్మలకు ♦ వీనివితామొగమాటమాటకున్
వీనిపిసాళిచేఁతలకు ♦ విస్మయ మయ్యెడు నేఁ జలింతునే.

శా. సొమ్ముల్ చేలలు క్రొవ్విరుల్ మణులు కాం♦సు ల్మ్రాకు నిం కేల వే
కొమ్మ ల్లేరె పదాఱువేవు రవి చే♦కోఁ గావున న్వారికిన్
సా మ్మాన్య నెన్న నితండు వీనికి నిలన్ ♦ సా మ్మాదు రాబోటు లీ
నెమ్మి న్మీరలు దెల్ప నేమిటికి నే♦ణీనేత్రలారా యనన్.

కం. స త్యటువలె ననఁ జెలువలు
ప్రత్యుత్తర మిచ్చి రపుడు ♦ పతికిన్ సతికిన్
నిత్యంబు నలుక గలుగుచో
వ్యత్యాసము పుట్టకున్నె ♦ యదియు నెఱుఁగవా.

కం. ఎఱుఁగక నీ వొల్లనియా
వరవస్తువు లొరుల కొసఁగ ♦ వారికి నళుకో
హరికృప గలవా రందఱు
దొరసానులు గారొ కొనిన ♦ దోసం బగునో.

కం. ఎపు డెపు డని మోహంబున
విపులాక్షులు వానిపొందు ♦ వేళలు గాచే
కపు రంత నీ వెఱుంగవా
యిపు డెఱిఁగియు నీదుబుద్ధి ♦ యిటు లాయెఁగదా.

మ. నెన రావారల వీడనాడి తతివా ♦ నీతోడ నేస్తంబు చే
సినపాపంబున కేమొ తెల్పితిమి నీ ♦ చిత్తంబునం దోఁచిన
ట్లు నతాంగీ నడిపించుకొమ్ము మముబోఁ♦టుల్ నీకు నీ కేల వాఁ
డును నీవున్ చలపోరఁగా నవల నె♦ట్లో కార్య మట్లయ్యెడిన్.

మ. చిగురాకుంజముదాడిపైని బడవే♦చెంగల్వపూఁదేనె గ్రా
లఁగ నిద్రా తెలివెన్నెల ల్పొరఁగఁ జా♦లా యోర్చియు న్నివెకా
తెగువ ల్చేసిన నీకె తప్పిదము తెం♦దెప్ప ల్చెలుల్ వానికిం
జిగురున్ విల్తుని కేళిఁ దేలి సొగసుల్ ♦ చెల్లించుకో నిమ్మహిన్.

మ. అనినం గాంతలచేత వీఁడు గద యి♦ట్లాడించె నంచు న్మనం
బునఁ గోపం బుబుకంగ నీదువినయ♦మ్ముం గంటిఁగా నంచుఁ బైఁ
టను లేఁగౌనునఁ జేర్చిచుట్టి చెలి యొ♦డ్డారమ్మునన్ లేచి చ
క్కనిశౌరిన్ జడఁ గొట్టెఁ గంకణఝణ♦త్కారంబు తోరంబుగన్.

చ. అటులు కృతప్రహారుఁ డయి ♦ యవ్వసుదేవకుమారుఁ డోరుపున్
దిటమును నేరుపు న్మెఱయఁ ♦ దీఱియుఁ దీఱనిచింతతోడ నం
తటఁ జిఱునవ్వుఁబువ్వుజడి♦దార్కొనఁ బేర్కొన వచ్చి గ్రుచ్చి య
క్కటికము నాసయున్ దొరయఁ♦గా నయగారితనాన ని ట్లనున్.

కం. జడఁ గొట్టి తీసితివిగా
జడయల్లిక నైన మెఱుఁగు ♦ చనదో తోడ్తోఁ
బడఁతీ చే నొవ్వదో కో
యిదుమల కే నుండ నీకు ♦ నీఁగా నౌనే.

కం. ఏమే బంగరుబొమ్మా
నామీఁదను కరుణలేమి ♦ నాయం బగునే

నీమాటవాసి యెంతయుఁ
గామాకారంబు దెల్పెఁ ♦ గడపట మాకున్.

సీ. గొల్లచానలగుట్టు ♦ కొల్లలాడెడివేళ
నూరక యుండిన♦యోర్పు నేర్పు
ఇల్లాండ్రఁ బెల్లుగా ♦ మల్లాడునప్పుడు
దారిగా నుండిన♦తాల్మి పేర్మి
రాధ స్వాధీనగా ♦ సాధించునప్పుడు
గెలుపుగా నున్నట్టి♦యళుకుపుసులువు
తక్కినచెలు లొక్క♦చక్కి నెక్కినతఱి
నిచ్చగా నగుచున్న ♦ యింపుసొంపు
తే. గీ. మఱచి పదియాఱువేలక్రొ♦మ్మగువ లనఁగ
నెంత మఱి వారివద్ద నే ♦ నెంత వింత
వింతగా నింత కసరుట ♦ కొంత తగునె
యెఱిఁయు నన్నుఁ బాసిపోవు టే♦మాటవాసి.

ఉ. కంటికి ఱెప్ప గాచినవ♦గన్ నను బాములఁ బొందనీక యె
ప్పంటికి నీవు ప్రోవఁ దగు♦భావము లన్నియు మాని నేను నీ
యింటికి వచ్చినా యెదుట ♦ నీవగ నిల్చిన సేవఁ జేసినా
బంటుగ నెంచ వేమి పగ♦పంతములా కమలాయతేక్షణా.

శా. ఏలా కోపము లేల తాపము వితా♦యేలా విలాపంబు నా
పాలా జాలము లేల లోకమున నీ ♦ పాదంబుల న్నమ్మితిన్
చాలా చిన్నెలు వన్నె లందఱుఁ గనన్ ♦ జాలా కటాక్షించి యో
బాలా చక్కెర లొల్కుపల్కుల ననున్ ♦ బాలించి లాలించవే.

సీ. తరుణి నిన్నిన్నాళ్లు ♦ మరునిచేచిగురాకు
గడిబాకుగా నెంచి ♦ నడచుకొననొ
కలికి నీమెయిడాలు ♦ కామునిపడవాలు
మేగోలుగా నెంచి ♦ మెచ్చుకొననొ

భామ నీనుడికోపు ♦ భావజునని వైపు
దరిదాపుగా నెంచి ♦ దాఁచుకొనన
మగువ నీనెమ్మోము ♦ [1]మదనునిసముగోము
సొలయక దిముగాఁ ♦ జూచుకొనఁ

తే. గీ. కాక యొకసారి యైన నే ♦ గడనుపోటఁ
బిగిసినది లేదు కలనైనఁ ♦ దెగువరాదు
విన్నవించితి నేఁ డింక ♦ వినుట పాడి
వలదు నామీఁద నీమోడి ♦ వన్నెలాఁడి.

ఆ. వె. ఇమ్ము గ్రమ్మఁ గౌఁగి ♦ లిమ్ము నెమ్మది వింత
చాలు పేలు మేలు ♦ [2]మేలు మేలు
నమ్మికొమ్ము బాస ♦ నమ్మి కొమ్మఁక నన్ను
బాల తాళఁజాల ♦ మేల మేల.

కం. అని కొంతకొంత కోమలి
మనమునఁ గళ్లకము దోఁచి ♦ మగుడ నిగుడున
ల్కన నగుచుఁ జూపుంజుఱచుఱ
పెనగొన హృజ్జాతభీతి♦ భీతాశయయై.

సీ. తళుకు కెత్తుచిఱునవ్వు♦మొలకలు జడిగొను
పన్నీటివలెను పై ♦ పైని నిండఁ
దడి యొత్తుచెంగావి♦నిడుద పావడవలెఁ
గెంపుపోఁగులచాయ ♦ గుంపుకొనఁగ
నొసటికస్తురిబొట్టు♦మిసమిస ల్చెమరిన
గోవజవ్వాది చె♦క్కుల నటింప
మెఱుఁగారువలెవాటు♦సరిగకుచ్చులగుచ్చు
బంగారుపూవుల♦రంగు నెఱప

తే. గీ. మరునివిరిగోలయేటున ♦ నొరగినట్లు
నెలకుఁ దామరలకుఁ జెల్మి ♦ నెఱపునట్లు

పా. 1. మదనునినామముగోము. పా. 2. జాలమేల.

ాము ప్రోయాలిపదయుగ♦మునను జేర్చి
గి లెను శౌరి వలపుల♦బాగు మీఱి.

ఁపుఁదుమ్మెదకవ
శౌరివదన♦తామరసము ల
సెంచుట గనుఁగొని
నిరుగడలఁ జేరె ♦ ననఁ జెలు వొందెన్.

వారిజాఱుసికం
జెలి మనసుకినుక ♦ దీరఁగఁ దన్నెన్
ఁగి. గిల్కు తాయెత
వ లాని యంది♦యలు ఘల్లనఁగన్.

ముందెలు మొరసిన
ల్లనుచుఁ జనిరి ♦ కోమలు లపుడే
ర బోటనవ్రేలును
వారి పంట నంటి ♦ మెఱుముచు నొక్కెన్.

ఁ డటువలెఁ బంటన్
ఱన్ వ్రేలు నొక్క ♦ వెలసినకళచే
గుల ఝుమ్ము ఝు మ్మనఁ
కోపంబు మఱచి ♦ కలకల నవ్వెన్.

కుఁ బువ్వుబోఁడిని
లాగించి గోప♦శేఖరుఁ డంతన్
మున మోవితేనియ
బునఁ దనిసె మొదటఁ ♦ బొలఁతుక తనియన్.

దాని న్మగుడం
ంచఁగ శౌరి మబ్బు ♦ దట్టుచుఁ గవగాఁ
తమి నూరడింపుచు
లునియనికిఁ దార్చె ♦ నయ మెనయంగన్.

తే. గీ. రాజబింబాస్య మగఁ డట్లు ♦ రతికిఁ దార్చ
మదిని నెలకొన్నమరుచివ్వ ♦ మరులు కెరల
వరపువలె నాని తప్పించు ♦ నెరవు మాని
తీఁగవలె నంటె వాఁ డెందుఁ ♦ దిరిగె నందు.

కం. చెందలిరుసెజ్జ నిటువలె
ముందుగ సమసురతమునకు ♦ మొనయించి రహిన్
కందర్పజనకుఁ డనువున
నిందీవరనయన నానె ♦ నెంతయు నంతన్.

సీ. మగఁ డౌదు కఱచిన ♦ వగపుచిన్నె నటించు
నూరటిల్లఁగ లేచి ♦ హుంకరించుఁ
జెలువుఁ డగ్గలికతో ♦ నిల వేరము నటించు
నాయన యదలించ ♦ నాదరించు
హరి తాఁ గిలార్చిన ♦ నదరి చిన్నె నటించు
నులికినఁ బ్రేమించి ♦ యోహటించుఁ
బతి కేక వేసిన ♦ బవిళిచిన్నె నటించు
నుబుసాన నుడి మించి ♦ యుగ్గడించు

తే. గీ. వలపుపొలుపును కలకల ♦ వలపుసొలుపు
సలుపుమెలపును కళలచే ♦ గెలుపుతలఁపు
వెలయఁ గలయిక కలకల ♦ మొలయఁ గొంత
సమరతంబున నగువింత ♦ నమరె నంత.

కం. ముందఱఁ దోఁచియుఁ దోఁచని
తందరమీటులును మఱియుఁ ♦ దహాతహానీటుల్
కుందరదన గన హరి కులు
కుం దరహాసంబు మీఱఁ ♦ గొమ నెలయించెన్.

కం. అంతర మెఱుఁగనివళుకులు
దొంతరవీడెములు కులుకు ♦ దొంతరపలుకుల్

వింతరహిఁ బూను మఱిమఱి
కొంతరవళి నానెఁ గొమిరె ♦ కొమరుతిముఱునన్.

కం. వగలాఁడి యిట్లు వగవగ
తగువాటమ్ముల నెసంగి ♦ తక్కుల్ సొక్కుల్
సొగయఁ జెలినడుము సందిటఁ
దగ నొగిఁ గూర్చుండెఁ దొడలఁ ♦ దరుణియు నుండెన్.

చ. ఒఱపులు నిండఁ గాఁదొడల ♦ నుండెడుగుబ్బతగుబ్బదోయి పే
రురమున నప్పళించుకొని ♦ యూఁకొనుబొగులు పల్కులాగునన్
మొరయికజోగులుం గదియు ♦ ముద్దులపోగులుఁ గుల్కు నుల్కుచున్
హారి తమిబల్మిఁ బల్కొనల ♦ నంచులు మోవఁగ మోవి యానఁగన్.

కం. మానిని ముకుళించినకను
గోనల నరచొక్కునిక్కు ♦ కొసరులు కసరుల్
పూనుకొనె మత్స్యపుటముగఁ
బైనిఁ బడి విలాసిఁ దోసి ♦ పైకొని వేడ్కన్.

వ. అంత.

సీ. అనుపమరతికూజి ♦ తానుమేయకపోత
మలఘురయోదయ ♦ త్పులకజాత
మనిశబంధోద్యమ ♦ శ్రమజలసంపాత
మతినృత్తకుచనాట్య ♦ గతిసమేత
మకలంకరుచికీర్ణ ♦ చికురయాతాయాత
మాభుగ్నపటునితం ♦ బాభిఘాత
మత్యపాయరసాశ ♦ యత్యంతకాకూత
మసమసౌరభలస ♦ త్కుసుమపాత

తే. గీ. మలకజాతాన్వితాంగచా ♦ వలవిభాత
మోదనస్ఫూర్త మధికప్ర ♦ సాదచేత
ముగ నపుడు శౌరి మదికిని ♦ సొగసు నించె
మగువమరుసాదనఘనంబు ♦ మగతనంబు.

కం. అప్పుడు పగలాఁడిమెయిన్
గుప్పున విరిదమ్మితావి ♦ గుబులుకొనంగా
నప్పురుషోత్తముఁ డంతన్
ముప్పిరిగొనుమోహవార్ధి ♦ మునుఁగుచు నుండెన్.

సీ. కవసరిపిఁడియుగ్గు ♦ కౌనుదీవియద్రుగ్గు
తెగచినిల్వులు దిగ్గు♦దిగ్గుకొసరు
పలుకులలగ్గుకు ♦ పఱచునూకులజగ్గు
నుబికినపతిసేఁత ♦ కొగ్గుసిగ్గు
తెగఁ గ్రుక్కుచో డగ్గు ♦ తెగఁబడునుడిసగ్గు
స్తనభారమున వగ్గు ♦ తగ్గుమొగ్గు
నడయాడుచో నగ్గు ♦ వడిహారములమ్రగ్గు
గళరవములనగ్గు♦గగ్గుగగ్గు

తే. గీ. నలఁతనగు కగ్గు వడియుగ్గు ♦ లాటయొగ్గు
బడలుమైనెగ్గు తళుకెత్తు♦తొడలనిగ్గు
కేళితమిఁ జిల్కు పుంభావ♦కేళి నుల్కు
మెఱసె రహిఁ గుల్కు కల్కి తా ♦ మెఱుఁగుఁబోల్కి.

కం. పురుషాయితమున నటువలె
మెఱయుచు సరిగెలుపు లెనయ ♦ మెలఁతుక తనియన్
హరి చెలి నణఁచుక తనిసెన్
విరిగొరకలపాదుశాయి♦విజయము మీఱన్.

తే. గీ. ధరణి నందఱు నుతియించ ♦ సరసు లెంచ
నెనరునన్ సత్యభామసాం♦త్వనముఁ జేసి
యాయురారోగ్యపుత్రపౌ♦త్రాభివృద్ధి
నలరె నలశౌరి యెనలేని♦హవణు మీఱి.

కం. ఈకథ వినినం జదివినఁ
జేకొని వ్రాయంగఁ బ్రోది ♦ చేసిన మిగులన్

లోకంబున ననవరతము
శ్రీకాంతునికరుణవలనఁ జేకుఱు శుభముల్.

కం. అని భక్తిని వైశంపా
యనముని వినిపింప వినుచు హర్ష మెసంగన్
జనమేజయధరణీంద్రుఁడు
ఘన మొప్పఁగ వెలసె నిత్యకల్యాణములన్.

మ. వసుధాఖండల ఖండలగ్నమధురత్వత్రాణపారీణసూ
క్తిసుధాకందళ కందలక్షనయభాగ్వత్రాణసంవిద్విమా
నసభాసద్బుధ సద్బుధప్రవరగంధర్వస్వరోదారమా
నసమంజూత్పలసత్వరస్థగితమాద్యద్రాజచూడామణీ.

కం. చండయవనాళికాక్షర
కుండలనోద్భవ్యదండకోదండభుజా
దండధృతమండలాగ్రవి
ఖండితరిపుగళవిఖండ గండరగండా.

కం. దాక్షాయణీదయారస
వీక్షార్జితరాజలోకవిశ్రుతశీలా
పక్షాంతచంద్రవదనా
లాక్షాంకితఫాలభాగ లక్ష్మీశ్వరశీలా.

*కవి. వినుతకృపావన రమ్యకృపావన
విభ్రమపావనదృక్కమలా
తనురుచిమానససంభవ మానస
దాసామానసమగ్రయశా
వననిధినారసనాధిపసారస
వక్రమసారసఘనవిభవా
వనజభవాసనవారిజగద్ద్యుతి
వారిజనారజయాభ్యుదయా.

---

*ఈ కవిరాజవిరాజితము లక్షణ విరుద్ధముగానున్నను గ్రంథస్థితముకనుక యథామాతృకగాఁ బ్రకటించితిమి.

గద్యము.

ఇది శ్రీ కాళహస్తీశ్వరచరణారవిందమిళిందాయమానాంతరంగ జ్ఞా
నాంబికా కృపావలంబవిజృంభమాణసారసారస్వతసుధాతరంగ లిం
వెంగనామాత్యవంశపావన విరచితవిద్యాధిదేవతాసంభావన దక్షి
సనాథ్యక్షతిరుమలక్షమాకాంతకరుణాకటాక్షలక్షితస్వచ్ఛముక్తాగు
సితచ్ఛత్ర చామరకళాచికాకనకాందోళికాదిరాజోపచార ధీరజన
యరంజకవచోవిహారవల్లకీవాదనధురీణవర్ణ గీతాదిగాం
ధర్వస్వరకల్పనాప్రవీణ కామాక్ష్యంబికానాగనకవి
రాజనందన కలితసకలబాంధవహృదయానందన
శ్రీకర కవితాకర సుకవిజనవిధేయ శ్రీ కామే
శ్వరనామధేయప్రణీతం బైనసత్యభామా
సాంత్వనం బనుమహాప్రబంధంబు
నందు సర్వంబును
జతుర్థాశ్వాసము.

సంపూర్ణము.



రాబోవు 3 వ ప్రబంధము.

హంసవింశతి.

అయ్యలరాజు నారాయణామాత్య విరచితము.

—♦ శైలికి ఉదాహరణములు. ♦—

కేరఁగరాదు నవ్వ గిలి♦గింతలు వెట్టఁగరాదు చెక్కిలం
జీరఁగరాదు గుబ్బలు ఖ♦చిక్కినఁగ్రుమ్మఁగరాదు కూటమిన్
మీఱి యథేష్టలీలల ర♦మింపఁగరాదు వెలందిమిన్న లే
పారఁగ నాథులం గలయు♦నప్పుడు గావున సాహసింత్రుగా
జారులఁగూడఁ దత్సురత♦సౌఖ్యమె సౌఖ్య మటంచుఁ గామినీ. ఆ. 1.

సీ. చిటిలెడుగందంబుఁ ♦ బెటిలెడుకస్తూరి
చలియించురత్నకుం♦డలయుగంబుఁ
గదలెడునెఱివేణి ♦ వదలెడుపువ్వులుఁ
జెమటఁ గరంగు కుం♦కుమపు బొట్టు
వికసించుకన్నులుఁ ♦ బ్రకటించుమణితముల్
గంకణఝణఝణ ♦ త్కారరవముఁ
బొదలెడుచనుదోయి ♦ కదలెడుహారముల్
ఘననితంబాఘాత♦నినద మడర
తే. గీ. నిటలసంచలదలక ము♦త్కటనఖాంక
మమితనిశ్శ్వాసమారుతం ♦ బతనుగేహ
దర్శనోత్సాహిపతిచపే♦టప్రదాయి
యైనపుంభావసురత మ♦య్యతివ సలిపె. ఆ. 2.

శా. నీవీబంధము చక్కఁదిద్దు నెఱివే♦ణిన్ లెస్సఁ గైసేయుఁ గ
మ్మోవిం జిల్కుఁదరస్మితంబు జిగిచూ♦పుల్ ల్వాఱఁగాఁజూచుఁ జ
న్దోవ ల్గన్పడఁ జేయు నెచ్చెలియతోఁ ♦ ✱ త్కేలఁ దట్టించి వా
చావైచిత్రిని ముచ్చటాడు సకి తన్ ♦ జారు ల్విలోకింపఁగన్. ఆ. 2.

చ. కుడువ సమస్తభాగ్యములు ♦ కోరికమీఱఁగఁ గట్ట వస్త్రముల్
దొడుగ విశేషభూషణము♦లుం దనరార నలంద గంధమున్

మదనాగమ సుంచిపృష్టముల ♦ మొత్తముగల్గిన భోగహీనలై
[illegible] లుండనేర్తు రటె ♦ ప్రాయమునం బెఱత్రోవ డాయకన్. ఆ.

చ. ఒకరికి మోముచుంబనము ♦ లొక్కనికిన్ మొనగుబ్బపోటు వే
రొకనికిఁ గెంపపెట్టు మఱి ♦ యొక్కనికిన్ బిగికౌఁగిలింపు లొం
డొకనికి గాఢసంగమము ♦ లొక్కనికిన్ రతిబంధనైపుణుల్
ఒకనికి చూపు మన్మథుఁడు ♦ గట్టినదట్టి సడల్ప నియ్యకన ఆ.

ఉ. [illegible] చొక్కటపు♦వాలుగకన్నులఁ దేలఁ జూచి నా
[illegible]కటాక్షి కుందనపు♦బిబ్బుల నేలెడు గుబ్బచన్మొనల్
[illegible] కౌఁగిలించి నెఱ♦సొంపునఁ గేళిగృహంబులోనికిన్
[illegible] వాని రతి ♦ నూతనసంభవపారవశ్యయై. ఆ.

కం. కళలంటి ముద్దు వెట్టక
వెలసినతమి మోవి నొక్కి ♦ వీపుచు జనుము
క్కులుబ్రేళ్లఁగౌఁగిలింపుచుఁ
బలుకీతుల రతులఁ గలసి ♦ భ్రమనొందించెన్. ఆ.

సీ. తళుకుపువగలు బి♦త్తరపుఁజూపులు మోవి
విఱుపులు సొలపులు ♦ వింతమాట
లుదుటుచొక్కాటంపు♦టొయ్యారిచేష్టలు
సోబానపాటలు ♦ సొగసుగుల్కు
పొగరువికావిక♦నగవులు బెళకించు
కనుసన్న నేర్పులు ♦ కలికికతలు
సామికేల్ చిన్నెలు ♦ జాణతనంబులు
తెచ్చికోల్మరుపులు ♦ తేటపడని

తే. గీ. జంకెనలు బొమ్మతాటింపు ♦ సాహసములు
పచ్చి తేరఁగఁ బల్కుడి♦ముచ్చటలును
విటులఁ గనుగొన్నవేళల ♦ విస్తరించు
రూఢి మించినతమితోడ ♦ రూపసేన. ఆ.

[1][illegible] మాసారంభమున వెలువడుతుంది.